website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక




సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

మే 2015 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-




శ్రీ త్యాగరాజస్వామి

అన్నమాచార్య జయంతి సందర్భంగా

శ్రీ శ్యామశాస్త్రి




మయూర్ హెర్బల్ ఫినాయిల్

ROSE, JASMINE, SANDAL, FRESH, LEMON

అందరికీ అందుబాటు ధరతో కేవలం రు. 2/- లకే పౌచ్ ప్యాక్.

మీ పరిసరాల పరిశుభ్రతే పరిపూర్ణ ఆరోగ్యం !




ఆత్మీయులకు ధన్యవాదములు !
శ్రీ యక్కలి కాశీ విశ్వనాథం
శ్రీ కందుల నారాయణరెడ్డిగారు
శ్రీమతి & శ్రీ చక్కలగడ్డ రాధిక మల్లికార్జునరావు
మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారిని సేవ చేసుకొనే
భాగ్యాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు,
యావత్ బ్రాహ్మణీకానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ....
చక్కిలం నారాయణరావు
భక్తజన కమిటీ సభ్యులు,
శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం, మార్కాపురం.
యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.
సంధ్యావందనం
+
=130/-
సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది.
వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, కొరియర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.
వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316, ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక.**

యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

<u>**గమనిక:**</u>- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. <u>చిరునామా</u> :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.<u>ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను.</u> S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**

**I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**

**I.F.S.Code: Sy.NB.00013667,**నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్సర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

**డి.డి.లు యజ్ఞోపవీతం,<u>మార్కాపురం</u>** పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

**1.దేశభక్తి** **2.హిందుత్వం**
**3.ఆస్తికత్వం** **4.సదాచారాల సంరక్షణ**
**5.వేదాల పరిరక్షణ** **6.శీలత**

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

**మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100**

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి. మేనేజర్, యజ్ఞోపవీతం,

ప్రారంభం:అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్:08596-222325.



<u>**గాయత్రి మంత్రం**</u>

ఓం భూర్భువ స్సువ:। ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్



సంపుటి : 13 (8) | మే 2015 | సంచిక : 2

## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | : | 5 |
| మే,జూన్,జులై,ఆగష్టు నెలల సెలవులు, పండుగలు,శుభముహుర్తాలు. | : | 6 |
| ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాఖ్య నేతల వినతి | : | 7 |
| ప్రతిపక్షనేతకు సమాఖ్యనేతల వినతి | : | 8 |
| ఏ.ఐ.బి.యఫ్ పూర్వాపరాల గురించి శంకరశర్మ ప్రెస్‌మీట్ | : | 9 |
| ప్రకటన | : | 10 |
| తాళ్ళపాక అన్నమాచార్యుల గురించి | : | 11నుండి16వరకు |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 17,18 |
| బ్రాహ్మణమతానుసారం చేయవలసిన నిత్యకృత్యాలు-బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాధశర్మ | : | 19 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | : | 20 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-మహర్షిబలుసు సాంబమూర్తి | : | 21 |
| అసలు మీకు అల్లా అంటే తెలుసా? | : | 21 |
| ధారావాహికం: పురాణ మీమాంస- శ్రీకప్పగంన్తుల సుబ్బరామ సోమయాజుల సిద్ధాంతి | : | 22,23 |
| అర్చకుల సమాచారం | : | 24 |
| వార్తలు | : | 25,26 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 27 |
| వార్తలు | : | 28 |
| జ్యోతిర్మార్గదర్శిని,ధర్మసందేహాలకు సమాధానాలు | : | 29 |
| వార్తలు | : | 30,31 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం | : | 32 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 33 |
| మే నెల రాశిఫలాలు | : | 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | : | 37,38 |


**మా పాఠకులకు,చందాదారులకు మరియు ప్రకటనకర్తలకు శ్రీఅన్నమాచార్యజయంతి శుభాకాంక్షలు !**

**- యజ్ఞోపవీతం యాజమాన్యం.**

email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.
శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీఆర్.రామబ్రహ్మం,పొదిలి,ప్రకాశంజిల్లా సెల్: 9705794577.7842691270.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260.
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.
శ్రీదేవులపల్లి పవన్‌కుమార్‌శర్మ,ఎర్రగొండపాలెం,ప్రకాశంజిల్లా,సెల్:9494868251.
శ్రీసోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.

**గమనిక:** ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకోబడుతుంది. ఆశక్తి ఉన్నవారు సెల్: **9966250595**ను సంప్రదించగలరు. 2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవలెను.

## యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ నగదు చెల్లింపులకు రూ.50/-లు చెల్లించాలి.చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యా వందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెంబరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో మీకు ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీ లేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ, బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

### *సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండవని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించుకొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

-సంపాదకులు

## ఏప్రిల్ నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా నెల్లూరు ప్రతినిధి శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు-3 వార్షికచందాలు.
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీఏ.సుదర్శనరావు- 3వార్షిక చందాలు.
మా ఉండి ప్రతినిధి శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం- 3వార్షిక చందాలు.
మా ఆత్మీయులు శ్రీ సాయి సుబ్బారావు మార్కాపురం- ఒకరిని.
మా ఆత్మీయులు శ్రీరాళ్ళపల్లి రామసుబ్బారావు - ఒక జీవితచందా సభ్యుడ్ని.


వధువుల వరుల జాబితా

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**

త్వర పడండి!

**500 మంది అమ్మాయిలు+ 300మంది అబ్బాయిల జాబిత,**

**వివరాలకు: 9966250595.**

**వెల రూ.200/- యం.ఓ లేదా డి.డి లేదా ఆన్‌లైన్‌లో పంపిన కొరియర్‌లో పంపబడును.**


# శివునికి మానసిక పూజ ఎలా చేయాలి?




**శి**వార్చన, లేదా ఏ దేవతార్చనైనా మానవులను మంచి ఫలితాలనిస్తాయంటారు. అయితే అనేక కారణాలవల్ల అందరికీ ప్రతిరోజూ యధావిధిగా పూజ చేయటం కుదరకపోవచ్చు వృద్ధాప్యం వల్ల, ఆనారోగ్యం వల్ల, ప్రయాణంలో ఇలా కూర్చుని అభషేకము అర్చన చేసే అవకాశం లేకపోయినా, చెయ్యాలనే తపన మాత్రం ఉన్నవాళ్ళు మరి ఏం చెయ్యాలి? దీనిపై మన ధర్మ గ్రంధాలు ఏం చెబుతున్నాయి?

అసలు భగవంతుని పూజలో మానసిక పూజే విశేషమయినది. మనసులో భగవంతుని నిలుపుకోవటం అలవాటు చేసుకోవటానికి, మనసు నిశ్చలంగా ఉండటానికి ప్రత్యక్షంగా విగ్రహాన్ని పూజించాలి. అలా కుదరనప్పుడు మన మానసిక శక్తి పరిక్షించుకోవటానికి, భగవంతుణ్ణి మన మనసులో నిలుపుకోవటానిక భగవంతుడు కల్పించిన అవకాశంగా దాన్ని భావించి మానసిక పూజ చేసుకోవాలి. అది ఎలా చెయ్యాలి? భగవంతుడు అక్కడ ఉన్నాడని భావించి ఆయనకి రత్న సింహాసనం వెయ్యాలి. ఆకాశ గంగని తెచ్చి మనసారా అభిషేకించాలి. వివిధ రకాల ఆభరణాలతో ఆలంకరించాలి.

సుంగంధ భరితమైన పూవులతో, మారేడ దళాలతో పూజించాలి. ధూపం, దీపం అన్నీ సమర్పించాల. షడ్రషోపేతమైన వివిధ భక్ష్యభోజ్యాలను, మధుర ఫలాలలను నివేదించాలి. బాహ్యంగా విశేష పూజ చేసే అవకాశం లేనివారు బాధపడకుండా భగవంతుడు అది మనకిచ్చిన అవకాశంగా తీసుకుని భగవంతుని మనసులో నిలుపుకొని పూజించవచ్చు.. ఓం నమ:శివాయ:

గాయత్రి యంత్రం








సంపాదకీయం

# పార్టీల పరంగా కుల సంఘాలు ఎంతవరకు సబబు ?

తెలుగుదేశం అధినేత నారాచంద్రబాబునాయుడు బ్రాహ్మణుల్లో పార్టీ విభేదాలకు ఆజ్యం పోస్తున్నారా?అంటే అవునని చెప్పేందుకు అవకాశం ఏర్పడింది.**సర్వే జనా సుఖినోభవంతు**–అని అందరిక్షేమాన్ని కోరుకొనే బ్రాహ్మణుడ్ని బ్రాహ్మణ కార్పొరేషన్ పేరుతో బ్రాహ్మణుల్లో పార్టీ విభేదాలు,వర్గవిభేధాలతో ఒకరికొకరు రాజకీయపార్టీల తరహాల్లో తన్నుకుని,కొట్టుకొనే స్థితికి దిగజార్చేలా వున్నాయి.**అలూ లేదు పోలు లేదు అల్లుడి పేరు సోమలింగం అన్నచందంగా** ఇప్పటికి బాబుగారు రూపాయి రాల్చని కార్పోరేషన్‌కు నాయకత్వం కోసం తెలుగుదేశంపార్టీకి అనుబంధంగా **ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్య వేదిక పేరుతో ఏప్రిల్ 19వతేదీన ఏలూరులో ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాల సమావేశం భారీస్థాయిలో నిర్వహించారు.వారు రాష్ట్రస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.దీనికి డి.జగన్నాథబాబు నాయకత్వం వహించారు.యామిజాల నరసింహమూర్తి కన్వీనర్‌గా వ్యవహరించారు.కాగా హైదరాబాద్‌లో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన పేరుతో మరో కార్యవర్గాన్ని ఆవదసూర్య ప్రకటించారు. ఈ కార్పొరేషన్ పగ్గాలు దక్కాలని బ్రాహ్మణుల్లోని తెలుగుదేశం పార్టీ వారే రెండు వర్గాలుగా చీలి,రెండు రాష్ట్రస్థాయి కార్యవర్గాలు ఏర్పాటు చేసుకున్నాయి.ఇదిఇలావుండగా కోట సారధ్యం లోని జె.శ్రీకాంత్ నాయకత్వం గల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య బ్రాహ్మణసంఘాలకు గ్రామస్థాయిలో సుమారు రెండున్న దశాబ్దాలుగా వున్నదని,ఏ.ఐ.బి.యఫ్‌కు అనుబంధంకలిగి ఒక నియమనింబంధనలు కలిగిన గుర్తింపు కలిగిన పెద్ద ఆర్గనైజేషన్ కనుక మా సమాఖ్యకు కార్పోరేషన్‌లో తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే తాము తెలుగుదేశంపార్టీ అనుబంధంగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన పేరుతో రాష్ట్రకార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు పత్రికల్లో ప్రకటించడం కూడా జరిగింది.మేధావులైన బ్రాహ్మణులను బ్రష్టు పట్టించేందుకే ఈ విధంగా బాబుగారు వ్యవహరిస్తున్నారా? అనిపిస్తుంది ఇది సబబుకాదు.తమ పార్టీకోసం కులసంఘాలను ఏర్పాటు చేయమనడం బాబుగారికి సరైందిరాదు. కనుక చంద్రబాబుగారు ఈ ఆలోచనను మానుకొని బ్రాహ్మణుల అభ్యున్నతిపై చిత్తసుద్ధి వుండే మీ ఇంటలిజెంట్‌వారి ద్వారా రహస్యంగా పరిశీలించి,వారిలో నాయకత్వం,శీలత,ఆదర్శం వున్న వ్యక్తులను ఎంపికచేసి ప్రకటించండి.**ఈ జాడ్యం ఇతర పార్టీలకు ప్రాకితే బ్రాహ్మణులు అస్తవ్యస్థ్యం,చిన్నాభిన్నం అవుతారు. దీనివల్ల మీకు చరిత్రలో మచ్చతెచ్చుకున్న వ్యక్తిగా మిగిలిపోతారు.** కనుక బాబుగారు **"ప్రజలందరూ క్షేమంగా ఉండాలని"మనసా,వాచా కోరుకొనేవారిని కూడా వారితోటి వారిని నాశనం కోరుకునేలా చేయకండి మహాప్రభు.** మాకు మీ కార్పోరేషన్ వద్దు.మీ పదవులూ వద్దు. మమ్మల్ని మానాన మమ్మల్ని బ్రతకనివ్వండి.

ఎన్నికలముందు బ్రాహ్మణుల అభ్యున్నతికై రూ.500కోట్లరూపాయలను ఇవ్వగలనని వాగ్దానంచేసిన బాబుగారు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 25కోట్లరూపాయలను బడ్జెట్‌లో కేటాయింపు జరిపారు .కార్పొరేషన్‌కు దశదిశను నిర్ణయించకముందే ఆ బడ్జెట్ కాలదోషం పట్టింది. ఈఏడాది బడ్జెట్‌లో రూ.35కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. ఇప్పటికీ కార్పొరేషన్ నియమనిబంధనలు వెల్లడించలేదు.**తమపార్టీల వారికే కార్పోరేషన్ డైరెక్టర్ల పదవులు కట్టబెట్టాలని ఆశించడంలో తప్పులేదు.అయితే కులసంఘాలను ఆయా పార్టీలకు అనుబంధంగా అనడమే సరైంది కాదు. అంతేకాదు వారిలో వర్గబేధాలు తావిస్తున్నారు.**మీకు ఇష్టమైనవారికే పదవులు రహస్యంగా విచారణ జరిపి ఇవ్వండి.**తెలుగుదేశం పార్టీ గానీ,పార్టీ పదువులు శాశ్వతంకాదు.బ్రాహ్మణుడు శాశ్వతం.ఈ వ్యవస్థలో బ్రాహ్మణుల ఆవశ్యకత ఎంతో అవసరం.కుక్కబిస్కెట్ కోసం పరితపించేలా మన మనుగడను కోల్పోవలదని మిత్రునిగా,శ్రేయోభిలాషిగా తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులను వేడుకుంటున్నాం.**



– ఒరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: yagnopaveetham@gmail.com

# మే,జూన్,జులై ,ఆగష్టు,సెప్టెంబరు నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహూర్తాలు

## మే-2015

1 మేడే, శ్రీనృసింహ ద్వాదశి
3 బుద్ధ పూర్ణిమ
4 వ్యాస పూర్ణిమ
7 సంకటహర చతుర్థి
11 కృత్తిక కార్తె, నిజ కర్తరీ
13 హనుమజ్జయంతి
16 మాస శివరాత్రి, శని త్రయోదశి
19 బుద్ధ జయంతి
25 రోహిణీ కార్తె
29 నిర్జల ఏకాదశి, కర్తరీ త్యాగము
30 కూర్మ ద్వాదశి.

## జూన్ పండుగలు

1. ఏరువాక పూర్ణిమ, వటసావిత్రి వ్రతం
6. సంకటహర చతుర్థి
8. మృగశిర కార్తె
14. మాస శివరాత్రి
15. మిథున సంక్రమణం
17. అధిక ఆషాఢం
18. రంజాన్ నెల ప్రారంభం
22. ఆరుద్ర కార్తె
28. మతత్రయ ఏకాదశి

## జులై నెల పండుగలు

1.కుసుమహార జయంతి
5.సంకటహర చతుర్థి
6.పునర్వసు కార్తె
14.మాసశివరాత్రి, గోదావరీ నది పుష్కర ప్రారంభం
17.దక్షిణాయనం ప్రారంభం, నిజ ఆషాఢ మాసము
18.రంజాన్, పూరీజగన్నాథ రథోత్సవం
20.పుష్యమి కార్తె
21.స్కంధపంచమి
23.బాలగంగాధర తిలక్ జయంతి
25.గోదావరి పుష్కరములు పూర్తి
27.తొలిఏకాదశి, చాతుర్మాస్య ప్రారంభం
31.గురుపూర్ణిమ

## ఆగష్టు 2015

3. సంకట హర చతుర్థి, ఆశ్లేష కార్తె
10.శుక్రమౌఢ్యమి ప్రారంభం
12.మాసశివరాత్రి, గురుమౌఢ్యమి ప్రారంభం
15.భారతస్వాతంత్ర్య దినోత్సవం,
17.మఖ కార్తె, సింహసంక్రమణం
18.నాగ చతుర్థి, మంగళగౌరి వ్రతం
20.నాగపంచమి, శుక్ర మౌఢ్యమి త్యాగము, సూర్యషష్ఠి వ్రతం
27.దామోదర ద్వాదశి
28.వరలక్ష్మీవ్రతం
29.రాఖీపౌర్ణమి, హయగ్రీవ జయంతి
31.పుబ్బకార్తె

## మేనెల శుభముహూర్తాలు:

మే 1 శుక్రవారం వైశాఖ శుద్ధ త్రయోదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.45 నిముషములకు వివాహం, నూతన క్రయ విక్రయములకు.

మే 3 ఆదివారం వైశాఖ పౌర్ణమి, స్వాతి నక్షత్రం,కరాటక లగ్నం, మ.11.48 నిముషములకు డోలారోహణం, క్రయ విక్రయాదులు, విద్యారంభం, హస్త నక్షత్రం, మకరలగ్నం, తె.4.07 ని॥లకు గృహప్రవేశము

మే 4 సోమవారం వైశాఖ బహుళ పాడ్యమి, విశాఖ నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.11.10 ని॥లకు డోలారోహణం, క్ర విక్రయాదులకు. విద్యారంభం

మే 6 బుధవారం వైశాఖ బహుళ తదియ, అనూరాధ నక్షత్రం, కర్కాట లగ్నం ఉ.10.46 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, వివాహం

మే 8 శుక్రవారం వైశాఖ బహుళ పంచమి, మూలా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ10.51 ని॥లకు అన్నప్రాశన, క్రయ, విక్రయాదులకు, విద్యారంభం.

మే 10 ఆదివారం వైశాఖ బహుళ సప్తమి, ఉత్తరాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.10.48 ని॥లకు డోలారోహణం, ఉ పనయనం విద్యారంభం.

మే 24 ఆదివారం జ్యేష్ఠ శుద్ధ పస్తమి, ఆశ్లేష నక్షత్రం, కర్కాటలక లగ్నం, ఉ.9.58 ని॥లకు వివాహం. నూతన విద్యారంభం, ఉపనయనం

మే 25 సోమవారం జ్యేష్ఠ శుద్ధ సప్తమి, మఖ నక్షత్రం, కర్కాటక లగ్నము ఉ.9.59 ని॥లకు అన్నప్రాసన, క్రయవిక్రయాదులకు ఉపయనం, డోలారోహణం

మే 28 గురువారం జ్యేష్ఠ శుద్ధ దశమి, ఉత్తర నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.9.48 ని॥లకు నూతన విద్యారంభం, క్రయ విక్రయాదులకు, ఉపనయనం,

మే 29 శుక్రవారం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి, హస్త నక్షత్రం, కర్కాటక లగ్నము, ఉ.10.11 ని॥లకు అన్నప్రాశన, విద్యారంభం

## జూన్ నెల పండుగలు, శుభముహూర్తాలు

జూన్ 3 బుధవారం జ్యేష్ఠ బహుళ పాడ్యమి, జేష్ఠ నక్షత్రం, కర్కాట లగ్నము, ఉదయం 9.35 ని॥లకు అన్నప్రాశ, డోలారోహణం, విద్యారంభం, వివాహం

జూన్ 4 గురువారం జ్యేష్ఠ బహుళ విదియ, మూల నక్షత్రం, కర్కాట లగ్నం ఉదయం 9.35 ని॥లకు విద్యారంభం, ఉ పనయనం, నూతన వ్యాపారాదులకు.

జూన్ 5 శుక్రవారం జ్యేష్ఠబహుళ తదియ, పూర్వాషాఢ నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.50 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, వృత్తి వ్యాపారాదులకు.1

జూన్ 7 ఆదివారం జ్యేష్ఠ బహుళ పంచమి, శ్రవణా నక్షత్రం, కర్కాటక లగ్నం, ఉ.8.54 ని॥లకు డోలారోహణం, ఉపయనం,, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు.

జూన్ 8 సోమవారం జ్యేష్ఠ బహుళ షష్టి, ధనిష్ఠ నక్షత్రం, కర్కాటక టగ్నం, ఉ.8.56 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

జూన్ 11 గురువారం జేష్ఠ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, కర్కాటక గ్నం ఉ.8.48లకు డోలారోహణం,ఉపనయనం, అన్నప్రాశనచ క్రయవిక్రయాదులకు, జ్యేష్ఠ బహుళ దశమి, రేవతి నక్షత్రం, సింహలగ్నం, ఉ.11.39 ని॥లకు గృహోపకరణాలకు, ఉపనయనం, క్రయవిక్రయాదులకు.

జూన్ 12 శుక్రవారం జ్యేష్ఠ బహుళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.36 ని॥లకు డోలారోహణం, ఉపనయనం, అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు జ్యేష్ఠ బముళ ఏకాదశి, అశ్విని నక్షత్రం, మకరలగ్నం రా.9.44 ని॥లకు వివాహం, గృహప్రవేశములు.

## ఆషాఢ మాసములో ముహూర్తాలు లేవు

శ్రీమన్మథనామసంవత్సరము గురుమౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు. శ్రీమన్మథనామసంవత్సరం నిజాషాఢ బహుళ ఏకాదశి సోమవారం తేదీ 10.8.2015 నుండి శ్రీమన్మథనామ సంవత్సర శ్రావణ శుద్ధ సప్తమి 22.8.2015 శనివారం వరకు శుక్ర మౌఢ్యమి. శ్రీమన్మథనామ సంవత్సర నిజ ఆషాఢ బహుళ చతుర్దశి తేదీ 13.9.2015 గురువారం నుండి శ్రీమన్మథనామసంవత్సరం శ్రావణ అమావాస్య తేదీ.13.9.2015 ఆదివా రం వరకు గురు మౌఢ్యమి. అందువలన ముహూర్తాలు లేవు.

## ఆగష్టు శుభముహూర్తాలు

అక్టోబరు 18 ఆదివారం ఆశ్వీయుజ శుద్ధపంచమి, జ్యేష్ఠనక్షత్రం, ధనుర్లగ్నం ఉ.10.49ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం వివాహం, నూతన వ్యాపారాదులకు.

అక్టోబరు 19 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ షష్టి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.56 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

అక్టోబరు 23.శుక్రవారం ఆశ్వియుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.25 ని॥లకు విద్యారంభం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

అకోబరు 26 సోమవారం ఆశ్వీయుజ శుద్ధ చతుర్దశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.45 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.

అక్టోబరు 30 శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ తదియ, రోహిణి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55 ని॥లకు వివాహం, నూతన విద్యారంభం, ఉపనయనం, క్రయవిక్రయాదులకు

విధేయతను మొదట అలవరచుకోండి. సేవకుడిగా ఉండడం నేర్చుకుంటే, నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాఖ్యనేతల వినతి !



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ్యం పట్ల మీరు చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎంతో ప్రశంసనీయమైనవి. ఆర్థిక, సామాజిక, రాజకీయరంగాలలో అణగారిన బ్రాహ్మణులకు మీరు ఇస్తున్న సహాయసహకారాలు మరువలేనివి. చిరకాలంగా మేము కోరుతున్న బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ మీరుఏర్పాటు చేయటం. ఆ సంస్థకు గత ఆర్థిక సంవత్సరంలో 25 కోట్ల రూపాయలను, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 35 కోట్ల రూపాయలను కేటాయించటం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయి.

ఇంతకు ముందుగాని, ఇక ముందుగాని ఏ రాష్ట్రంలోను ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మీరు ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో ధైర్యసాహసాలతో బ్రాహ్మణుల అభ్యున్నతికి ఏ విధమైన, న్యాయపరమైన ఆటంకాలు రాకుండా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేయడం పట్ల మీకు యావత్తు బ్రాహ్మణ్యం ఎంతో ఋణపడి ఉంటుంది. **మీ విజ్ఞతను హర్షిస్తూ మీకు ధన్యవాదములు, అభినందనలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య మరియు అఖిల భారత బ్రామ్మణ సమాఖ్య కూడా తీర్మానాలు చేసాయి.** మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలని వివిధ రాష్ట్రాలలోని బ్రాహ్మణ సంఘాలు, ఆయా రాష్ట్ర ముఖ్యమంత్రులకు విన్నవించటం కూడా జరిగినది. కేంద్రంలో కూడా ఇటువంటి బ్రాహ్మణ వేల్ఫేర్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయటానికి మీరు ప్రధానమంత్రి నరేంద్రమోడిని తదితర పెద్దలను ఒప్పించి సాధిస్తారని ఆశిస్తున్నాము. **ఈ కార్పోరేషన్‌లో మా సమాఖ్య నుంచి ఒకరికి నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించటానికి నియమించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పట్ల మాకు పూర్తి అవగాహన ఉంది. ఐనా మీరు చాకచక్యంగా సమర్థతతో నూతన రాష్ట్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపట్ల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య హర్షం వ్యక్తం చేస్తున్నది. **మాదొక చిరు కోరిక.** ఈ మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే కనీసం 100 కోట్ల రూపాలకు పెంచవలసినదిగా అభ్యర్థిస్తున్నాము. మీరు సమర్థవంతంగా చేయగలరని విశ్వసిస్తున్నాము. **ఈ కార్పోరేషన్ విధివిధానాల రూపకల్పనలో మా సమాఖ్యకు భాగస్వామ్యం కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానంతో సహా అన్ని దేవాలయ ట్రస్టు బోర్డులలో బ్రాహ్మణులకు స్థానం కల్పించవలసినది కోరుతున్నాం. దయచేసి మా కోరికను ఆమోదిచండి. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ్యమే కాక, యావత్తు భారతదేశ బ్రాహ్మణ్యం, ప్రపంచ బ్రాహ్మణులతో సహా మీకు శు, దివ్య ఆశీస్సులు అందజేస్తూ వేదమాత గాయిత్రి, భగవాన్ పరశురాముడు, మా గురుదేవులు విశ్వయోగి విశ్వంజి మహారాజ్ (గుంటూర్)ల కరుణ, కృపాకటాక్షాలు మీకు ఎల్లవేళలా ఉంటా యని మేము ధృఢంగా విశ్వశిస్తున్నాము.** ఈ వినతిపత్రాన్ని ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ చీఫ్ అడ్వయిజర్ కోటశంకర శర్మ నేతృత్వంలో సమాఖ్యనూతన అధ్యక్ష,కార్యదర్శులు జె.శ్రీకాంత్,కె.సతీష్‌శర్మ,గౌ॥అధ్యక్షులు శాస్త్రి,కోశాధికారి యం.శ్రీనివాసరావు,ఆల్ ఇండియాబ్రాహ్మిణ్‌ఫెడరేషన్ యూత్ అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్ తదితరులు అందజేశారు.

## నెల్లూరులో ఘనంగా జరిగిన పరశురామ జయంతి



బ్రాహ్మణ మహాసభ, నెల్లూరు వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 21వ తేదీన పరశురామజయంతినాడు స్థానిక టివిఎస్ కళ్యాణసదన్‌లో డా॥ఆకెళ్ళ విభీషనశర్మ, అడిషనల్ ప్రాజక్టు ఆఫీసరు, శ్రీవేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ వేదిక్ స్టడీస్, టిటిడి తిరుపతి వారు **"వేదములే ధర్మమూలము"** అనే అంశముపై అనర్గళంగా ఉపన్యసించారు. ప్రాచీన కాలంలో 1071 వేదములు వుండగా ప్రస్తుతం 17 మాత్రమే ఉన్నాయని, గాయత్రీ మంత్రంలోనే అన్ని వేదాలు ఉన్నప్పటికి, నాలుగు వేద ములు ప్రముఖంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. వేదమంత్రము అంటే దేవతల ఆశీస్సులు అని అన్నారు. ఈ కార్యక్రమా నిర్వహణలో బ్రాహ్మణ మహాసభ అధ్యక్షులు రాళపల్లి రామసుబ్బారావు, కార్యదర్శి యనమండ్ర నాగదేవి ప్రసాద్, కోశాధికారి పివిఆర్‌కె సుబ్బుశర్మ, ప్యాట్రన్ డా॥ పిఎస్ఆర్‌కె మూర్తి, మరియు రాష్ట్ర సంక్షేమసంఘ ఉపాధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు, అధికార ప్రతినిధి ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ మరియు వంక శ్రీహరి ప్రసాద్‌రావుతో పాటు అధిక సంఖ్యలో బ్రాహ్మణులు ఇతరులు హాజరైనారు( **శ్రీహరిప్రసాద్‌రావు**)

## నెల్లూరులో శంకరజయంత్యుత్సవములు



**నెల్లూరు:** ఈ సంవత్సరం **"శంకరజయంతి"** రోజున స్థానిక తిప్పరాజు కళ్యాణ్ సందన్‌లో 5 రోజులపాటు పంచాహ్నిక దీక్షతో ప్రారంభించినారు. ఉదయం అంకురార్పణ, గణపతి పూజతో పాటు ఐదు మంది ఋత్విక్కులు మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, వేద పండితులచే వేద పారాయణ ఘనంగా జరిగినది. శ్రీశంకరాచార్య, శివ, విష్ణువుల పూజలు జరిగినవి. సాయంత్రం నంద్యాల వాస్తవ్యులు ప్రఖ్యాత టివి వ్యాఖ్యాత మరియు ఉపన్యాసకులు అయిన **దివిహయగ్రీవాచార్యులు** సభనుద్దేశించి **"శంకర భాష్యములు"** అనే అంశంపై అనర్గళంగా ఉపన్యశించి ఆహుతుల నుంచి అభినందనలు అందుకొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘము ఉపాధ్యక్షులు మరియు పినాకిని విద్యాపీఠం అధ్యక్షులు స్వయంపాకుల శ్రీనివాసులు్ అ్యక్ష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహింపబడుచున్నది. నగరంలోని బ్రాహ్మణ ప్రముఖులతోపాటు,స్థానికులు సభకు హాజరైనారు. **సేకరణ: వంక శ్రీహరిప్రసాద్‌రావు**

# బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.500కోట్లకు పెంచేలా ఒత్తిడికై ప్రతిపక్షనేత వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి సమాఖ్యనేతల వినతి



**మీ**రూ, మీ తండ్రిగారైన దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు బ్రాహ్మణుల పట్ల తమకు గల ఆదరాభినామానాలకు మేము ఎంతో కృతజ్ఞులం. గత అసెంబ్లీ ఎన్నికలలో మీరు బ్రాహ్మణులకు కేటాయించిన స్థానంలో (బాపట్ల) మా గౌరవనీయ సభ్యులు **కోన రఘుపతిని శాసన సభ్యులుగా గెలిపించుకొనే సదవకాశాన్ని మాకు కల్పించినందుకు మా సమాఖ్య తరపున మీకు ప్రత్యేక ధన్యవాదాలు.**

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌కు 500 కోట్ల రూపాయల మొత్తాన్ని కేటాయిస్తానని ఆనాడు ఎన్నికల ముందు బ్రాహ్మణ డిక్లరేషన్ పేరుతో వాగ్దానం చేసి తెలుగుదేశం పార్టీ, నేడు కంటితుపుగా కేవలం 25 కోట్ల రూపాయలు మాత్రమే గత ఆర్థిక సం॥లో కేటాయించి, ఈ ఆర్థిక సం॥లో 10 కోట్లు మాత్రమే పెంచిన విషయం మీకు విదితమే. ఈ మొత్తం ఏమూలలకూ సరిపోదనేది బహిరంగ సత్యం. మీరు అనేక ప్రజాసమస్యలపై శాసనసభలోను, బైటా నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజల అభిమానాన్ని మరింత చూరగొన్నారు.ఈ సందర్భంలో మాది ఒక చిన్నమనవి.శాసన సభలో మా సమస్యల పట్ల మీరు గళమెత్తాలని మా కార్పోరేషన్‌కు కేటాయించి మొత్తాన్ని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసిన విధంగా 500 కోట్ల రూపాయలకు పెంచే విధంగా ఒత్తిడి చేసి, ఒప్పించాలని మేము మిమ్ములను కోరుతున్నాం.**

1984 సం॥లో స్థాపించబడిన మా సమాఖ్య జిల్లాలోను, మండలాలలోను రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు కలిగి విస్తరించి ఉన్నది. మా కోసం స్థాపించబడిన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్‌లో **మా సమాఖ్యకు తగిన స్థానం కల్పించవలసినది కూడా మీరు ప్రభుత్వాన్ని ఒప్పించవలసిందిగా కోరుతున్నాము.** విధి విధానాలు రూపకల్పనలో మా సమాఖ్యకు భాగస్వామ్యం లేనందున కనీసం ముగ్గురు సభ్యులనైన మా సమాఖ్య నుంచి కార్పోరేషన్‌లోనికి తీసుకొని, ముగ్గురిలో ఒకరిని ఛైర్మన్‌గా ప్రభుత్వం నియమించే విధంగా మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీలో నిబద్దతతో పనిచేసియున్న బ్రాహ్మణులకు రాష్ట్ర మరియు జిల్లా శాఖలలో కూడా సముచిత స్థానాన్ని కల్పించవలసినదిగా కోరుచున్నాము. వేదమాత గాయత్రి దేవి, భగవాన్ పరశురాముడు మా గురు దేవులు భగవాన్ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ (గుంటూర్)ల శుభ దివ్య ఆశీస్సులు, మీరు సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తారని విశ్వసిస్తున్నాము. ఈ వినతి పత్రాన్ని ఆల్ ఇండియా బ్రాహ్మిణ్‌ఫెడరేషన్ చీఫ్ అడ్వయిజర్ కోటశంకరశర్మ, సమాఖ్యనూతన అధ్యక్ష,కార్యదర్శులు జె.శ్రీకాంత్,కె.సతీష్‌శర్మ, గౌ॥అధ్యక్షులు శాస్త్రి,కోశాధికారి యం.శ్రీనివాసరావు,ఆల్ ఇండియాబ్రాహ్మిణ్‌ఫెడరేషన్ యూత్ అధ్యక్షులు ద్రోణంరాజు రవికుమార్ తదితరులు అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య తీర్మానములు

**ఆం**ధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య మొదటి కార్యవర్గ సమావేశం రాజమండ్రిలోని గాయత్రీ పీఠంలో సమాఖ్య అధ్యక్షులు జ్వాలాపూర్ అధ్యక్షతన మార్చి 22వ తేదీన జరిగిందని, ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్‌శర్మ అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. **సమాఖ్య ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది:-** సమాఖ్య పాత కమిటి దగ్గర ఉన్న నగదును బదలాయింపు చేయుట గురించి ప్రధాన కార్యదర్శికి సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకొనుటకు తీర్మానం చేయుట.- సమాఖ్య నూతన బ్యాంక్ అకౌంట్‌ను ఏర్పాటు చేయుటకు కోశాధికారి నివాసస్థలంలోగాని, మరే ఇతర ప్రాంతములలో గాని అకౌంట్ ఏర్పాటు చయుటకు తీర్మానం చేయుట.- సమాఖ్య బ్రాహ్మిణ్ వెల్ఫేర్ కార్పోరేషన్ విధి విధానాలు ఇతర వివరములకు ప్రభుత్వంతోను, అధికారులతోను సంప్రదింపులు జరుపుటకు కమిటిని ఏర్పరచడానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తీర్మానించడమైనది.- సమాఖ్య వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా బైలాస్ ప్రస్తుత అమలులో ఉన్న నియమనిబంధనలు సవరించుటకు ఒక కమిటీని నియమించడానికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు అధికారమిస్తూ తీర్మానించడమైనది. బైలాస్ కమిటీకి ఛైర్మన్‌గా కోటశంకర్‌శర్మని నియమించడం జరిగినది. - సమాఖ్య ఉపాధ్యక్షులు/కార్యదర్శులకు బాధ్యతలను పంపిణీ చేయుటకు వారి సొంత జిల్లాలకు కాకుండా పక్క జిల్లాలకు నియమించడానికి తీర్మానించడమైనది. నియామకాలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిర్ణయించిన సభ్యులకు సమాచారం అందజేయుట.- సమాఖ్య యువజన విభాగానికి/మహిళావిభాగానికి/పత్రికా సంబంధాలకు/కార్యక్రమ రూపకల్పనకు ఇన్‌చార్జులుగా ఒక్కొక్క దానికి ఒక్కొక్క ఉపాధ్యక్షుడిని నియమించుటకు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు తీర్మానించడమైనది. - సమాఖ్య గోదావరి పుష్కరాల విషయాన్ని సమాఖ్య అధికారులతో సంద్రింపులు జరిపి వసతులను కల్పించడానికి, పుష్కర ఘాట్‌ల వద్దనే అన్న సమారాధనకు వసతి సదుపాయం కల్పించవలసినదిగా అధికారులను సంప్రదించడానికి మరియు తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణ సంఘ సహకారంతో విస్తృతంగా సేవలందించడానికి తీర్మానం చేయడమైనది.- సమాఖ్య యువజన విభాగం కార్యవర్గాన్ని,మహిళావిభాగం అధ్యక్ష కార్యవర్గాన్ని నియమించడానికి 13 జిల్లాలలోని సమాఖ్యలతో సంప్రదించి నియమించడవలసినదిగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు తీర్మానించడమైనది.- సమాఖ్య అధ్యక్షుని అనుమతితో పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రిజిష్టర్డు కార్యాలయాన్ని డోర్‌నెం.29-2-31, షాపు నెం.5, హేమలత టవర్స్, జిల్లా కోర్టు ఎదురు, విశాఖపట్నం-530020, చిరునామాకు తక్షణమే మార్చడానికి తీర్మానించడమైనది.- సమాఖ్య విశాఖపట్నంను చెందిన **టీమ్ ఇండియా సభ్యుడు అంతర్జాతీయ ఖ్యాతి వహించిన క్రికెటర్ రోహిత్‌శర్మకు సమాఖ్య గౌరవ సభ్యుల హోదా ఇచ్చుటకు తీర్మానించడమైనది.**

**శీల సంపదను వృదిఎధ చేసి, మనోబలాన్ని పెంపొందంచి బుద్దిని వికసింపజేసి, స్వశక్తితో పెంచే విద్యే మనకు కావలసింది.**

# ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ పూర్వాపరాలపై చీఫ్ అడ్వయిజర్ కోట శంకరశర్మ వివరణ




ఏప్రిల్ 9వ తేదీ విశాఖపట్నం హోటల్ మేఘాలయ కాన్ఫరెన్స్ హాలులో ఆల్ఇండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారులు కోట శంకర్ శర్మ మరియుఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ విలేఖరుల సమావేశం నిర్వహించారు.

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు పట్టణానికి చెందిన ఆనాటి ప్రసిద్ధ న్యాయవాది స్వర్గీయ బి.యస్.ఆర్.ఆంజనేయులు (తరువాత మీరు సన్యాసాశ్రమం స్వీకరించి తమిళనాడులోని కుర్తాళం పీఠాధిపతిగా జగద్గురువు శివచిదానంద భారతీస్వామిగా ప్రసిద్ధి చెందారు) 1984లో బి.యస్.ఆర్.ఆంజేయులు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రిజిష్టర్ నెం.209/84, ఆలిండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ రిజిష్టర్ నెం.193/84ను స్థాపించి ఈ విశాఖట్నం మహానగరంలో రిజిష్టరు చేసినారు. నాటి నుండి ఈ రెండు సంస్థలకు ఎందరో మహానుభావులు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యలు స్వీకరించి, రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను బ్రాహ్మణ్యానికి సేవలు అందిస్తూ వచ్చారు.

దురదృష్టవశాస్తు కొన్ని శక్తులు పదవీ కాంక్షతో వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించి ఈ రెండు సంస్థలలోను వర్గాలు ఏర్పరచి కొంత మచ్చ తెచ్చారు. ఆలిండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ 2014లో మార్చి 9న పరస్పర అంగీకార ఒప్పందాల మేరకు నాడు ఉన్న రెండు వర్గాలను రద్దు చేసి, మాజీ జాతీయ అధ్యక్షులు కోట శంకర్శర్మ ఛైర్మన్గా, రాజస్థాన్ శాసనసభ్యులు భవర్లాల్శర్మ, పి.వై.కులకర్ణి, రమేష్చంద్ర శర్మ సభ్యులుగా, డా॥ ప్రదీప్ జ్యోతి సందాన కర్తగా ఒక అడహక్ కమిటీని ఏర్పరిచారు. మాజీ అధ్యక్షులు పి.వై.కులకర్ణి అడహక్ కమిటీ ప్రథమ సమావేశానికి హాజరై తాను అప్పటిదాక ఖర్చు పెట్టిన రూ.2లక్షలు మొత్తాన్ని తనకు ఇవ్వవలసినదిగా కోరిన మీదట. సందానకర్త డా॥ ప్రదీప్ జ్యోతి, పి.వై.కులకర్ణి(నాసిక్) నగరానికి వెళ్ళి రూ.2లక్షలు మొత్తాన్ని చెల్లించారు. కులకర్ణి దగ్గర ఉన్న రికార్డును సాధ్యమైనంత వరకు స్వాదీన పరచుకొన్నారు. కొద్ది రోజుఎల తరువాత పి.వై కులకర్ణి అడహక్ కమిటీకి రాజీనామ చేసారు. ఆ రాజీనామాను ఢిల్లీలో జరిగిన 2వ అడహక్ కమిటీ సమావేశంలో ఆమోదించారు. బెంగళూరులో జరిగిన మొదటి అడహక్ కమిటీ తీర్మానం ప్రకారం ఆగష్టు 22, 23వ తేదీలలో ఢిల్లీలో ఎన్నికలు నిర్వహించగా రాజస్థాన్ శాసన సభ్యులు భవర్లాల్శర్మ అధ్యక్షులుగా, కేరళకు చెందిన డా॥ప్రదీప్ జ్యోతి సెక్రటరీ జనరల్గా పంజాబ్ అమృతసర్కు చెందిన చంద్రశేఖర్, కోశాధికారిగా, ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారితో పాటు ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, ఒకమహిళా విభాగం అధ్యక్షురాలు ఆరుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన వారి వివరాలను విశాఖపట్నం రిజిస్ట్రారు వారికి సమర్పించగా, రిజిష్టరు వారిని సక్రమమే అని ఆమోదించారు. కాగా ఎన్నికలు జరుపరాదని పి.వై.కులకర్ణిఆ వర్గ ప్రధానకార్యదర్శి డా॥బి.సి.మిశ్రా (కటక్) జేనయర్ సివిల్ జడ్జికోర్టులో దావా వేసి తీసుకువచ్చిన స్టే ఎన్నికల అనంతరం అందింది. జేనియర్ కోర్టులో వాయిదాలకు ఆలిండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ తరపున, వాదనలు వినిపించగా ఆ స్టే కొట్టి వేయడం, ఆపైన వారు కటక్ జిల్లా కోర్టులో అప్పీలుకు వెళ్ళటం దాన్ని సైతం కటక్ జిల్లా కోర్టు కొట్టివేయం జరిగినది. ప్రెసిడెంట్ భవర్లాల్శర్మ అధ్యఓతన ఢిల్లీలో ఆగష్టు 24న సర్వ సభ్య సమావేశము, తిరుపతిలో డిసెంబరు 23న జరిగిన కార్యవర్గ, సర్వ సభ్య సమావేశాలు మార్చి 9న జైపూర్లో పాలక మండలి సమావేశాలు జరిగాయి. వివిధ రాష్ట్రాలలో సంఘాలు అత్యంత ఉత్సాహంతో ప్రెసిడెంట్, సెక్రటరీ జనరల్ల సారధ్యంలో తమ కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తున్నాయి.

దీంతో కంటకింపు కలిగి పి.వై.కులకర్ణి డా॥బి.సి.మిశ్రాల వర్గం తమదే అసలైన ఎఐబిఎఫ్ అని, సర్వ సభ్య సమావేశం ఎన్నికలు ఎప్రిల్ 12వ తేదీ విశాఖపట్నంలో జరుపుతామని, పదువులకు నామినేషన్ పత్రాలను, తగిన డిపాజిట్ మొత్తాలతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కోశాధికారి తదితర పదవులకు ఆహ్వానిస్తూ ఎన్నికలను ఎప్రిల్ 12వ తేదీన విశాఖపట్నంలో జరిగే సర్వ సభ్య సమావేశంలో జరుపుతామని అందరికీ సర్క్యులర్స్ పంపించారు.

దీనిపైన **విశాఖపట్నం రిజిస్ట్రారు వారిచే ఆమోదించబడి కటక్ జిల్లా కోర్టు సైతం పరోక్షంగా అంగీకరించిన ఎఐబిఎఫ్ సెక్రటరీ జనరల్ డా॥ప్రదీప్ జ్యోతి విశాఖపట్నం 4వ అదనపు జిల్లా కోర్టులో దావా వేయగా సదరు కోర్టు వారు ఐఎ నెం.319/ 2015, ఇన్ ఒ.పి.నెం.514/2015 వ్యాజ్యంలో డా॥బి.సి.మిశ్రా. పి.వై.కులకర్ణి తదితరులు ఎప్రిల్ 12వ తేదీన ఎన్నికలు జరుపరాదని, వారు ఎఐబిఎఫ్ పేరుగాని, దాని రిజిష్టర్ నెం.193/84ను వాడకూడదని ఎప్రిల్ 7వ తేదీన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసారు. దీనికి వ్యతిరేకంగా వ్యవహరించిన కోర్టు దిక్కారమవుతుంది. ఎఐబిఎఫ్కు చెందిన పాట్రోన్స్ గాని, చీఫ్ పాట్రోన్స్గాని, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్యవర్గ సభ్యులు గాని సాధారణ సభ్యులుగాని దీనిని గమనించి, బి.సి.మిశ్రా, పి.వై.కులకర్ణి నిర్వహించే సమావేశంలో పాల్గొనరాదని కోరడమైనది.**

మొదట మీరు పవిత్రులు కండి. తరువాత ప్రపంచమంతా పవిత్రంగా కనబడితీరుతుంది.



# తాళ్ళపాక అన్నమాచార్యులు



**(మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503)**

**తె**లుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు (సాధారణ భాషలో గేయాలను కూర్చేవారు). అన్నమయ్యకు **"పదకవితాపితామహుడు"** అని బిరుదు ఉన్నది. దక్షిణాపదంలో భజన సాంప్రదాయానికి పద కవితాశైలికి ఆద్యుడు గొప్ప వైష్ణవ భక్తుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని, అహోబిలంలోని నరసింహస్వామిని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32 వేలకు పైగా కీర్తనలు రచించాడు. అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలలో భక్తి. సాహిత్యం, సంగీతం, శృంగారం, భావలాలిత్యం పెనవేసికొని ఉంటాయి.

కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. (సాక్షాత్తు శ్రీమహావిష్ణువు ఖడ్గమైప నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని శ్రీవైష్ణవసంప్రదాయంలో నమ్మకం ఉన్నది. ప్రధాన మందిరంలో ఘంట అవతారమని కూడా అంటారు.) త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు.

చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటాజ జో అచ్యుతానంద జోజో ముకుందా అంటే ముకుందుడు నిద్రపోతాడో లేదో కానీ పిల్లలు మాత్రము హాయిగా నిద్రపోతారు. అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమైపోయినాయి. జనాల నోళ్ళలో నాటుకొని పోయినాయి. తుమ్మెద పాటలు, గొబ్బిళ్ళ పాటలు. శృంగార గీతాలు, ఆధ్యాత్మిక పదాలు – ఇలా మొత్తము ముప్పై రెండు వేల పాటలు వ్రాసాడు.

**అన్నమాచార్య చరితము ఆధారముగా:**

అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న అన్నమాచార్య చరితము అన్న ద్విపద కావ్యములో అన్నమయ్య జీవిత విశేషాలను పొందుపరిచాడు. ఈ గ్రంథం 1948లో లభ్యమై ముద్రింపబడింది. అన్నమయ్య జీవితం గురించి మనకు తెలిసిన వివరాలకు ఈ రచనే మౌలికాధారం. కాని బహువిధాలైన నమ్మకాలూ, అనుభవాలూ, ఘటనలూ, కథలూ ఈ వివరాలలో పెనవేసుకొని ఉన్నాయి.

**నందవరీకుల గాథ**

నందవరీకులు క్రీ.శ.10వ శతాబ్దంలో కాశి నుండి ఆంధ్రదేశానికి వలస వచ్చిన శుద్ధవైదిక బ్రాహ్మణులని పరంపరాయాత ప్రతీతి. క్రీ.శ.10వ శతాబ్దంలో నేటి కర్నూలు జిల్లాలోని **"నందవరం"** అనే గ్రామాన్ని నందుడనే రాజు పాలించేవాడు. ఈ రాజు కాశీయాత్రకు వెళ్ళినప్పుడు అక్కడ కొందరు వైదిక బ్రాహ్మణులు చాముండేశ్వరీ ఉపాసకులు పరిచయం అయ్యారని, ఆ సమయంలో వారణాసిలో క్షామం రాగా ఆ బ్రాహ్మణ కుటుంబాలు కొన్ని ఆంధ్రదేశానికి వలసి వచ్చి నందరాజు ఆశ్రయంలో స్థిరపడ్డారనీ, నందరాజుచే తీసుకొని రాబడిన వైదికులు కావడంచే నందవైదికులుగా ప్రచారం పొందారని జనవాక్యం. కాలక్రమాన వీరు నేటి కర్నూలు,కడప జిల్లాల్లో స్థిరపడ్డారని పరిశోధకుల అభిప్రాయం. తాళపాక గ్రామం నామం అన్నమయ్య వంశస్థులకు ఇంటిపేరుగా నిలిచినది. అన్నమయ్య కూడా నందవరీకుడే. ద్విపద కావ్యం ప్రకారం అన్నమయ్య తాత నారాయణయ్య చదువు అబ్బక, గురువులు పెట్టే హింసలు భరించలేక నారాయణయ్య చనిపోవాలని అనుకున్నాడట. ఊరిలో గ్రామ దేవత చింతలమ్మ గుడివద్ద విషసర్పం పుట్టలో చేయి పెట్టాడట. అప్పుడు అమ్మవారు ప్రత్యక్షమై అతని వంశంలో మూడవ తరంలో హరిఅంశతో ఒక బాలుడు జన్మిస్తాడని చెప్పిందట.

**అన్నమయ్య వంశీకులు:**

భారద్వాజ గోత్రులైన అన్నమయ్య పూర్వులు ప్రస్తావన నాలుగు తరాలకు సంబంధించిన వివరాలను చిన్నన్న అన్నమాచార్య ద్విపద వల్లను. అష్టమహిషి కల్యాణం వల్లను గ్రహించవచ్చును.

భరద్వాజ ఋషి – నారాయణయ్య – విఠలయ్య – నారాయణయ్య – విఠలుడు – నారాయణుడు – నారాయణసూరి – అన్నమాచార్య

**అన్నమయ్య తాతయ్య – నారాయణయ్య**

కడప జిల్లా రాజంపేట తాలూకా పొత్తిపి మండలం నడిబొడ్డున తాళ్లపాక గ్రామం విరాజిల్లుతుండేది. ఆ గ్రామంలో వెలసిన చెన్నకేశవ స్వామి సిద్దేశ్వర స్వామి కరుణాకటాక్షములతో ఆ గ్రామ జనులు సుఖవంతులై జీవనం సాగించేవారు. ఇచ్చట చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ట చేసాడు. సస్యశ్యామలమై విరాజిల్లే ఈ గ్రామం సన్మునులకు, అఖిల దేవతలకు నిజవాసమై ఉండేదని అంటారు స్థలగ్యులు. ఈ చెన్నకేశవ స్వామిని దేవతలు, ఋషులు, సిద్ధులు ప్రతి రోజు పూజిస్తారు. ఈ చెన్నకేశవస్వామి గుడి ఆశ్రయించుకొని కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు జీవించేవి. ఆగ్రామ వాసులు తలపక ఇందిరారమణపదైక మానసులుగా జీవనం సాగించేవారు. వాళ్లల్లో నారాయణయ్య చాలా ప్రసిద్ధుడు. ఇతని నాలుగోతరంలో మరో నారాయణయ్య ఉండేవాడు. అన్నమయ్య పిత్రు పితామహులు నారాయణయ్య, విఠలయ్యలు విష్ణు భక్తిరతులై తాళ్ళపాక చెన్నకేశవ స్వామిని సేవించుకొంటూ జీవితం గడిపేవారు. ఈ నారాయణయ్య కథతోనే మన అన్నమయ్య కథ మొదలౌతుంది.

నారాయణయ్యకు చిన్నతంలో ఎంతకీ చదువు రాలేదు.

మిగతా 11వ పేజీలో . . .

బలాన్ని స్మరించడమే బలహీనతల నుండి బయటపడే మార్గం, కానీ బలహీనులమని బాధపడడం కాదు.

11వ పేజీ తరువాయి . . .

తండ్రి విఠలయ్య నయాన భయాన చెప్పి చూశాడు. తన వద్ద ప్రయోజనం లేదని ప్రక్కనే ఉన్న ఊటుకూరులో తన బంధువుల వద్ద ఉంచాడు. (ఊటుకూరు నేడు కడపజిల్లా రాజం పేట తాలూకాలో ఉన్నది. అన్నమయ్య మనుమడు చినతిరుమలయ్య ఐటుకూరి చెన్నరాయుని మీద కొన్ని సంకీర్తనలు కూడా రచించాడు.) అక్కడ బళ్ళో ఉపాధ్యాయులు శతవిధాల ప్రయత్నించారు. గురువులు నారాయణయ్యను చతుర్విధ ఉపాయాలకు గురిచేశారు. అయినా బాలునికి చదువు పట్ల శ్రద్ధ కలుగలేదు. నారాయుణిని కళ్లల్లో నీళ్లే తప్ప నోట సరస్వతి పలకలేదు. విసిగిపోయి బాలుని రకరకాల శిక్షలకు గురిచేశారు. చివరకు గురువు నారాయణయ్యను కోదండమున వ్రేలాడదీశారు. కోలగగ్గెర విధించారు. గుంజీళ్లు తీయించారు. కోదండం అంటే దూలానికి తాఉ కట్టి వ్రేలాడ తీయడం. కోలగగ్గెర అంటే కాళ్ళు చేర్చి కట్టి కూర్ద్రోయడం.



నారాయణయ్యను అయ్యవార్లు ఇంతటి కఠిన పరీక్షలకు గురి చేయడంతో నారాయణయ్య లేత మనస్సు గాయపడింది. నలుగురూ అవహేళన చేస్తున్నారు. సిగ్గుతో, అవమానంతో క్రుంగిపోయాడు. ఇంత కంటే చావు మేలనుకున్నాడు. నారాయణయ్య ఊటుకూరు గ్రామశక్తి అయిన చింతలమ్మ గుడి సమీపాన పుట్టలో పాముందని ఎవరో చెబుతుండగా విన్నాడు. నారాయణుడు ఒంటరిగా గుడి చేరి పుట్టలో చేయి పెట్టాడు. నేడు ఊటుకూరునందు చింతలమ్మ ఆలయం కనిపించదు. కాని ఊటుకూరు శివాలయంలో ఒక గదిలో ఉన్న స్త్రీ మూర్తి విగ్రహం **"చింతలమ్మ"** అని స్థానికుల అభిప్రాయం. పాము కరవలేదు సరికదా! నారాయణయ్యకు త్రికాల వేదినియైన చింతలమ్మ ప్రత్యక్షమైంది. నారాయణయ్య ఏడుస్తూ ఆమె పాదాలమీద పడ్డాడు. చితలమ్మ ఆ బాలుని ఒళ్లో చేర్చుకుని వూరడించింది. **"ఎందుకు బాబు ఈ అఘ్వాయిత్యం. నీ మూడోతరంలో గొప్ప హరి భక్తుడు జన్మిస్తాడు. అతని వల్ల మీ వంశమే తరిస్తుంది. నీకు చదువు రాకపోవడమేమిటి వెళ్ళు, తాళపాక చెన్నకేశవ స్వామే నీకు అన్నీ అనుగ్రహిస్తాడు"** అని నారాయణయ్యను అనుగ్రహించి అంతర్ధానమైనది. అమ్మవారి ఆదేశం ప్రకారం నారాయణయ్య తాళ్ళపాకచేరి ఆశ్రితక్లేశనాశకుడైన చెన్నకేశవస్వామిని సేవించి స్వామి అనుగ్రహించే వేదవేదాంగ పారంగతుడై సకల విద్యలు పొఒందగలుగుతాడు. సర్వజ్ఞుడని కీర్తి పొందుతాడు. ఈ నారాయణయ్య కుమారుడే నారాయణ సూరి.

**అన్నమయ్య తండ్రి – నారాయణసూరి:**

అన్నమయ్య తండ్రి అయిన నారాయణ సూరి గొప్ప కవి, పండితుడు, సకల విదాదురందరుడుగా రపసిద్ధికెక్కినవాడు. అన్నమయ్య తండ్రిపేరు **"నారాయణసూరి"**గా చిన్నాన్న పేర్కొనడాన్ని బట్టి తాళ్ళపాక వారు అన్నమయ్య జననానికి ముందే పండిత వంశస్థులుగా కీర్తించబడే వారని భావించవచ్చును. నారాయణసూరి ధర్మపత్ని లక్కమాంబ, మహా భక్తురాలు మధురంగా పాడుతుంది. ఈమె స్వగ్రామం మాడువూరు. కడప జిల్లా సిద్ధపట్నం తాలూకాలో వున్నది. అక్కడ చెన్నకేశవస్వామి ఈమెతో ప్రత్యక్షంగా మాట్లాడేవాడట.

అనే నామాంతరాలు తాళ్ళపాక సాహిత్యంలోను, మహావిష్ణువు వక్షస్థలమందలి కౌస్తుభమే శంకోప యతిగా, వేంకటేశ్వరస్వామి గుడిఘం వేదాంతదేశికులుగా స్వామి హస్త మందలి నందకమనే ఖడ్గాంశలో పేయాళ్వారులు, అన్నమయ్యలు అవతరించారని ప్రాజ్ఞుల విశ్వాసం.

**అన్నమయ్య తండ్రి – తిరుమల పయనం:**

భాగవతసేవ పరాయణులైన నారాయణ సూరి, లక్కమాంబలకు సంతానం లేకపోవడం వాళు తీవ్రవ్యధకు గురి అయినారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. కొలవని దేవుడు లేడు. **"మాకు మంచి కొడుకును ప్రసాదించు స్వామి"** అని ఏడుకొండల స్వామికి మ్రొక్కుకున్నారు. ముడుపులు కట్టుకున్నారు. ఒక మంచిరోజు చూసి ఇద్దరూ వేంకటేశ్వరస్వామి దర్శణం కోసం ప్రయాణమయ్యారు. లక్కమాంబ. నారాయణసూరి తిరుమల చేరారు. స్వామి మందిరం ప్రవేశించారు. గరుడగంధం వద్ద సాగిలి మ్రొక్కారు. వాళ్ళకేదో మైకం కమ్మినట్లైంది. కళ్ళు మిరువమిట్లు గొలిపే తేజస్సు కనిపించి దగదగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించారు. వాళ్ళు పరమానంద భరితులయ్యారు. వేంకటపతిని దర్శించి స్తుతించారు. సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం:**

ఆ దంపతులు తిరుమల తిరుపతి దర్శించుకొని, ధ్వజస్తంభం ఎదురుగా సాష్టాంగ ప్రమాణం ఆచరించినపుడు ఒక దివ్యమైన కాంతి లక్కమాంబ గర్భంలో ప్రవేశించిందని గాథ. కొండలయ్య తాను ధరించే **"బిరుదు గజ్జియల ముప్పిడి కఠారాన్ని"** వారికందజేశాడట. అలా పుట్టిన శిశువే అన్నమయ్య.

అక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖమాసం విశాఖ నక్షత్రంలో ఒక శుభలగ్నంలో మూడు గ్రహాలు ఉన్నత దశలో ఉండగా నారాయణసూరి, అక్కమాంబలకు నందకాంశమున పుత్రోదయమైనది. మగశిశువు ఉదయించాడు. సర్వధారి సంవత్సరం వైశాఖ శుద్ధ పూర్ణిమ నాడు (మే 9, 1408) కడప జిల్లాలోని రాజం పేట మండలం తాళ్ళపాక గ్రామములో అన్నమయ్య జన్మించాడు. 8వ యేట అన్నమయ్యకు ఆయన గురువు ఘనవిష్ణు దీక్షనొసగినపుడు అన్నమాచార్య నామం స్థిరపడింది. నారాయణసూరి ఆ శిశువునకు ఆగమోక్తంగా జాతకర్మ చేశాడు.

మిగతా 13వ పేజీలో . . .

**వేయి ఓటములనైనా ఓర్చుకొని, పట్టువదలకుండా ప్రయత్నించినప్పుడే సద్గుణాలను, శీలసంపత్తిని సమకూర్చుకోగలం.**

12వ పేజీ తరువాయి . . .



**"అన్నం బ్రహ్మేతి వ్యజనాత్"** అనే శ్రుతి ప్రకారం నారాయణసూరి పరబ్రహ్మ వాచకంగా తన పుత్రునకు అన్నమయ్య అని నామకరణం చేశాడు. అన్నమయ్యకు అన్నమయ్యంగారు, అన్నమాచార్యులు, అన్నయగురు. అన్నయార్య, కోనేటి అన్నమయ్యంగారు

**అన్నమయ్యబాల్యం:**

**"హరి నందకాంశజుం దగుట దెందమున**
**పరమ సుగ్యాన సంపద పొదలంగ...."**

అన్నమయ్య బోసి నవ్వులు వొలకబోస్తూ నలుగురినీ మురిపించేవాడు మాటి మాటికి వెంకటప్పకు జోతలు పెట్టేవాడు. వెంకన్నపేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కుమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతిమీద జోలపాడనిదే నిద్రపోడు. లక్కమాంబ భక్తిగీతాలు పాడుతుంటే పరవశించి పోయేవాడు. నారాయణసూరి కావ్యాలలో అర్థాలు వివరిస్తూవుంటే తానూ ఊ కొట్టేవాడు. ఇలా అన్నమయ్య కశిశుప్రాయం నుండి వేంకటపతి మీది ధ్యానంతో ప్రొద్దులు గడిపేవాడు.

అన్నమయ్యకు అయిదు సంవత్సరాలు నిండాయి. నారాయణసూరి ఆర్యుల సమ్మతి ప్రకారం ఉపనయనం చేయించాడు. అన్నమయ్యకు –

**వెన్నుని వరముచే విద్య లన్నియును**
**నమితంబులగుచు జిహ్వారంగసీమ**
**తము దామె సొచ్చి నర్తనమాడ దొడగె**

అన్నమయ్య ఆడిన మాటల్లా అమృత కావ్యంగ, పాడినదల్లా పరమగానంగా భాసించేది. చిన్ననాటనే వేంకటపతి మీద వింత వింతలుగా సంకీర్తనలు ఆలపించేవాడు. కాని అన్నమయ్య సంకీర్తన రచనకు స్వామి ఆదేశం పొందినది తన పదహారవ సంవత్సరంలోనే! వేంకటేశ్వరస్వామి ఆదేశం ప్రకారం అన్నమయ్య తన పదహారో ఏట నుండి రోజుకొక్క సంకీర్తనకు తక్కువ కాకుండా వ్రాయడం ప్రారంభించాడు. ఈ విషయం రాగిరేకులమీద తొలివ్యాక్యాలవల్ల కూడా స్పష్టమవుతున్నది. అన్నమయ్య ఏక సంతాగ్రహి. గురువులు చెప్పిన పాఠాలు చెప్పినట్లు వెంటనే అప్పచెప్పేవాడు. వాళ్ళు ఆశ్చర్యపడేవాళ్ళు. ఇంక అన్నమయ్యకు నేర్పిచవలసింది ఏమీ లేదని త్వరలోనే తెలుసుకున్నారు. అన్నమయ్య చెన్నకేశవుని గుడిచేరి **"బుజ్జి కేశవ"** అని పిలిచేవాడు.

బుజ్జిబాలుని ముద్దు మాటలకు మురిసి చెన్నకేశ వుదు సిరినవ్వులు చిందించేవాడు. అన్నమయ్య ఎప్పుడూ ఆట ల్లో పాటల్లో మునిగి తేలేవాడు. చెరువు కట్టలమీద చేరి చెట్టు మీద పిట్టలతో గొంతు కలిపేవాడు. చిరుగాలులు సవ్వడికి మురిసేవాడు. చెరువులోని ఆలలలో ఉయ్యాలూగే కమలాలను చూస్తూ గంతులేసేవాడు. కన్నె పిల్లలు వెన్నెల రోజుల్లో జజర పడుతూంటే అక్కడ చేరుకొని వాళ్లను అల్లరి పెట్టేవాడు. రాగం పాడీ, తాళం వేసీ చూపేవాడు. **"మీకేం తెలీదుపొమ్మ"**ని ఎగతాళి చేసేవాడు. కలుపు పాటల్లో, కవిల పాటల్లో జాన పదులతో బాటు శ్రుతి కలిపేవాడు. అన్నమయ్య మాటన్నా పాటన్నా ఆ వూరి వాళ్లు ఎంతో సంబరపడిపోయే వాళ్లు.

నారాయణసూరిది పెద్ద కుటుంబం. ఉమ్మడి కుటుంబాలలో చిన్న చిన్న కలతలు తప్పవు. వాళ్ల కోపతాపాలు అర్థంలేనివి కావు ఇంతలో తగువులాడతారు. అంతలో కలసిపోతారు. అన్నమయ్య బాల్యంలో తల్లిదండ్రులు. వదిన చెప్పిన పనులు అన్నీ విసుగు చెందగ చేసినవాడు. ఉమ్మడి కుటుంబాలల్లో పనులు తప్పవు. అందుకనే ఎప్పుడూ దండె భుజాన తగిలించుకొని పాటలు పాడడం ఇంటివారలకు అంతగా నచ్చేది కాదు. ఒకనాడు అందరు కలసికట్టుగా అన్నమయ్య మీద విరుచుకుపడ్డారు. అన్నమయ్యకు దిక్కు తెలియలేదు. **"అప్పుడు ఆ దండె భుజాన తగిలించుకుని పిచ్చి పాటలు పాడుకోవడమేనా? ఇంట్లో పనీ పాట ఎవరు చూస్తారు?"** అని ఇంటివాళ్లు దెప్పి పొడిచారు. **"గాలి పాటలు కట్టిపెట్టి అడవికెళ్ళి పశువులకింత గడ్డి తెచ్చిపడేయ్"** ఏ విసుగులో ఉన్నాడో నారాయణసూరి కొడుకును కసిరినంత పనిచేశాడు. లక్కమాంబ మాత్రం కొడుకువైపు జాలిగ చూసింది. అన్నమయ్య ఏమీ బదులు పలకలేదు. కొడవలి భుజాన తగిలించుకొని అడవికి బయలుదేరాడు.

అన్నమయ్యకు అడవికి వెళ్ళడంఅలవాటు లేదు. ఒక చెట్టు కింద చతికిలబడ్డాడు. తంబుర చేతిలోనేఉంది. తీగలు సవరించి పాడబోయాడు. పక్కనే కొడవలి ఉంది. దాన్ని చూస్తూనే వచ్చిన పని గుర్తుకు వచ్చింది. లేచి చుట్టూ పరికించాడు. ఒక చోట పచ్చిక బాగా బలిసి ఉంది.

**"పాపవల్లరుల శ్రీపతినామహేతి**
**నే పార దబుగు యోగీంద్రు చందమున"**

అంటూ కొడవలితో పచ్చికను కోస్తున్నాడు. పచ్చిక కోస్తున్న మనసంతా శ్రీహరి మీదనే ఉన్నది. అందుకే మరికొంత పచ్చికను కోయబోతున్న అన్నమయ్య ఒక్కసారి **"అమ్మా!!"** అని కేకపెట్టాడు. చిటికెన వేలు తెగి రక్తం బొటబొటకారుతున్నది. రక్తం చూస్తూనే కళ్లు తిరిగిపోయాయి. బాధతో మూలిగాడు. ఈ అవస్థకు కారణంఎవరు? ఒక్కమారు తన బంధువుల్ని తల్లిదండ్రుల్ని గుర్తుకు తెచ్చుకున్నాడు. వేదనలో విరక్తి, భక్తి, జన్మించాయి. వేదనలో వేదం ప్రభవించినట్లు ఈ సంఘటన అన్నమయ్య జీవితంలో భక్తి రసావేశానికి నాంది పలికింది. **"అంతా అబద్దం. తనకు ఎవ్వరూ లేరు. లౌకిక బంధాలతో తనకు పనిలేద"**నుకున్నాడు.

**"అయ్యోపోయ బ్రాయముగాలము**
**మయ్యంచు మనసున నే మొహమతినెత్తి॥"**
**"తగు బంధులా తనకు దల్లులును దండ్రులును**
**వగలేబెట్టుచు దిరుగువారేకాక"**

మిగతా ప్రక్క పేజీలో . . .

ఇసుమంత ఆచరణ, ఇరవై వేల టన్నుల వ్యర్థమైన మాటలతో సమానం.

13వ పేజీ తరువాయి . . .



అని చింతించి–

**"తల్లియుదండ్రియు దైవంబు గురువు**
**నల్ల సంపదలుసై యెల్ల చందముల**
**ననుబ్రోచు శెశాద్రినాదుని, గొలిచి**
**మనియెద...."**

అని నిర్ణయించుకుంటాడు.

**తిరుమల పయనం:**

అదే సమయాన తిరుమల వెళ్ళే యాత్రికుల గుంపును చూశాడు. వాళ్లు ఆడుతూ పాడుతూ వెళ్తున్నారు. చేతిలో ఉన్న కొడవలిని విసిరేసాడు. తంబుర చేత పట్టుకొని ఆ గుంపులో కలసిపోయాడు. ఆ యాత్రికులు ఎవరో కాదు. నవకాదులనేభక్తబ్రుందం. వాళ్ల వేషం తమాషాగా ఉంది. జింక చర్మంతో చేసిన కిరీటాలు పెటుకున్నారు. అబ్రకము, ఆకులు కుట్టిన బట్టలు వేసుకున్నారు. నొసట పెట్టెనామాలు. శంఖ చంక్రాల ముద్రికలు, కాళ్లకు కంచు అందెలు. చేతిలో బాణాలున్నాయి. దండెలు మీటకుంటూ చిట్టితాళాలు వాయిస్తూ మద్దెల మ్రోగిస్తూ భక్తి పారవశ్యంతో పాడుతూ చిందులేస్తూ మధ్యలో

**"గోవిందా! గోవిందా!...."**
**వేడుకొందామా వేంకటగిరి వేంకటేశ్వరుని॥**
**ఆమటి మ్రొక్కులవాడే ఆదిదేవుడే వాడు**
**తోమని పళ్యలవాడే దురితదూరుడే॥"**

అంటూ చిత్రగతులు పాడుకుంటూ కొండకు పయనమవుతున్న యాత్రికులతోకలసి తిరుపతి చేరుతాడు అన్నమయ్య. తిరుపతి పొలిమేరలోకల గ్రామసక్తి తాళ్ళపాక గంగమ్మను సేవించాడు. తిరుపతిలో ఇంకా తాతయగుంట గంగమ్మ. అంకాళమ్మ, వేశాలమ్మ, కాళెమ్మ, నేరెళ్ళమ్మ, కావమ్మ, మారలయ్య అనే గ్రామశక్తులు కొలువై ఉన్నారు. పూర్వం తిరుపతికి వచ్చే భక్త బృందం మొదట తాళ్ళపాక గంగమ్మను సేవించిన తరువాతనే తిరుమలను సందర్శించే ఆచారం ఉండేది. నేటికి తిరుపతిలో మే నెలలో గ్రామసక్తి గంగమ్మ జాతర వైభవోపేతంగా జరుగుతుంది. **గంగమ్మని దర్శించిన తరువాత అన్నమయ్య – "అదె చూడు తిరువేంకటాద్రి నాలుగు యుగము, లందు వెగొంది ప్రభమీరగాను"**

అని తిరుపతిలను కీర్తిస్తూ అచ్చటి చక్రవర్తిపీఠాలు, దేశాంత్రుల మఠాలు, తపస్వుల గ్రుహాలు, విశాంతదేశాలను సందర్శింస్తాడు. తిరుమలకు పయనమవుతూ మార్గమధ్యంలోని అళిపురి సింగరి. తయేరుగుండు. పెద్దయెక్కుడు, కపురంపు కాలువలను సందర్శిస్తాడు.

ఇక్కడ అళిపురిసింగరి, తలయేరుగుండు, కురువ మండపం, పెద్దయెక్కుడు, కపురంపు కాలువ, మోకాళ్ళ ముడుపులను గూర్చి వివరించడం సమంజసం.

అన్నమయ్య ఇంటిలో తల్లి సంగీతం, తండ్రి పాండిత్య ఛాయలలో పెరిగాడు. ఉపవీత సంస్కారం పొందిన తరువాత ఇంటి గురుకులంలోనే విద్యాభ్యాసం సాగింది. ఏక సంధాగ్రాహి అయినందున అనతి కాలంలో ఉన్న విద్యావంతుడయ్యాడు. తన పదహారవ యేట అన్నమయ్యకు శ్రీవేంకటేశ్వర దర్శానుభూతి కలిగింది. అప్పటి నుండి అన్నమయ్య అద్భుతమైన కీర్తనలను రచింపసాగాడు.

**తిరుమల దర్శనం:**

ఒకనాడు (8వ యేట) ఎవరికీ చెప్పకుండా అన్నమయ్య కాలినడకన తిరుపతి బయలుదేరాడు. సంప్రదాయం తెలియక తిరుమల కొండను చెప్పులతో కొండనెక్కుచుండగా అలసిపోయి ఒక వెదురు పొదలో నిద్రపోయెను. అప్పుడు ఆయనకు కలలో అలివేలు మంగమ్మ దర్శనమిచ్చి పరమాన్నాన్ని ప్రసాదించి, పాదరక్షలు లేకుండా కొండనెక్కమని బోధించింది. అప్పుడు పరవశించి అలమేలుమంగను కీర్తిస్తూ అన్నమయ్య శ్రీవేంకటేశ్వర శతకము రచించాడు. తిరుమల శిఖరాలు చేరుకొన్న అన్నమయ్య స్వామి పుష్కరిణీలో స్నానం చేసి, వరాహ స్వామి దేవాలయంలో ఆదివరాహ స్వామిని దర్శించుకొన్నాడు. పిదప వేంకటపతి కోవలె పెద్ద గోపురము ప్రవేశించి **"నీడ తిరుగని చింతచెట్టు"**కు ప్రదక్షిణ నమస్కారాలు చేసి, గరుడ స్తంభానికి సాగిలి మ్రొక్కాడు. సంపెంగ మ్రాకులతో తీర్చిన ప్రాకారము చుట్టి **"విరజానది"**కి నమస్కరించడు. భాష్యకారులైన రామానుజాచార్యులను స్తుతించి, యోగ నరసింహుని దర్శించి, జనార్ధనుని (వరదరాజస్వామిని) సేవించి **"వంట యింటిలో వకుళాదేవి"**కు నమస్కరించి **"యాగశాల"**ను కీర్తించి, ఆనందనిలయం విమానము చూచి మ్రొక్కాడు. కళ్యాణమంటపమునకు ప్రణతులిడి, బంగారు గరుడ శేష వాహనములను దర్శించాడు. శ్రీభండారమును చూచి, బంగారు గాదెలను (హుండీని) సమర్పించి తన పంచె కొంగున ముడివేసుకొన్నా కాసును అర్పించాడు. బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్యపాదాలతో, కటివరద హస్తలతో సకలాభరణ భూషితుడైన దివ్య మంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠకోపముతో ఆశీర్వచనము పొంది. ఆ రాత్రి ఒక మండపములో విశ్రమించాడు.

తిరుమలలో ఘనవిష్ణువు అనే ముని స్వామి అన్నమయ్యను చేరదీసి అతనికి భగవదాజ్ఞను తెలిపి శంఖ చక్రాదికములతో శ్రీవైష్ణవ సంప్రదాయానుసారముగా పంచ సంస్కారములను నిర్వహించాడు. గురువుల వద్ద వైష్ణవ తత్వాలను తెలుసుకొంటూ, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను అధ్యయనం చేస్తూ, వేంకటేశ్వరుని కీర్తిస్తూ తిరుమలలోనే అన్నమయ్య జీవితం గడప సాగాడు.

**అళిపురిసింగరి (అలిపిరి)**

కొండ ఎక్కుటలో తొలిమెట్టుగల ప్రాంతం అడిపిరి.

**మిగతా ప్రక్క పేజీలో . . .**

**లక్ష్యంపై ఉన్నంత శ్రద్ధాసక్తుల్ని, లక్ష సాధనలో సైతం చూపాలి. విజయరహస్యమంతా ఇదే.**

14వ పేజీ తరువాయి. . . . . .

అలిపిరి అని కూడా పిలుస్తారు. అలిపిరి చేరాడు. అక్కడ వెలసిన నరసింహస్వామికి నమస్కారం చేశాడు అలిపిరి కొండకు చుక్కల పర్వతం అని కూడా పేరు. భగవంతుని చేరడానికి ఇది తొలిపాదం.



**సంసారం సంకీర్తనం**

అన్నమయ్య తిరమలలో ఉన్నాడని విని అతని తల్లిదండ్రులు తిరుమలకు వెళ్ళి అతనిని ఇంటికి తిరిగి రమ్మని బ్రతిమాలారు. ముందు నిరాకరించినా గాని అన్నమయ్య గురువు ఆతనిపై తాళ్ళపాకకు తిరిగి వచ్చాడు. కాని నిరంతరం భగవంధ్యానంలో ఉంటూ స్వామిని కీర్తిస్తూ ఉండేవాడు. అతనికి యుక్త వయస్సు రాగానే తిమ్మక్క, అక్కమ్మ అనే పడతులతో వివాహం చేశారు తల్లిదండ్రులు. వైవాహిక జీవితంలో పడిన అన్నమయ్య ఒకమారు తన ఇద్దరు భార్యలతో కూడి తిరుమలను దర్శించాడు. ఆ సమయంలోనే శ్రీవేంకటపతికి రోజుకొక సంకీర్తన వినిపించాలని సంకల్పించాడు.

అప్పటి నుండి అన్నమయ్య పుంఖానుపుంఖాలుగా కీర్తినలు చెప్పాడు. అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు. తరువాత అన్నమయ్య తన భార్యలతో కలసి తీర్థయాత్రలకు బయలుదేరాడు. వారు ముందుగా తమ వూరిలో చెన్నకేశవుని అర్పించారు. మార్గంలో నెందలూరు సౌమ్యనాధుని, ఒంటిమిట్ట రఘురాముని, కడప వెంకటరమణుని, చాగలమర్రి చెన్నకేశవుని దర్శించుకొన్నారు. తరువాత నవనారసింహ క్షేత్రం అయిన అహోబిలం చేరుకొని శ్రీలక్ష్మీనరసింహస్వామిన దర్శనం చేసుకొని ఆనందించారు. ఆ క్షేత్రాన్ని, తీర్థాన్ని, దైవాన్ని అన్నమయ్య తన కీర్తనలతో స్తుతించాడు. అహోబిల మఠ స్థాపనాచార్యుడైన ఆదివణ్ శఠకోపయతులవద్ద అన్నమయ్య సకల వైష్ణవాగమాలను అధ్యనం చేశాడు. అతని బోధనల ద్వారా పరబ్రహ్మ స్వరూపము నర్చించే దివ్యయోగంలో కుల విచక్షణ వంటి అడ్డుగోడలను కూలగొట్టాలని అవగతం చేసుకొన్నాడు. ఇంకా అన్నమయ్య దక్షిణాదిన ఎన్నో వైష్ణవ క్షేత్రాలను దర్శించుకొన్నాడు. అతని కీర్తనలు అంతటా ప్రసిద్ధం కాజొచ్చాయి.

తిరుమలలో ఘనవిష్ణువు అనే మునిస్వామి అన్నమయ్యను చేరదీసి అతనికి భగవదాజ్ఞను తెలిపి శంఖ చక్రాదికములలో శ్రీవైష్ణవ సంప్రదాయానుసారముగా పంచసంస్కారములను నిర్వహించాడు. గురువుల వద్ద వైష్ణవ తత్వాలను తెలుసుకొంటూ, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను అధ్యయనం చేస్తూ, వేంకటేశ్వరుని కీర్తిస్తూ తిరుమల లోనే అన్నమయ్య జీవితం గడపసాగాడు.

**పూర్తి అన్నమాచార్య కీర్తనలు:**

అన్నమయ్య సంకీర్తనా సేవ సంగీత, సాహిత్య, భక్తి పరిపుష్టం, అధికంగా తెలుగులోనే పాడినా అతను సంస్కృత పదాలను ఉచితమైన విధంగా వాడాడు. కొన్ని వందల కీర్తనలను సంస్కృతం లోనే రచించాడు. కొన్ని యెడల తమిళ, కన్నడ పదాలు కూడా చోటు చేసుకొన్నాయి. అతని తెలుగు వ్యావహారిక భాష మార్గ, దేశి సంగీత విధానాలు రెండూ అతని రచనలలో ఉన్నాయి. అన్నమయ్యకు పూర్వం కృష్ణమాచార్యుల వచనాలవంటివి ఉన్నా గాని అవి **"అంగాంగి విభాగంలేక, అఖండ గద్య ధారగా, గేయగంధులుగా"** ఉన్నాయి. శివకవుల పదాలగురించి ప్రస్తావన ఉన్నాగాని అవి లభించడం లేదు. మనకు లభించేవాటిలో అన్నమయ్యవే తొలి సంకీర్తనలు గనుక అతను "**సంకీర్తనాచార్యుడు**" "**పదకవితా పితామహుడు**" అయ్యాడు.

అన్నమయ్య "**యోగ వైరాగ్య శృంగార సరణి**" మొత్తం 32వేల సంకీర్తనలు రచించాడని అతని మనుమడు చినన్న పేర్కొన్నాడు. అతని పుత్రపౌత్రాదులు వీటిని రాగిరేకులమీద వ్రాయించారు. ఆ రేకులను తిరుమలలో సంకీర్తనా భండాగారంలో పొందుపరచారు. అయితే ప్రస్తుతం 12వేలు మాత్రమే లభిస్తున్నవి. రేకులమీద అంకెల ప్రకారం కొన్ని రేకులు లభించడం లేదు. (వాటిని కొందరు కరగించుకొని ఉండవచ్చును.)

సంకీర్తన లక్షణమనే సంస్కృత గ్రంథం కూడా అన్నమయ్య వ్రాశాడట. మంజరీ ద్విపదలో "**శృంగార మంజరి**" అనే కావ్యాన్ని రచించాడు. అతడు రచించాడని చెప్పబడే 12 శతకాలలో "**వేంకటేశ్వరశతకము**" ఒక్కటి మాత్రమే లభిస్తున్నది. ఇతర ప్రబంధాలు, వేంకటాచల మహత్యము, సంకీర్తన లక్షణం, ద్విపద రామాయణం వంటి గ్రంధాలు లభించలేదు.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ మాటలలో అన్నమయ్య రచనలు **"ఒక సారస్వత క్షీర సముద్రం, కావ్యముల ధర్మమైన బావార్థనంలో, శైలిలో భావవైవిధ్యంలో, రాశిలో అన్నమాచార్యుని రచనను మించినది ఆంధ్రవాఙ్మయంలో మరొక్కటి లేదు. నలుబాట్టైన ద్విపద, పద కవితలను ఉద్ధరించి ఉన్నత స్థానం కలిగించిన ప్రతిష్ఠ అన్నమాచార్యునిదే"**

అలమేలు మంగ, శ్రీనివాసులు కీర్తనలకు తన జీవితాన్ని అంకితం చేసిన పరమభక్తుడు అన్నమయ్య, అతని రచనలలో భక్తి, సంగీతము, సాహిత్యము శృంగారము, వేదాంతము అత్యంత మనోమరంగా, వినసొంపుగా చెప్పబడ్డాయి. సరళమైన మాటలలో ఆధ్యాత్మ సత్యాలను, వేంకటపతి తత్వాన్ని, జీవత్మ పరమాత్మల తాదాత్మ్యాన్ని వినిపించాడు. లోకనీతిని, ధర్మాన్ని, విష్ణుతత్వాన్ని కీర్తించాడు. దోఇణాపదంలో భజన సంప్రదాయానికి అన్నమయ్యే ఆద్యుడు.

**కవికుటుంబం:**

అన్నమయ్య వంశం తెలుగు సాహిత్యానికి ఆభరణం, అన్నమయ్య తండ్రి మహాపండితుడు. తల్లి సంగీతకళానిధి. అన్నమయ్య భార్య తిమ్మక్క తెలుగులో తొలి కవయిత్రి "**సుభద్రా కళ్యాణం**" మంజరి

మిగతా ప్రక్కపేజిలో . . .

**అత్యున్నతమైన లక్ష్యాన్ని చేపట్టండి, దాన్ని సాధించేందుకు మీ జీవితాన్నంతా ధారపోయండి.**

15వ పేజీ తరువాయి . ..

ద్విపద కావ్యం రచించింది. ఈమె కుమారుడు నరసిం
హుడు సంగీత సాహిత్య కళా కోవిదుడని చిన్నన్న
వ్రాశాడు **("పాడజెప్పగ వర్ణపద్ధతినీడు, జోడులేదని సభ
సొచ్చి వాదించి, పరగిన దీశాలి ప్రతివాదదైత్య నరసిం
హుడనగల్గె నరసింహగురుడు")** కవికర్ణ రసాయనం
అనే కావ్యాన్ని వ్రాసిన సంకుసాల నృసింహకవి ఇతడే
నని కొందరి అభిప్రాయం. నరసింగన్న భార్యలు వాచ్చా
రమ్మ, అనంతమ్మ, వారి పుత్రులు నారాయణుడు, అప్ప
లార్య, అన్నలార్య.



తిరుమలాచార్యుడు తండ్రి వలెనే సంకీర్తనా యజ్ఞ
నిర్వహించాడు. ఇతని ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలతో పాటు
మరికొన్ని లఘురచనలు లభించాయి. వేంకటేశ్వర వచనములు,
శృంగార దండకము, చక్రవాళ మంజరి, శృంగార వృత్త శతకము.
వేంకటేశ్వరోదాహరణము. నీతి సీసశతకము, సుదర్శన రగడ,
రేపరకార నిర్ణయం, ఆంధ్రవేదాంతం (భగవద్గీత తెలుగు అను
వచనం), శ్రీవేంకటేశ ప్రభాత స్తవము (ద్విపద) సంకీర్తనా లక్షణ
వ్యాక్యానం (అలభ్యం) వంటివి రచించాడు. ఇతని భార్య తిరుమల
మ్మ. వారి కొడుకులు చిన తిరుమలయ్య, అన్నయ్య, పెద తిరువెం
గళనాధుడు, చినతిరువెంగళనాధుడు (చిన్నయ్య లేదా చిన్నన్న)
కోనేటి తిరువేంగళనాధుడు చిన తిరుమలయ్య తన తండ్రి, తాతల
వలెనే ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలు రచించాడు. ఇంకా అష్టభాషా
దండకం, సంకీర్తన లక్షణం (తండ్రి, తాతల సంస్కృత రచనలను
అనువాదం) వ్రాశాడు.

చినతిరుమలయ్య, అతని భార్య పెద మంగళమ్మల కొడు
కు తిరువెంగళప్ప అమరుక కావ్యానువాదము, అమరకోశానికి
బాల ప్రభోధిక వ్యాఖ్య, మమ్ములను కావ్యా ప్రకాశికకు సుధానిధి
వ్యాఖ్య, రామచంద్రోపాఖ్యానం (అలభం) వంటి రచనలు చేశాడు.
పెద తిరుమలయ్య కొడుకు చిన్నన్న జనుల మన్ననలు పొందిన
పరమభక్తుడు, మహాగాయకుడు, భజన సంప్రదాయ ప్రచారకుడు,
ద్విపద కవితకు విశేషంగా ప్రచారాన్ని కలిగించాడు. ఇతడు రచిం
చిన అన్నమాచార్యుని జీవిత చరిత్రయే మనకు అన్నమయ్య జీవితా
నికి సంబంధించిన ప్రధాన ఆధార గ్రంథము. అంతేగాక ఇతడు
పరమయోగి విలాసము, అష్టమహిషీ కళ్యాణము, ఉషాపరిణయము
అనే ద్విపద కావ్యాలను రచించాడు. అన్నమయ్య, అక్కలమ్మల
కుమార్తె తిరుమలాంబను తిరుమల కొండయ్యార్యునికిచ్చి పెండ్లి
చేశారు. వారి కొడుకు రేవణూరి వెంకటాచార్యుడు శకుంతలా
పరిణయము, శ్రీపాదరేణుమహత్యము.

ఇలా తాళ్ళపాక కవులు తెలుగు భాషకు, ప్రత్యేకించి
పదకవితకు, ద్విపద కవితకు ఎనలేని సంపదను ఒనగూర్చారు.
**"చిన్నన్న ద్విపదను కరగును,. పన్నుగ పెద తిరుమలయ్య
పదమునకెరగున్, మిన్నంది మొరసె నరసింగన్న పద్య గద్య శ్రేణిన్"**
అని తెనాలి రామకృష్ణుని చాటువు.

**దొరికిన పెన్నిధి:**

1922లో 14వేల అన్నమయ్య కీర్తనలు, ఇతర
రచనలు లిఖించిన 2,500 రాగిరేకులు తిరుమల
సంకీర్తనా భాండాగారం (తరువాత పెట్టిన పేరు)లో
లభించాయి. ఇది ఇరుమల హుండీకి ఎదురుగా
ఉన్న ఒక రాతి పలకాల గది.

**ప్రాజెక్టులు, సంస్మరణాకార్యక్రమాలు:**


అన్నమయ్య యొక్క విస్మృత పద సంపదను
ఉపయోగించుకొని ప్రజలలలో వేంకటేశ్వరుని
మధురభక్తిని మరియు శరణాగతిని ప్రోత్సహించ
దానికి అన్నమాచార్య ప్రాజెక్టు స్థాపించబడినది. అన్నమాచార్య
ప్రాజెక్టులో సంగీతం, పరిశోధన మరియు ప్రచుఉరణ, రికార్డింగ్
అనే మూడు భాగాలున్నాయి. యువకళాకారులను తయారు చేసే
దిశగా సంగీత విభాగం పనిచేస్తుంది. రిశోధన మరియు ప్రచుఉ
రణ విభాగంలో భాగంగా అన్నమాచార్య సంకీర్తనల మీద, అన్నమా
వాదచార్యుల జీవిత చరిత్ర మీద పరిశోధన చేసేవారికి ప్రోత్సాహం
లభిస్తుంది. రికార్డింగు విభాగం ద్వారా అన్నమయ్య సంకీర్తనలను
ఆడియో క్యాసెట్ల రూపంలో తయారుచేసి మార్కెట్టులో అమ్ముతారు.
తిరుమల తిరుపతి దేవస్థానము నిర్వహించే ధర్మప్రచార పరిషత్
తప్పితే మిగతా ప్రాజెక్టులన్నీ అన్నమాచార్య ప్రాజెక్టు పరిధిలోకి
వస్తాయి. అన్నమాచార్య ప్రాజక్టుతో దగ్గరి అనుబంధాని కలిగి ఉ
ంటాయి. అవి అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, దాస సాహిత్య ప్రాజెక్ట,
భాగవత ప్రాజెక్టు, వేద రికార్డింగు ప్రాజెక్టు.

అన్నమయ్య ఆరువందల జయంతి సందర్భంగా తాళ్ళపా
కలో మే 19 2008 నుండి 25వ తేదీ వరకు వుత్సవాలు జరిగాయి.
ఈ సందర్భంగా 108 అడుగుల విగ్రహాన్ని 108 రోజులలో నిర్మిం
చారు. తితిదే వారు నిర్వహిస్తున్నారు. అన్నమయ్య 12వ తరము
వారు ఆగర్భ దరిద్రములో కొట్టుమిట్టాడుతున్నారని, ప్రభుత్వము
వారు పించన్లు ఏర్పాటు చెయ్యడానికి వొప్పుకొన్నారు. అన్నమయ్య
సాహితీ సంపదను తరతరాల వారికి అందించడానికి, వారి వంశస్థు
లను వినియోగించవచ్చును.

## కొంపెల్లి ప్యానల్ బ్రాహ్మణ సమాఖ్య ఆవిర్భావంలోనే అంతర్ధానం

ఏప్రిల్ 25వతేదీన జరగాల్సిన బ్రాహ్మణ సమాఖ్య
(కొంపెల్లి కృష్ణమూర్తి ప్యానల్) ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ
సమాఖ్య ఎన్నికలు **ఆవిర్భావం కాకుండానే అంతర్ధానం** కావాల్సి
వచ్చింది. కోట నాయకత్వంలో విజయవాడలో నిర్వహించబడిన
ఎన్నికల్లో గెలుపొందినట్లు ప్రకటింపబడిన వారికే ఆంధ్రప్రదేశ్
బ్రాహ్మణసేవాసంఘసమాఖ్య 18ఏళ్ళ రెన్యువల్‌చేయబడినందున
వారిదే అసలైన సమాఖ్య కావున ఇతరులెవరూ ఆపేరును,సింబల్
ను వాడకం చేయరాదని,ఆపేరుతో ఎన్నికలు నిర్వహించరాదని
కోర్టు ఆదేశించినట్లు తెలిసింది.

**పరాజయాలను పట్టించుకోకండి, అవి సర్వ సాధారణం, అవే జీవితానికి మెరుగులు దిద్దేవి. ఓటుములు లేని జీవితం ఉంటుదా?**







# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గత సంచిక తరువాయి . . .



**భ**రద్వాజ మునీంద్రుడు అర్ఘ్యపాద్యాదులు గొని రాముణ్ణి సమీపించి, రామలక్ష్మణులను యధావిధిగా పూజించి, కమల నయనా - రామా రమ్ము, నీ చరణ రేణువులతో నా పర్ణశాలను పవిత్రము కావింపుము అనుచు, వారి జాక్షి సీతతో సహా రామలక్ష్మణులను కుటీరములోనికి ఆహ్వానించి భక్తి పూర్వకముగా పూజించి, వారికి అతిధి సత్కారము లొనర్చెను. **"రామా! నీ శుభాగమము వలన నా తపస్సు సఫలమైనది. రఘురామా - మీ భూత భవిష్యద్వృత్తాంతములను నేనెరుగుదును. నీవు పరమాత్ముడవని తెలియును. కార్యసిద్ధి కొరకు మాయామానుష వేషమున లీలలు కావింతువనీ ఎరుంగుదును.** పూర్వము బ్రహ్మచే ప్రార్ధింపబడి అవతార మెందుకు ఎత్తితివో, ఎక్కారణమున వనవాసము చేయవచ్చితివో, ముందేవి కానున్నదో, అంతయునూ నీ ఉపాసనా ఫలమున లభ్యమైన జ్ఞానదృష్టిన ఎరింగితిని.ప్రకృతికి అతీతుడవై పురుషోత్తముడవగు నిన్ను చూచి కృతార్ధుడనైతి ననగా - "బ్రాహ్మణ **వంశోత్తమా, మునికుల తిలకమా! క్షత్రియ వంశులమైన మేము మీ దయకు పాత్రులము. అంటూ రఘువరుడు సామాన్యునివలె మాట్లాడుతూ, ఆ రాత్రి అక్కడే విశ్రమించి ప్రాతం:కాలమున ముని కుమారుల సాయంతో యమునను దాటి వాల్మీకాశ్రమమున్న చిత్రకూట దిశగా పయనించెను. అట్లు పయనించి, పంయనించి నానా పక్షి కులమూ, పుష్పఫల సంపూరితమగు వాల్మీకి ఆశ్రమము చేరి, అందు గల మునిపుంగవుడు వాల్మీకి రాముడు సందర్శించెను. సీతా లక్ష్మణులతో కూడి అమ్మహామునికి నమస్కరించెను. నవమన్మధాకారుడూ, త్రిలోక సుందరుడూ, కమలనేత్రుడూ, నీలి మేఘ శ్యాముడగు రాముణ్ణి జూచి, మునివరేంద్రుడు వెంటనే లేచి, రెప్పమూయకుండా చూచుచూ, హర్ష పులకాంకితుడై పరంధాముడైన రాముణ్ణి కౌగలించుకుని, అర్ఘ్యపాద్యాదులనిచ్చి, మధురమగు కందమూల ఫలాదుల్ని భుజింపజేసి, వాత్సల్య హృదయుడై లాలించెను.**

రఘువంశ చంద్రుడు సంతృప్తుడై, మా తండ్రి ఆనతి ననుసరించి మేము దండకారణ్యము వచ్చియున్నాము. మీరు సర్వమూ నెరింగిన వారే! మేమిందులకు కారణ మేమని చెప్పుదును - నేను సీతా లక్ష్మణ సమేతముగా సుఖముగా నివశించు స్థానమును తెలిచేయవలసినదిగా కోరుచున్నాను. మీరు చెప్పిన స్థానములో సీతాసమేతముగా కొంతకాలము గడిపెదనని చెప్పగా - వాల్మీకి మునీంద్రుడు చిరునగవుతో - **రామా! ఈ సమస్త లోకమూ నీ వొక్కడిదే! నీవున్నదే ఉత్తమస్థానము, ఈ జీవులెల్లరూ మీకు నివాసమగువారే! రాఘవా - మీరు సీతాసమేతులై నివసించుట స్థానమడిగిరి. రఘుశ్రేష్టా! నీవు నివసించుటకు నిశ్చితమైన స్థానమేదో తెలుపుచున్నాను ఆలకింపుము. శాంతులూ సుధర్ములూ, సమస్త ప్రాణుల యెడల ద్వేషరహితులై అహరహమూ నిన్ను భుజించువారి హృదయములు నీ స్థానము.** ధర్మాధర్మములు రెండిటినీ వీడి, నిరంతరమూ నిన్ను భజించువాడెవరో అతని హృదయ మందిరం నీకు సుఖపూర్వకమైన వాసస్థానము. ఎవరు నీ నామము జపింతురో, నీ శరణమునే కోరుదురో రాగద్వేషాధి ద్వంద భావములు లేకుండా నిస్పృహారహితులై యుందురో వారి హృదయం నీకు సుందర మందిరం. ఎవ్వండు షడ్వికారములను ఆత్మయందు గాక శరీరమునందు మాత్రమే చూచునో. ఆకలి దప్పులు, భయానందములు, సుఖదు:ఖములు మున్నగు బుద్ధి వికారములుగా గుర్తించునో, సాంసారిక కూపము నుండి స్వయముగ విముక్తుడై ఉండునో అతని మనస్సు నీ నిజమందిరం, నిరంతరాభ్యాసము వలన ఎవరి మనస్సు స్థిరత్వము పొందియుండునో, ఎవడు సర్వదా మీ పాదసేవలో లీనమై ఉండునో, నీ నామకీర్తనముల వలన ఎవరి పాపములు ప్రక్షాళన మగునో, వారి హృదయ కమలములందు సీతాసమేతుండవైన నీ నివాసగృహము. రామా! నేను దేని ప్రభావమున బ్రహ్మర్షి పదము పొందితినో ఆ నామము యొక్క మహిమను ఏమని వర్ణింతును!

పూర్వము నేను కిరాతులతో నుండెడి వాడను. అవ్వారితోనే నా పోషణం జరిగినది. జన్మ మాత్రము చేత నేను బ్రాహ్మణుడను. శూద్ర స్త్రీ సాంగత్యమున అనేకమంది కుమారులు పుట్టిరి. నేనా సమయమున చోరుల సాంగత్యముతో గజదొంగనైతిని. ధనుర్బాణ ధారినియై సదా జీవ హింస పరాయణుడనైతిని, ఒకమారు నేనున్న ఘోరవనమున సప్తఋషులు వెడలుట చూచితిని. వారికడ నున్న వస్త్రాదులను చూచి, అపహరించవలెననెడి ఉద్దేశముతో వారి వెంట **"నిలువుడు నిలువుడు"** అంటూ వెంబడించితిని. వారు దివ్య ప్రభాతేజోమానసులై, అగ్ని సూర్యుల వలె భాసిల్లుచుండిరి. వారిని వెంబడించితిని. వారు ఓ ద్విజాధమా! ఎందుకిటకు వచ్చుచుంటివి. అని ప్రశ్నించిరి. నేను **"మునివర్యులారా ఆకలితో బాధపడు కళత్ర పుత్రులున్నారు వారిని పోషించుటకై ఈ వన పర్వతాదులందు సంచరించుచున్నాను"** అనగా **"అటులనా - ఈ సారి నీవు వారికడకేగి, వారిలో ప్రతి ఒక్కరినీ, నీవు వారికై ప్రతిదినమూ చేయు పాప కృత్యములందు భాగము పంచుకొనదరో ఏమోయని ఒక్కక్కర్ని అడిగి రమ్ము. నీవు తిరిగి వచ్చువరకూ మేమిచ్చటనే నిలిచియుందుము"** అనిరి. అందుకు నేను ఒడంబడి, ఇంటికి వెళ్ళి, భార్యాసుతులొక్కక్కరినే మునివరులు చెప్పిన విధముగా అడిగితిని. నీ పాపము నీదే! నీవలన లభించు ధనాదులను అనుభవించువారమే మేము. నీ పాపము నీదే యనిరి. అది వినంతనే నాకు కుటుంబ

మిగతా ప్రక్క పేజీలో . . .

బాహ్య ప్రపంచాన్ని జయించడం ఘనకార్యమే. కాని అంత:ప్రపంచాన్ని శం చేసుకోవడం విరోచితమైన పని.

17వ పేజీ తరువాయి . . .



సభ్యులందు అహితమూ, వైరాగ్యము కలిగినది. దు:ఖించుచు నాకై వేచి ఉన్న ఋషుల కడకు వచ్చితిని. వారి దర్శనముతోనే నా అంత:కరణము పరిశుద్ధమాయెను. ధనుర్బాణములను విసిరివైచి, వారి పాదములపై బడి – పాప సముద్రములో మునకలు వేస్తున్న నన్ను రక్షించమని కోరితిని. **“లెమ్ము నీయీ సత్సంగము సఫలీకృతమగు చున్నది. నీకు తప్పక మేలు కలుగగలదు. మేము నీకుపదేశము చేసె దము. దాని ప్రభావముచే నీవు ముక్తుడవయ్యెదవు** – అని వారిలో వారు సంభాషించుకుని – ఈ బ్రాహ్మణాధముడు శరణాగతుడు కావున మోక్షమార్గ ముపదేశించి ఇతనిని కాపాడి తీవలెనని తీర్మానించుకుని – నీవు ఈ స్థానము నుండే కదలక ఏకాగ్ర చిత్తముతో **“మరా మరా”** అని జపించుము. మేము తిరిగి వచ్చువరకూ ఈ మంత్రమునే జపిం చుమూ అంటూ వారలు వెడలిపోయిరి. ఇలా నేను నిశ్చలచిత్తముతో జపము కాలము జపిస్తుండగా నాపై వల్మీకములు (పుట్టలు) లేచినవి. వేయి యుగముల అనంతరము ఆ ఋషగణం వచ్చి, వెలుపలికి రమ్మని పిలిచిరి. నేను వారి మాటను ఆదేశంగా భావించి బయటకు లేచి నిలబ డడం – పొగమంచును చేధించుకుని సూర్యుడు బయటకు వచ్చినట్లు వల్మీకము నుండి బయటకు రాగానే – నీవు వల్మీకమును చేధించుకుని వచ్చితివి ఇవి నీకు మరోజన్మ. నీవిక **“వాల్మీకి”** యని పిలువబడుదువు. అవ్విమున బలికి వారు దివ్యలోకమునకు వెడలిరి. రామా! పరంధామా నీ నామ ప్రభావముననే నేనిట్టివాడనైతిని. సీతాలక్ష్మణ సహితుడవైన రాజీవ నేత్రుడవగు నిన్ను చూచుచుంటిని. నిస్సందేహముగా నేను ముక్తు డను, రామా! రమ్ము, రమ్ము నీకు శుభమగు గాక. మీరు నివసించుటకు తగిన స్థలము చూపించెదను. అంటూ శిష్య సమేతుడైన వాల్మీకి గంగానదీ చిత్రకూట సంగమముల నడుమ ప్రదేశం చేరి. అచట వార వసించుటకు ఋషి వాస యోగ్యమైన విశాలమైన కుటీరమును నిర్మింపజేసిరి. అందు పూర్వ పశ్చిమములుగా నొకటి, ఉత్తర దక్షిణములుగా నొకటి రెండు సుందర వాటికలను నిర్మింపచేసెను. అందు సీతా రామ లక్ష్మణులు నివసింపసాగిరి. స్వర్గమున దేవతలతో, శచీదేవితో కూడి దేవేంద్రుడు న్నటుల, ముని జనులతో లక్ష్మణునితో – సీతతో కూడి రాముడు సుఖము గా నివసించసాగెను.

సుమంత్రుడు కనుల వెంట జాలువారుతున్న కన్నీటి ప్రవా హాన్ని అదుపులో పెట్టుకొనలేక పోయాడు. సీతారామ లక్ష్మణుల గంగ కావలి తీరమున చేరి – ఒకరి వెనుక ఒకరు ఏగుట చూచి, ఇహ తాను అయోధ్యకు చేరుటే ఉత్తమమని భావించి,రథమును మళ్లించి, సూర్యాస్తమయ సమయమునకు అయోధ్యపురి చేరి, మహారాజును సందర్శించి **“జయము జయము”** అంటూ గద్గదిక స్వరముతో నిట్లు పలికెను.

సుమంత్రుడు రాగానే దశరథుడు లేచి కూర్చుని, సీతాలక్ష్మణ సమేతుడైన రాముణ్ణి ఎచట విడిచిపెట్టితివి? నిర్దయుడనూ, పాపినీయైన నన్ను రాముడు సీతా లక్ష్మణులేమనిరి? అంటూ సుమంత్రుని నుంచి జవాబు రాక మునుపే – హా! రామచంద్రా, సద్గుణ నిధీ సీతా, లక్ష్మణా దు:సాగరమున మునుగుతూ మరణించుచున్న నన్ను కనలేవా? పిల్లవానినిలా దు:ఖిస్తున్న దశరథమహారాజును చూచి, సుమంత్రుడు వచ్చే దు:ఖమును దిగమ్రింగుతూ –**“మహారాజా – నేను సీతారామ లక్ష్మణులను శృంగభేరపురము తీరమున నున్న గంగా నది ఒడ్డుకు చేర్చితిని. అక్కడ గుహుడు ఫలము లాదులు తెచ్చి యిచ్చి, తినమనెను కాని రాముడు వాటిని గ్రహించలేదు. చేతితో గుహుని ప్రేమతో స్పృశించినాడు. అనంతరం మర్రిపాలు తెప్పించుకుని, కేశములను జడలుగా చేసుకుని – సుమంత్రా! మాకై శోకించవలదని తండ్రి దశరథ రాజుతో నా మాట తెలుపుము. అఓధ్య కన్ననూ మాకు వనము లనందే సుఖము కలుగునని విన్నవించుము అనిరి.**

మిగతా వచ్చే సంచికలో . . .



## గుళ్ళలో గంటలు ఎందుకు ఉపయోగిస్తారు?

దేవాలయాల్లో రకరకాల తీరులుగా గంటలుంటాయి. ఆ గంటలు వివిధ రకాల ఫలితాలను కలుగజేస్తుంటా యి. ఆ తీరులు ఆరు విధాలుగా ఉన్నాయి.

1.ధ్వజ స్తంభం దగ్గర (దీనిని బలి అంటారు) పక్షులకు ఆహారా న్ని పెట్టే సమయంలో ఒక తీరుగా మోగించే గంట

2.దేవుడికి నైవేద్యం పెట్టేటప్పుడు ఒక తీరుగా మోగించే గంట.

3.దేవుడికి మేలుకొలుపు పాటలను పాడేటప్పుడు పాటకూ, పాటకూ, మధ్య ఒక తీరుగా మోగించే గంట.


4.ఆలయాన్ని మూసే వేళలలో ఒక తీరుగా మోగించే గంట.

5.మండపంలో ఒక తీరుగా మోగించే గంట.

6.హారతి ఇచ్చేటప్పుడు ఒక తీరుగా మ్రోగించే గంట,

దేవుడికి ఎదురుగా మండపంలో ఉన్న గంటను హార తి ఇచ్చేటప్పుడు మోగించకూడదు. మండపంలోని గంట దేవుడి ని దర్శిస్తున్న వ్యక్తి చెవిలో **ఓంకారధ్వనిని** నింపడానికి ఉప యో గించే గంట.ఆ ఓంకారం నాదానికి సమానమైన అను కరణ ధ్వనిని లోలోపల వింటూ దైవాన్ని దర్శించాలి. అనుకరణ ధ్వని అంటే గంట కొట్టాక కొంతసేపటివరకూ వచ్చే **ఊ** అని విని పించే శబ్దం అన్నమాట. ఆ తర్వాతత కొట్టేది హారతి గంట – దేవతలం దరినీ ఆహ్వానిస్తున్నామనీ, గంట కొడుతున్న సమయంలో ఆ దైవాంశ ఆ విగ్రహంలోనికి చేరాలని ప్రార్థిస్తూ న్నామనీ, ఆ దైవాంశ విగ్రంహంలోకి చేరినపుడు ఉన్న రూపాన్ని హారతి వెలుగులో ఆలయంలో చూపడం జరుగుతోం దని తెలుపుతుంది హారతి గంట.అందువల్ల హారతి ఇచ్చే సమ యంలో దేవుడిని ప్రత్యేక దైవాంశ చేరిన రూపంగా దర్శించాలి. ఈ గంట ఇంతటి మహత్తర విషయాన్ని తెలుపుతుంది.

*ఆగమార్థంతు దేవానాం,గమనార్థంతు రక్షసాం!*
*కురు ఘంటారవం తత్ర,దేవతాహ్వానం*



# బ్రాహ్మణమతానుసారం చేయవలసిన నిత్యకృత్యాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.

క్రీస్తు మతమును అనుసరించువారిని క్రైస్తవులందురు. బుద్ధమతమును అనుసరించువారిని బౌద్ధులందురు. కనుక అట్లే ఇప్పుడు హిందువులు మనమందరము బ్రహ్మన్ (వేదము) మతమును అనుసరించువారము కనుక బ్రాహ్మణులము. కాని**ప్రాధాన్యేన వ్యపదేశా భవన్తి** అనగా ప్రాధాన్యమును బట్టి పేర్లు వచ్చును అను న్యాయము ప్రకారము, విప్రులకు (కులము బ్రాహ్మణులు) మాత్రమే బ్రాహ్మణులు అని ప్రసిద్ధి వచ్చినది. మన హస్తమంతయు బాహువు కాని ప్రాధాన్యమును బట్టి పాణితలమునకు మాత్రమే హస్తమని ప్రచారము. అదే ప్రకారము అందరు బ్రాహ్మణమతానుసారులకు పురోహితులు కనుక విప్రులకు బ్రాహ్మణులు అని ఎక్కువ ప్రచారము వచ్చినది.

నాలుగు వేదాలకంటే 10 ఇంతలు పెద్దగా ఉండే బ్రాహ్మణ గ్రంథములకు **బ్రాహ్మణములు** అని పేరు. అక్కడ కులము (జాతి) ఏదియు లేదు. **బ్రాహ్మణ్ అనగా వేదము. ఆ వేదముల వివరములు చెప్పునవి కనుక వీటికి బ్రాహ్మనములు అని పేరు**. వీటిలో కొన్ని భాగములకు అరణ్యకములు అని పేరు. ఈ భాగములు ప్రధానముగా అరణ్యావాసము చేసే వానప్రనస్థులకు సంబంధించినవి ఆ అరణ్యకములలోని చివరి భాగములకు ఉపనిషత్తులు అని పేరు. ఇట్లు మంత్ర (సంహితలు)**బ్రాహ్మణయో: వేద నామధేయం** అని మీమాంసాశాస్త్ర నిర్ణయము ప్రకారము బ్రాహ్మణములు కూడా వేదములే. ఉపనిషత్తులు కూడా వేదములే. అందువలన ఏ విషయముకైనను ఈ వేదరాశి తిరుగులేని ప్రమాణము. వేదములు స్వత: ప్రమాణములు అనగా మరొక ప్రమాణము చూపి ఇందులోని విషయములు సరిఐనవి అని చెప్పరాదు. వేదమును చూపియే ఇతర గ్రంథములలోని విషయములు సరైనవి అని నిర్ణయింపవలెను.


కాని, మన దౌర్భాగ్యము కొద్ది ఇరాన్ ప్రజలు వారికి సమానమైన పొలిమేర ఉండే **సింధు ప్రాంతమును హింద్** అనిరి. ఆ మ్లేచ్ఛుల భాషలలో సంస్కృత భాషలో మొదట ఉండే సకారము, హకారముగా మారును. **సింధ్‌ను హింద్ అందురు. సప్తను హప్త అందురు. సహస్రమును హజార్ అందురు.** క్రమేణ ఆ ఇరాన్ వాళ్ళు (వీరినే పారసీకులు, పరిషియన్స్, పార్శీ అందురు) వారు క్రమేణ భారతదేశము యొక్క మిగితా ప్రాంతములకు వ్యాపించి సింధు ప్రాంతమునకు తగులుకొనియున్న భూభాగమునంతను హింద్ దేశమనియు అక్కడ ఉండువారు **హిందువులు** అనియు ప్రచారము చేసిరి.

యూరప్ భాషలలో మొదటి హకారము వినపడదు. అందువలన వారు హిందుదేశమును ఇండ్ ఇందియా అనిరి. (హవన్‌ను అవర్ అనియు, హానర్‌ను ఆనర్ అనియు అందురు ఇట్లే ఇది కూడా) అందువలన మన మతమును మనము హిందూ మతము అనుకొనుట తప్పు. ఇది బ్రాహ్మణ మతము లేదా వేదమతము లేదా సనాతన మతము (ఎప్పటికి ఉండేది) అని అనవలెను. ఈ సనాతన మతములో నాలుగు వర్ణములున్నవి. అందరికిని ధర్మాచరణ సమానమే. వ్రతములు, పుణ్యములు, పాపములు సమానమే. విప్రులకు, క్షత్రియులకు, వైశ్యులకు ద్విజులు అని పేరు. అనగా వీరు ఉపనయనము అను ఒక సంస్కారమును (8వ) ఏట చేసుకోవలెను. అది ఆధ్యాత్మికముగా ఒక జన్మతో సమానము కనుక. వీరిని ద్విజన్ములు లేక ద్విజులందరు. ఈ పవిత్రమైన సనాతనమతము. మాతృదేవో భవ! పితృదేవో భవ! ఆచార్యదేవోభవ! అతిథిదేవో భవ! అని ఉపదేశించుటయే కాక సత్యం వద (ఎల్లప్పుడు సత్యమునే పలుకుము) ధర్మం చర (పుణ్యమునే చేయుము) **యాని అనవద్యాని కర్మాణి తాని కుర్వీతనో ఇతరాణి** (నీవు సమాజనమునకు మేలు చేసే పనులనే చేయము, ఇతరములైన పనులు చేయకుము) అందువలన ఈ ఉపదేశములను అనుసరింతుము కనుక మాల, మాదిగలతో సహా అందరును బ్రహ్మమతమును అనుసరించువారు కనుక బ్రాహ్మణులు. ఈ బ్రాహ్మణులు ఏ కులము వారైనను ప్రతిదినము బ్రాహ్మముహూర్తముననే మేలు కాంచి అనగా సూర్యోదయమునకు పూర్వము 4 ఘడియలు (బ్రహ్మీ అనగా సరస్వతి బ్రాహ్మముహూర్తమనగా సరస్వతికి సంబంధించిన సమయము ఆ సమయమున వల్లే వేసిన చదువును 95 ఏండ్ల వయస్సుకు వరకు బ్రతికినను మరచిపోకుండా ఉందురు. అందువలన బ్రాహ్మణులలో ఏ జాతివారైనను (చాతుర్వర్ణ్యం = 4 జాతులవారు) వారి వారికి చెప్పిన విధానమున సంధ్యావందనము చేయవలెను. తర్వాత బ్రహ్మయజ్ఞమును చేయవలెను (ఏదో ఒక పవిత్ర గ్రంథభాగమును చదువవలెను) తర్వాత దేవతలకు, ఋషులకు, పితృదేవతలకు తర్పణములు వదలవలెను (ఈ నిత్యతర్పణములలో నువ్వులు వాడరాదు) తర్వాత 3 వేళ్లకు వచ్చిన బియ్యమును తీసుకుని దానిపై ఒక చెంచా ఆవునెయ్యి వేసుకొని సూర్యార్పణము ఒక హోమమును అగ్నికి అర్పణము అని రెండవ హోమమును చేయవలెను. ఎందుకంటే మనలో 98.6 ఉష్ణోగ్రత ఉన్నది కదా! అదియే వైశ్వానరాగ్ని (విశ్వనరులయందును అందరి మనుష్యులయందును ఉండు ఉష్ణోగ్రత అని అర్థం) ఆ వైశ్వానరాగ్నికి మనము ప్రతి దినము ఆహారమును సమిధను వేయుచుందుము. ఆ ఆహారము కార్‌బోహైడ్రెడ్స్‌గా మారి ప్రాణవాయువు సోకినప్పుడు మండుతూ మనము జీవించినంత కాలము అట్లే మండుచుండును. అందువలన మనము హోమము చేయు అగ్నికిని, మనకును బేధము లేదు. అది అగ్నియే మనము అగ్నులమే. అందువలన అగ్నికి అందురును హోమము చేయుట చాలా అవసరము. దేవుడున్నాడు. ఆయన చాలా గొప్పవాడు. ఆయనెంత గొప్పవాడో మనం మనస్సుతో ఊహించుకోలేము. వాక్కుతో చెప్పలేము అందుకే ఆయనను **అవాఙ్మానసాగోచరుడు** అందుము. లలితా సహస్రనామములలో ఋషి కనుక కొంతవరకు ఇట్లే కలిగెను. ఆ దేవుడు అనేకకోటి బ్రహ్మాండములకు సృష్టి కం. పాలనకర్త, లయకర్త ఆయన కన్నులు తెరచినచో అనేక కోటి బ్రహ్మాండములు సృష్టింపబడును. ఆయన కన్నులు మూసుకొన్నచో (ఆయనకు కన్నులు లేవు కాని అట్లా అని అర్థము) అఏక కోటి బ్రహ్మాండములకు ప్రళయము కలుగును. కొన్ని మతములవారు అట్టి దేవుని ప్రార్థన చేసి ఆయనకు సంతోషము కలగునని భ్రమింతురు. గీతాచార్యుడు **తుల్యనిందా స్తుతి:** అని చెప్పెను అనగా ఉత్తముడైన మానవుడు కాని మహోన్నతమైన దేవుడు కాని నిందించినచో క్రుంగిపోడు. స్తోత్రము చేసినచో ఉబ్బిపోడు. మనము డాక్టర్ చెప్పినట్లు నడుచుకోవలెను. ఆయనకు స్తోత్రపాఠములు చేసినచో మనకు ఏమియు ఒరగదు. అందువలన మనము దేవుడు చెప్పినట్లు నడుచుకోవలెను కాని ఆయనకు ప్రార్థన అని అభ్యర్థించినట్లైతే మనకు ఆయన అనుగ్రహము రాదు. ఆయనకు మనము చేసిన స్తోత్రపాఠమువలన మనకేమి ఒరగదు. అందువలన ఆయన వేదమును చెప్పెను. వేదోపదేశథములు పైన చెప్పినాము. అట్లు ఆయన చెప్పినట్లు నడుచుకొన్నచో మనకు శ్రేయస్సు కలుగునని భావము.




బ్రాహ్మణులచే నిర్వహించబడుతున్న
A to Z కన్సలేటెన్సీ
వివాహాది శుభకార్యాలకు కళ్యాణమండప
వసతి,రూములు,భజంత్రీలు,పురోహితడు,లైటింగ్‌తో
ఏర్పాటు చేయబడును.
'బ్రాహ్మణ కేటరింగ్ మాప్రత్యేకత
ఆర్గనైజర్: శ్రీమతి వసుంధర,
W/o వి.యస్.గిరిబాబు,ద్వారకాతిరుమల,
పశ్చిమగోదావరిజిల్లా,సెల్:9177123988,9391372225.






నిత్యన్న దానసత్రం
రిజిష్టర్ నెం.110/2001.
గౌతమి సేవా సమితి
రామానుజకోట్,సుఖనది,హరిద్వార్
"అన్నిదానముల కెల్లా అన్నదానం మిన్న"
వాసుదేవశర్మ,
సెల్:0992768799
09219345917.
ప్రధాన కార్యాలయం: గౌతమి,ఇం.నెం.44-352,
తిరుమలరావునగర్,మౌలాలి,హైదరాబాద్.




పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయాన్ని చేకూరుస్తుంది. ఒక్కరోజులో దేన్ని సాధించలేం.



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గతసంచిక తరువాయి

**694.** *"న కార్తీక సమోమాస: నదేవం కేశవాత్పరమ్।*
*న చ వేద సమంశాస్త్రం న తీర్థం గంగాయాస్సమమ్ ॥"*
కేశవుడికి సమానమైన దేవుడు, వేదంతో సమానమైన శాస్త్రమూ, గంగతో సమానమైన తీర్థమూ లేనట్లే కార్తిక మాసంతో సరితూగే మాసమూ లేదంటారు.

**695.** బాలింతలు , పిల్లలు, వృద్ధులు, కార్తీక మాసంలో పూర్తిగా నిరాహారంగా వుండరాదని వాయు పురాణం చెపుతోంది. ఉపవాసాలు 4 రకాలు. అవి నక్తం, భాయనక్తం, ఏకభుక్తం, ఆయాచితం.నక్త మనగా శివుడ్ని అర్చించి నిరాహారంగా వుండి సాయంత్రము మారేడు దళాలతో శివుడ్ని అర్చించి నక్షత్రాలు కనుపించగా తులసి తీర్థం సేవించి భోజనం చేయుట. భాయానక్తమంటే సాయంత్రం వరకు ఉపవాసముండి సూర్యాస్తమయానికి ముందే భోజనం చేయుట. ఏకభుక్త మంటే మధ్యాహ్నం భోజనము చేసి రాత్రి కేమియూ తినకుండా ఉండాలి. భగవన్నామస్మరణతో గడుపుతూ ఎవరైనా పిలిచి పెట్టేదాకి భోజనం చేయక పోవుటయే ఆయాచితమంటారు.

**"జీవితమనే అరణ్యంలో సింహంలా సంచరించు"**

**696.** సజ్జనుడైనవాడు శత్రువులను ద్వేషంతో హింసించడు. అలసుడై, మందమతియై తనకు తాను నాశనం తెచ్చుకోడు. సౌమ్యమైన ఉపాయంతో యిద్దరికీ హితం చేకూరుస్తాడు.

**697.** అడవిలో, యుద్ధంలో, శత్రువుల మధ్య, నీటిలో, అగ్నిప్రమాదంలో, సముద్ర మధ్యన, పర్వత శిఖరాలపైన, నిద్రించిన సమయంలో, ప్రమాదంలో, సంకట స్థితిలో వున్నప్పుడు మానవుని అతడు గతంలో చేసిన పుణ్యమే కాపాడుతుంది. పుణ్యమనే బీజ సంపదను పెంపొందించాలి.

**698.** మానవులు చేసే పనులతో గాని, ధనముతో గాని పరోపకారం చేయాలి. పరోపకారం వల్ల కలిగే పుణ్యం వంద యజ్ఞాలు చేసిననూ రాదు. ఇలా లభించే పుణ్యం సర్వకాల సర్వావస్థలలో మానవుని కాపాడుతుంది. **"పరోపకార: పుణ్యాయ, పాపాయ పరపీడనమ్"** పరోపకారం వలన పుణ్యము, యితరులను పీడించుట వలన పాపము కల్గుతుంది.

**699.** ఉత్తములు తమ సంపదలను పరోపకారార్థమై వినియోగిస్తుంటారు. సూర్యుడు పద్మాన్ని, చంద్రుడు కలువలను వికసింపజేస్తున్నట్లు మేఘుడు తనంతట తానే వర్షించినట్లు సహృదయులు తమ సంపదను తోటివారికి కూడ తగువిధంగా ఉపయోగిస్తారు.

**700.** *"ధర్మో విశ్వస్య జగత: ప్రతిష్ఠా"*– వేదము జగత్తు యొక్క సుస్థిరతకు ధర్మమే కారణము. ఏది, ఏకార్యమును ఎప్పుడు ఏవిధంగా చేయవలెనో దానిని నియమితముగా, నిర్విరామంగా, నిరంతరాయముగ చేస్తూ వుండుటయే ధర్మము.

**701.** కార్యసాధకుడికి వుండవలసిన లక్షణములు – ధృతి (ధైర్యం), దృష్టి(సునిశితమైన ఆలోచనా శక్తి), మతి(తెలివి), దాక్ష్యం(నేర్పు) యీ నాల్గు లక్షణాలున్నవాడు ఏ పని మొదలు పెట్టిననూ విజయం సాధిస్తాడు.

**702.** ఉదయం లేవగానే యింటికి తూర్పు దిక్కునవున్న కిటికీలు, తలుపులు తెరచిపెట్టాలి.

**703.** శివపూజ, గోదావరి స్నానం వలన అశ్వమేధ యజ్ఞం ఫలం లభిస్తుంది.

**704.** నుదురు విశాలంగా జాతకుడు సుందరుడు, ఆలోచనా శక్తి గల వాడు మహాపురుషుడౌతాడు.

**"యత్రనార్యస్తు పూజ్యంతే – రమంతే తత్రదేవతా"**

**705.** <u>తంత్రోక్త లక్ష్మీ కవచం</u> :

(శ్రీ లక్ష్మీఅనుగ్రహం సిద్ధిరస్తు)

*లక్ష్మీ మే చాగ్రత: పాతు కమలా పాతు పృష్ఠత: ।*
*నారాయణీ శీర్షదేశే సర్వాంగేశ్రీ స్వరూపిణీ ॥*
*రామపత్నీ తు ప్రత్యంగే రామేశ్వరీ సదావతు ।*
*విశాలాక్షీ యోగమాయా కౌమారీ చక్రిణీతథా ॥*
*జయధాత్రీ ధనధాత్రీ పాశా మాలినీ శుభా ।*
*హరిప్రియా హరిరామా జయంకరీమహోదరీ ॥*
*కృష్ణపరాయణాదేవీ శ్రీకృష్ణ మనమోహినీ*
*జయంకరీ మహారౌద్రీ సిద్ధి ధాత్రే శుభంకరీ ॥*
*సుఖదా మోక్షదా దేవీ చిత్రకూటనివాసినీ*
*భయం హరతు భక్తానాం భవబంధ విముచ్యతు ॥*

మిగతా వచ్చే సంచికలో . . .

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

-కీ॥శే॥జానమద్ది హనుమచ్ఛాస్త్రి,కడప.

## మహర్షి బులుసు సాంబమూర్తి



క్విట్ ఇండియా (1942) ఉద్యమ సందర్భంగా నాటి బ్రిటిష్ ప్రభుత్వం ప్రముఖ నాయకులందరినీ చెరసాలల్లో బంధించింది. వేలూరు సెంట్రల్ జైలులో కాంగ్రెస్ వారితోపాటు ప్రముఖ కమ్యూనిస్టులు కూడా ఉండేవారు. వీరందరికి నాయకులు బులుసు సాంబమూర్తి.

ఒకసారి గవర్నర్, మద్రాసు రాష్ట్ర మాజీ స్పీకర్‌గా ఉండిన సాంబమూర్తితో మాట్లాడదలచారు. ముందురోజు కలెక్టర్ జైలు బారక్స్ వచ్చి గవర్నర్‌రాక గురించి సాంబమూర్తి విషయం తెలుపుతూ జైలు ఆఫీసులో గవర్నరును కలుసుకోవలసిందిగా కోరారు. ఆఫీసుల్లో ఎందుకు? ఈ జైలుగదే నా ఆఫీసు, గవర్నర్‌గారు ఇష్టం ఉన్నప్పుడు నన్ను కలుసుకోవచ్చునన్నారు. వారిద్దరి సమావేశం ఆఫీసులో జరుగుట సముచితంగా ఉంటుందని నచ్చచెబుతూ ఎంతో ప్రయత్నించాడా కలెక్టర్. గవర్నర్‌గారితో పనిలేదు. అవసరమైతేనా గదికే రమ్మనండి అన్నారు సాంబమూర్తి. డిటెన్యూలందరూ సాంబమూర్తిగారి నిర్ణయాన్ని హర్షించారు. గవర్నర్ వచ్చే వేళకు డిటెన్యూలందరూ గదులలో ఉండి తలుపులు వేసుకున్నారు. గవర్నర్ బారక్స్ చుట్టూ తిరిగి వెళ్లిపోయారు.

ధైర్యసాహసాలంటే సాంబమూర్తికి గొప్పమోజు. కమ్యూనిష్టు నాయకుడు గోపాలన్ పోలీసుల కన్నుగప్పి అజ్ఞాతంగా తిరుగుతూ ఉండేవారు కాని ఎలాగో అతన్ని పట్టుకున్నారు జైలునుండి తప్పించుకొని పోకుండా ఎంతో జాగ్రత్తగా కాపలా కాస్తున్నారు. రెండురోజులు క్వారంటైన్‌లో ఉంచిన తరువాత జైలు సూపరింటెండెంటు గోపాలన్‌ని యితర రాజకీయ ఖైదీలున్న వార్డుకు తీసుకువచ్చారు. వృద్ధ నాయకులొకరు **"గోపాలన్ ఈ జైలునుంచి తప్పించుకొని పోగలరా!"** అని అడిగారు. **"నేను తప్పించుకొని పోవాలనుకుంటే నన్ను నిర్బంధించి ఉంచగల జైలు ఇండియాలోనే లేదు"** అన్నారు. ఎదురుగా ఉన్న జైలు అధికారులు బిత్తరపోయారు.

మరునాడు కొందరు యువ డిటెన్యూలు గోపాలన్‌తో మాట్లాడుతూ, **"మీరు ఈ జైలు నుండి తప్పించుకొని పోగలరా?" అని అడిగారు. ప్రహరీ గోడను మీరెవరైన కన్నం వేయగలిగితే పారిపోతాను. బయట ఎన్నో పనులున్నాయి!"** అన్నారు గోపాలన్. నాలుగు అడుగుల మందంగల ప్రహరీగోడ. కామ్రేడ్ బాలచంద్రన్ కన్నం వేశాడు. తెల్లవారేసరికి గోపాలన్ నలుగురు ఖైదీ మిత్రులతో పాటు మాయమయ్యారు.ఖైదీలందరూ ఆశ్చర్యపడ్డారు. ఒక ముసలి కాంగ్రెస్‌వాది **"ఇలా పారిపోవటం కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకం"** అన్నాడు. సాంబమూర్తి కోపంతో **"మీ సిద్ధాంతాలూ, మీరూ! మిమ్ము నన్ను ఆ కన్నంలో దూర్చినా తప్పించుకొని పోగలమా? గోపాలన్ ధైర్య సాహసాలు అద్భుతం అవి అందరికి వచ్చేవి కావు"**పోలీసులు ఖైదీలపైబడి గోపాలన్ ఎలా తప్పించుకున్నాడో చెప్పవలసిందిగా వేధించసాగారు. సాంబమూర్తి ఇదివరకే ఖైదీలందరికి మాకు తెలియదని చెప్పాలని రూలింగ్ ఇచ్చారు. అందరూ అలాగే చేప్పేసరికి అందరూ ఖంగుతిన్నారు అది సాంబమూర్తి వైశిష్ట్యం.

---

## ఆంధ్రవాల్మీకి రామాయణ బాలకాండ ప్రవచనములు



**కడప:** కోదండరామసేవాసమితి,డా॥కె.గోపీనాథ్ ప్రాంగణంలో ఆంధ్రవాల్మీకి బిరుదాంకితులు, బహుగ్రంధ కర్తలు, ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి దేవస్థాన జీర్ణోద్ధారకులు, గుంటూరుజిల్లా అంగులకుదురు శ్రీకోదండరామసేవక ధర్మ సమాజ స్థాపకులు వావిలకొలను సుబ్బారావు (వాసుదాస స్వామి) తెనిగించిన ఆంధ్రవాల్మీకి రామాయణ బాలకాండ వైశిష్ట్యము గురించి రామానుజ దాసస్వామి (కోదండరామసేవ ధర్మసమాజము పంచమ గురుస్థానీయులు) మార్చి 23వతేదీ నుండి 27వతేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6.30 నుండి 8.30 వరకు సవివరముగా ప్రవచించటమే కాకుండా దాని యొక్క ప్రాముఖ్యతను చాలా చక్కగా వివరించటం జరిగింది. చివరి రోజున సత్కార్య సేవా సమాఖ్య అధ్యక్షులు డా॥గోపీనాథ్ బాలకాండలోని ఎన్నో మంచి విషయాలను ప్రస్తావించారు. స్వామివారిని సమాఖ్య నిర్వాహకులు డా॥గోపీనాథ్, బాలకృష్ణ, రమణయ్య, కుమారస్వామి, బాలాజీ, డా॥వియన్,శేషాద్రి, కైలాస్‌సాగర్ తదితరులు సన్మానించటం జరిగింది. విచ్చేసిన భక్తాదులందరికి చక్కటి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సత్కార్యసేవకు మహిళావిభాగ సభ్యులు ఎమతి వైదేహి, లలిత, పద్మ, గౌరి, లక్ష్మిదేవి తదితరులు వారి సేవలనందిచారు. **- కైలాస్‌సాగర్, కడప**

## శ్రీరామనవమి వేడుకలు

**కడప:**స్థానిక మద్రాసురోడ్డు నందు మార్చి 28వ తేదీ శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ప్రింటింగ్ ప్రెస్, మరియు ఇతర వ్యాపార సంస్థల యజమానులు రాములవారి పూజాకార్యక్రమములు నిర్వహించి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతోపాటు పానక,పన్యారాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని కె.వి.రమణ, ఆలూరు రవీంద్ర, ప్రవీణ్ కుమార్ తదితరులు చక్కగా నిర్వహించారు.

**చందాదారులకు వినతి:-** ప్రతినెలా 20వతేదీలోగా మీకు"యజ్ఞోపవీతం"పత్రిక అందకపోతే సెల్:9966 250595 కు యస్.యం.యస్ చేయండి.-సంపా॥

ప్రతి పని ఈ మూడు దశలను దటాలి - అవహేళన, వ్యతిరేకత, తరువాత ఆమోదం.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

**8.వైదీక సంస్కారములను గూర్చి ప్రోత్సాహం ఇవ్వమని గురువులకు ప్రాధాన్యం ఇవ్వరాదా?**

భారతీయ సంస్కృతికి వేదం ఆధారం. వేద విహితమైన కర్మకాండకు వైదీకం అని పేరు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు వైదిక విధానంలో జాతకర్మ ప్రభృతి కర్మకాండ జరుగుతుంది. మరి ఈ మూడు జాతులకు బాల్యంలో ఉపనయనం చేయమని సంధ్యావందనం చేయమని గాయత్రీ అనుష్ఠానం చేయమని శాస్త్ర పురాణముల మీద అవగాహన పెంచుకోమని **ప్రోత్సహించని** గురువులకు, స్వాములకు ప్రాధాన్యం ఇవ్వరాదు. ఉపనయనం బాల్యంలో జరగాలి. తరువాత 12 సంవత్సరాలు బ్రహ్మచర్య దీక్షలో విద్యాభ్యాసం జరగాలి. వర్ణవ్యవస్థ. నిత్యకర్మానుష్ఠానం సరిగా జరిగితే అందరూ చేస్తే, లోకం సుభిక్షంగా ఉంటుంది. ఇది వైదీకులు వేద శాస్త్రాల మీద రీసెర్చి చేసిన పెద్దల ద్వారా తెలుసుకున్న అంశము. ఇది పాటించనంతకాలం సృష్టిలో వాతావరణం కూడా సరిగా ఉండదు. దీనికి స్వామీజీలు, గురువులు ముందుకు వస్తే వారి ఫాలోయర్స్ ఆచరిస్తారు. సంఘం బాగుపడుతుంది. **శ్రేయాన్ స్వధర్మో విగుణ: పరధర్మాత్ స్వనుష్ఠితాత్ స్వధర్మే నిధనం శ్రేయ: పరధర్మో భయవహ:**

**8.ధృతరాష్ట్రుడు భౌతికంగా గుడ్డివాడేనా? లేక పుత్ర వ్యామోహంతో అంధుడైన ధృతరాష్ట్రుని పాత్రను ఆ విధంగా మలచటం జరిగిందా?**

ధృతరాష్ట్రుడు జన్మత: గుడ్డివాడు. అలాగే పుత్ర వ్యామోహం చేత కూడా అతని నడవడి గుడ్డితనాన్ని మరిపించినది. జన్మత: గుడ్డివాడు అనే విషయంగా వ్యాసభారతంలోనే ఉంది. అంబికకు గర్భాదానం చేయగానే వెంటనే వ్యాసమహర్షి **"ఆ యంబిక యందు బలపరాక్రమవంతుడయిన కొడుకు పుట్టు వాడు మాతృదోషమున అంధుండగు"** అని చెప్పెను. దీనిని బట్టి ధృతరాష్ట్రుడు పుట్టు గుడ్డివాడే. అయితే ప్రవర్తన రీత్యా కూడా గుడ్డివాడే. పాండురాజు వానప్రస్థమునకు పోయినది మొదలు రాజ్య ఆపేక్ష – పుత్రులకు రాజరికం అప్పగించాలి అనే దుర్బుద్ధితో మానసికంగా కూడా అంధుడిగా ప్రవర్తించాడు. లక్కగృహందగ్ధం,, జూదం వంటి సందర్భాలలో రాజు అయివుండి కూడా దుర్యోధనాదుల ప్రవర్తనను అడ్డుకోక గుడ్డివానివలె ప్రవర్తించాడు. ధర్మం తెలియని వాడు కాదు, తాను స్వయంగా నీతి శాస్త్రం తెలిసినవాడు. విదురుడు, సంజయుడు వంటి ధర్మాతుల సహచర్యం కలవాడు. అయినను పుత్ర వ్యామోహముతో కూడా గుడ్డివాడాయెను.

**9.శ్రీకృష్ణుని విశ్వరూపాన్ని చూడటానికి స్వయంగా శ్రీకృష్ణుడే ధృతరాష్ట్రునికి చూపు ప్రసాదించాడు. కాని ఆ తరువాత ధృతరాష్ట్రుడు చూపును శాశ్వతంగా ఉంచుకోలేదు. ఇంక చాలా అని చెప్పి మరలా అంధుడైనాడు. కారణం ఏమిటి?**

శ్రీకృష్ణుడు రాయబార నిమిత్తంగా హస్తినాపురమునకు వెళ్ళినపుడు దుర్యోధనాదులు దుష్టపన్నాగంతో శ్రీకృష్ణుడిని బంధింప ప్రయత్నించగా శ్రీకృష్ణుడు విశ్వరూపము దాల్చెను. ఆ సమయంలో ధృతరాష్ట్రుడు పుండరీకాక్షా! నీవే జగత్తున కంతటినీ మేలు కూర్చువాడవు. కావున నాయందు అనుగ్రహము చూపుము. నేను మరల ఎవరినీ చూడగోరను అని అడిగెను. అదేరీతిలో శ్రీకృష్ణపరమాత్మ ధృతరాష్ట్రుని కోరికకు తగిన విధంగానే (దృష్టిని) నేత్రములను యిచ్చి, విశ్వరూప సందర్శనానంతరం వాటిని తీసివేసినాడు. సత్సంగత్యయోగం (విదురుడు, సంజయుడు) ఎన్నడూ ధృతరాష్ట్రుడు విడనాడలేదు. పుత్ర వ్యామోహంతో దుర్మార్గుడయిననూ తాను విదుర సంజయుల వలన కొన్ని సత్కార్యములు చేసినట్లు మనకు వ్యాసభారతంలో ఎన్నోచోట్ల గోచరమవుతుంది. అందువలన ఆ యోగ్యత దృష్ట్యానే శ్రీకృష్ణపరమాత్మ ధృతరాష్ట్రునికి విశ్వరూప సందర్శన యోగం అవకాశాన్ని యిచ్చారు. ధర్మబుద్ధి కూడా ఉన్నది కదా! పుత్రవ్యామోహం కూడా ఉన్నది. ఒకవేళ చూపు అలాగే ఉంటే చక్రవర్తి పరిపాలన క్రమంగా సాగించేందుకు శాస్త్రత: అవకాశం వచ్చినట్లే. అప్పుడు ధృతరాష్ట్రుని తరువాత ధర్మంగా దుర్యోధనుడే చక్రవర్తి అవుతాడు. ఇంక పాండవులకు అవకాశం లేనట్లే. ధృతరాష్ట్రుడు జ్యేష్ఠుడు అతని కుమారుడు వారసుడు. మరి శ్రీకృష్ణావతారం యొక్క పరమార్థం పూర్తి అవ్వదు కదా! అందుకే పరమాత్మ అతనికి మరల కళ్ళు వద్దనుకునేలాగ బుద్ధి కల్పించాడు.

**10.నదీజలాలు లేదా భూగర్భ జలాలు అభిషేకానికి మంచిదా?**

ఒక పాత్రలోకి నీరు పడితే వాటికి మడి, మయిల అనే ఆచారం ప్రారంభం అవుతుంది. మరి నదీ జలాలు భూగర్భ జలాలు ఎప్పుడూ శౌచమే కదా! అందుకోసమే ప్రత్యక్షంగా భూగర్భ జలాలు లేదా నదీ జలాలు అభిషేకం చేయువారు స్వయంగా తెచ్చుకుంటే దానికి విశేషం ఉన్నది. పంచాయితీ కుళాయిలు లేదా మున్సిపాలిటీ నీరు ఒక ట్యాంక్ (పాత్ర)లో పెట్టిన తరువాత ఇంటికి వస్తే వాటికి అశౌచం వస్తుందికదా! అందుకోసమే అవి అభిషేకానికి రెండవ రకం.

**11.కర్ణుడికి తాను కురుక్షేత్రంలో మరణించెదనని, పాండవులు విజయం సాధిస్తారని ముందుగానే తెలుసా?**

తెలుసు. తెలిసే యుద్ధమునకు సన్నద్ధమయ్యాడు. శ్రీకృష్ణుడు రాయబారము పూర్తి అయి ఉపప్లవమునకు తిరిగి వెడుతూ కర్ణుని పిలిచి రథం ఎక్కించుకొని – కర్ణునిని జన్మవృత్తాంతం తెలిపి నీవు పాండవుల తరపు చేరమని తద్వారా యుద్ధ నివారణ జరగగలదనీ తెలుపగా కర్ణుడు ధర్మరాజుకు అతడు నా తమ్ముడు అని తెలిస్తే సామ్రాజ్యాధిపత్యం స్వీకరించుటకు అంగీకరించడు. అటువంటి ధర్మమూర్తి కలకాలము ఈ భూమికి పరిపాలకుడు కావాద్దా? అని ప్రత్యుత్తరం ఇచ్చాడు. ధర్మరాజు రాజు కావలెను అనే కోరిక కర్ణునికి ఉన్నట్లు ఈ సందర్భంలో తెలిసింది.

మిగతా ప్రక్కపేజీలో . . .

22వ పేజీ తరువాయి. . .

యుద్ధమును యజ్ఞము అని భావిస్తారు ధీరులు. కర్ణుడు కురుక్షేత్ర యజ్ఞము గూర్చి సంభాషిస్తూ ధర్మజుని సోదరులు ఋత్విక్కులుగాను, నీవు ఉపద్రష్టగా వుండి ఏ పని ఎలా చేయాలో నిర్దేశిస్తూ ఉండగా ధర్మరాజు కౌరవులు అనే పశువులను సంహ రించి రణ యజ్ఞం పూర్తికావించును. అంతేకాక కృష్ణా! అర్జునిచే చావగొట్టబడిన నన్ను నీవు చూచిననాడు ఈ యజ్ఞమునకు పున శ్చితి అనే కార్యము జరిగినట్లు, శకునాలు స్వప్నాలు యుద్ధం జరుగు విషయంగానే కనబడుచున్నవి. యుద్ధమున ధర్మరాజుకే విజయం లభింపగలదు. ఈ విషయం కృష్ణునితో కర్ణుడు అన్నాడు. అంటే ధర్మరాజు గెలవగలడని తెలిసీ దుర్యోధనుని యుద్ధప్రేరణ చేశాడు కర్ణుడు. ఒక కోణంలో కర్ణుడే కురువంశ వినాశనానికి కారకుడేమో? అందుకే సత్‌సహవాసం ఎప్పుడూ శ్రేయస్కరం.

**12.గాంధారి భర్తను అనుసరించి అంధురాలు అయింది. అది పతివ్రతా ధర్మమా లేక ఆమె కూడా పుత్ర వ్యామోహంలో చిక్కు కున్నదా?**

తన వివాహం ధృతరాష్ట్రునితో జరుగనున్నదని సుబలుని బంధువుల మాటలు విన్న గాంధారి **“నాకు భర్త ధృతరాష్ట్ర మహారాజే – నేను అన్యులను వివాహమాడ అంగీకరించను.”** అని ఆ మహాపతివ్రత పరపురుషులను తాను చూచుటకు యిష్ట పడక **“భర్తకు కళ్ళు లేవు”** కావున తాను కూడా కళ్ళకు గుడ్డ అడ్డం కట్టుకొన్నది. అదే విధంగా జీవితాంతం భర్తతోపాటు అంధురాలిగానే గడిపినది. అయితే ఈమె కూడా ధృతరాష్ట్రుని మాదిరిగానే పాండవుల విషయంలో పుత్ర వ్యామోహంతో అంధు రాలివలెనే ప్రవర్తించినది. కుంతికి ధర్మరాజు కలిగాడని తెలసి గర్భవతిగా ఉన్న గాంధారి తన గర్భమును బాదుకొని గర్భస్రావం చేసుకొన్నది. అప్పుడు వ్యాసమహర్షి దయవలన ఆమెకు ఆ పిండ రక్షణ కలిగి దుర్యోధనాదులు ఉద్భవించారు. ఈ విధంగా పాండవుల ఉత్పత్తి నాటి నుండే తను అసూయ ప్రకటించి ప్రవ ర్తనా విషయంగా అంధురాలయినది.

**13.జ్యేష్ఠునికే రాజ్యాధికారం అన్నది న్యాయ సమ్మతమయితే, పాండు రాజుకు లేని రాజ్యాధికారం పాండవులకు ఏ విధంగా సంక్రమిస్తుంది?**

ధృతరాష్ట్రుడు గుడ్డివాడగుట చేత రాజ్యాధికారి కాదని, కురువంశమునకు రాజు కాదగిన సమర్ధుడయిన కుమారుని తన కోడలికి అనుగ్రహింపమని సత్యవతి వ్యాసమహర్షిని కోరెను. అంతట వ్యాసుడు పాండురాజును అనుగ్రహించెను. కనులే లేని కారణంగా ధృతరాష్ట్రునికి రాజ్యార్హత లేకపోయినది. అంతట విదురుడు దాసి పుత్రుడు కనుక విదురునికి రాజ్యాధికారములేక పోయినది. ధృతరాష్ట్రుడు గుడ్డివాడని, విదురుడు దాసి పుత్రుడు అని మనకు తెలిసిన విషయమే కదా! **“మనస్మృతి”** యజ్ఞవల్క్య స్మృతి వంటి ధర్మశాస్త్ర గ్రంధాల ఆధారంగా రాజ్యాధికారం నేత్రహీనుడయిన ధృతరాష్ట్రునకు లేదు.

పాండురాజు పరిపాలనా విశేషములు మహాభారతంలో వివరింపబడినవి. ఆంధ్ర మహాభారతం ఆదిపర్వం షష్ఠ శ్వాసంలో కూడా 123, 124, 128, 129, 143 పద్యాలలో ధర్మరాజు – రాజు అవ్వవలసిన ఆవశ్యకత విషయంగా ధృతరాష్ట్రుడు దుర్యోధ నునికి చెప్పిన విషయము, పౌరులు అందరూ చర్చించుకున్న విషయం ఉన్నవి. ఒకసారి రాజుగా పాండురాజు అయినప్పుడు అతని కుమారుడే రాజు కావలెను అనే విషయం ధృతరాష్ట్రుడు దుర్యోధనునితో అన్న సందర్భాలూ ఉన్నాయి. అది ధర్మశాస్త్రం. కేవలం గుడ్డివాడుగా రాజార్హత కోల్పోయిన ధృతరాష్ట్రుడు పాండు రాజు వానప్రస్థంకు వెళ్ళగా అత్యవసరస్థితిలో రాజ్యాధికారం తీసుకొని భీష్ముని రక్షణలో పాలన చేశాడు. వేరే ఆధారం లేని సమయంలో యిచ్చి నా రాజ్యాధికారం..., అది విలువయినది కాదు. పాండురాజు రాజ్యంలో లేని కారణంగా అతని రాజ్యానికి రక్షణ నిమిత్తం ప్రతినిధిగా ధృతరాష్ట్రుడు ఉన్నారు. అంతేకాని పూర్తి రాజరిక లక్షణాలతో రాజ్యాధికారి కాలేదు. అందువలన పూర్తి రాజ లక్షణాలు ఉన్న పాండురాజే రాజు. అతని పుత్రులు పాండవులే ఉత్తర రాజ్యాధికారులు. యిది ధర్మశాస్త్ర విషయము.

**14.పంచాంగకర్తల మీటింగ్‌లలో ఎటువంటి వారు ఉంటే పంచాం గాలు ఏకీకరణ అవుతాయి?**

ఎఫెమరీస్ లేకుండా పంచాంగం చేయగల సమర్థత ఉన్న పంచాంగకర్తలు మాత్రమే పాల్గొనే పంచాంగకర్తలకు ఆత్మ విమర్శ అవసరం. వారికి కనీసం గణకానందం, గ్రహలాఘవం, కళ్యాణ గణితం వంటి కరణ గణిత గ్రంథాలతో గ్రహ, గ్రహణ, తిథ్యాదులు చేయడం వస్తే, మరియు సూర్య సిద్ధాంతం, సిద్ధాంతతత్త్వ వివేకం, సిద్ధాంత శిరోమణి వంటి గ్రంథాలు మీద చర్చ చేయగలిగిన అవగాహన ఉండాలి. అప్పుడు పంచాంగాలలో భేదాలు పోతాయి. గణితం రానివారు గణితంతో సంబంధంలేనివారు ఆత్మవిమర్శ చేసుకొని సభలో కూర్చోవాలా? వద్దా? నిర్ణయించుకోవాలి. క్షమిం చండి ఇది వ్యవస్థ తప్పుడు దోవ పడుతున్న కారణంగా నేను ఇలా వ్రాస్తున్నాను. భారతీయ సంస్కృతికి పంచాంగం చాలా అవసరం. యూనివర్శిటీలో జ్యోతిషం సిలబస్‌లో పంచాంగ గణితం పెట్టని ఆ ప్రొఫెసర్‌లు వృధా అనుటలో ఎటువంటి ఆక్షేపణలేదు. ఇప్ప టికైనా గవర్నమెంట్ యూనివర్శిటీలో జ్యోతిషం ఉన్న సబ్జెక్ట్‌లో పంచాంగ గణితమే ప్రధాన అంశంగా పెట్టిన ఎడల ఈ సంవత్స రాలలో గొడవ తీరిపోతుంది. టి.టి.డి వారి జ్యోతిష పాఠశాలలో కూడా పంచాంగ గణితం సబ్జెక్ట్‌గా పెట్టకపోతే డబ్బులు దండగ కార్యక్రమంగా జ్యోతిషం సిలబస్‌ను పెట్టకోవచ్చు. పెట్టకపోవడం మహాదుర్మార్గం, వ్యవస్థాద్రోహం అవుతుంది.

మిగతా వచ్చే సంచికలో . . .

**పురోహితుల సమాచారం**

# మైనర్లకు వివాహం చేస్తే పురోహితులకు జైలు శిక్ష

**పటాన్‌చెరువు:** మైనర్లకు వివాహం చేస్తే పురోహితులకు జైలు శిక్ష ఉంటుందని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి, జడ్జి కనకదుర్గ హెచ్చరించారు. ఎప్రిల్ 15వ తేదీ పటాన్‌చెరు మండలం బీరంగూడ భ్రమరాంంభిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పురోహితులకు నిర్వహించిన **అవగాహన శిబిరానికి** ఆమె ముఖ్యఅతిథిగా మాజరై మాట్లాడారు. ఆడపిల్లలకు బాల్యవివాహాలు జరిగితే పురోహితులు అడ్డుకోవాలన్నారు. ఎవరైనా ముందుగా పురోహితులవద్దకు, పంతుళ్ల వద్దకు వస్తారని, ఆ సమయంలోనే ఆడపిల్లల, మగ పిల్లల వయస్సును ధ్రువీకరించుకోవాలన్నారు. **బాల్య వివాహాలను ప్రోత్సహించిన వ్యక్తులకు 2 సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తొందరపడి వివాహాలు చేస్తున్నారని, బాల్య వివాహాలను ప్రోత్సహించడం నేరమన్నారు.** ఇప్పటికే ముస్లిం మత పెద్దలతో, పెళ్లిలు చేసే ఖాజీలతో సమావేశం నిర్వహించామన్నారు. బాల్యవివాహాలు ఎక్కడ జరిగినా స్థానిక పంచాయతీ వీఆర్‌వోలకు గాని లేదంటే గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కాని సమాచారం ఇవ్వాలన్నారు. వివాహం జరిగితే మాత్రం గ్రామంలో పనిచేసే జవాబుదారి వ్యక్తులందరిపై కేసులు పెడతామని హెచ్చరించారు. యువజన సంఘాలు, మహిళా సంఘాలు బాల్యవివాహాలను ఆపడంలో ప్రభుత్వానికి సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌స్పెక్టర్ టీపీ రఘునాథ్, కార్యదర్శి ఉదయభాస్కర్, వీఆర్‌వో మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. సేకరణ: **గుడి.చంద్రశేఖర్, పెదశంకరపేట**



## సమాఖ్య ప్రధానకార్యదర్శి సతీష్‌శర్మకు బిరుదు ప్రధానం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్యకు నూతనంగా ఎన్నికైన ప్రధానకార్యదర్శి కె.సతీష్ శర్మకు హైదరాబాద్‌లోని లలితకళాసంస్థవారు ఉగాది సందర్భంగామార్చి 29వతేదీన **"బ్రాహ్మణబంధు"**అను బిరుదును తెలంగాణా ప్రదేశ్‌కాంగ్రెస్ నాయకులు.యం.యల్.సి షబ్బీర్‌ఆలీ చేతులుమీదుగా ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియాబ్రాహ్మిణ్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారు కోటశంకరశర్మ,వాస్తుబ్రహ్మ వావిలాల చంద్రశేఖరశాస్త్రి,అడిదం సత్యనారాయణరావులు తదదితరులు పాల్గొన్నారు.


॥ పరోపకారార్థం - ఇదం శరీరమ్ ॥

**ఆత్మీయ హితకారిణి సమాజము (రిజిష్టర్డ్),గోష్పదక్షేత్రం,**

**కొవ్వూరు, ప॥గో॥ జిల్లా - 534350**

**రాబోవు గోదావరి పుష్కరములలో, పిండప్రదానములు (తీర్థవిధులు) నిర్వహించుకొనువారికి సవినయ విన్నపము**


**దే**శభక్తి, **పి**తృభక్తి, **స**మాజసేవ ప్రధాన లక్ష్యములుగా గల **ఆత్మీయ హితకారిణి సమాజం,** చరిత్రప్రసిద్ధి కలిగిన **కొవ్వూరు గ్రామంలో, పరమ పవిత్రమైన గోష్పద క్షేత్రంలో, గోదావరి తీరంలో అపరకర్మలు, ఇతర పితృకార్యక్రమములు నిర్వహించుకొనువారి సౌకర్యార్థం ఒక ధార్మిక భవనమును 2012వ సంవత్సరములో నిర్మించి ఉన్నది.**

ఇప్పుడు, రాబోవు గోదావరి పుష్కరములలో, పిండప్రదానములు (తీర్థవిధులు) నిర్వహించుకొనువారి సౌకర్యార్థ బ్రాహ్మణుల ఏర్పాటు - పూజాసామాగ్రి సరఫరా - వసతి, భోజన సౌకర్యముల ఏర్పాటు చేయుటకు సంకల్పించినది. అన్నశ్రాద్ధాము చేయదలచుకున్న వారికి ప్రత్యేక సదుపాయము కల్పించదలచుకున్నది **(అవసరమైనవారికి హైదరాబాదు నుంచి కొవ్వూరు బస్సు సౌకర్యము కూడా ఏర్పాటు చేయగలము).** ముందుగా రిజర్వు చేసుకున్న వారికి మాత్రమే ఈ సౌకర్యములు కల్పించగలము కాబట్టి, అవసరమైనవారు **ప్రతి రోజు సా॥5-8 గం॥ల మధ్య 9849648420 సెల్ నంబరులో సంప్రదించి, మా సేవలు వినియోగించుకొనవసినదిగా సవినయంగా కోరుచున్నాము.**

**అంత్యేష్టి పథకము:** పిల్లలు లేనివారి కోసం, తనువు చాలించిన తరువాత కర్మకాండలు నిర్వహించుటకు జ్ఞాతులు అందుబాటులో లేనివారి కోసం, ఆత్మీయ హితకారిణి సమాజం రూపకల్పన చేసిన పథకం, వివరముల కొరకు 9849648420లో సంప్రదించగలరు.

**యస్.యస్.వాజపేయి, స్థాపకాధ్యక్షులు, సెల్:9849648420.**


ఒకే ధ్యేయంతో కృషి చేస్తే నేడు కాకపోతే రేపైనా విజయం తప్పదు.



## ఢిల్లీలో పీవీకి స్మారకం

**దిల్లీ:** మాజీ ప్రధానమంత్రి పీవీనరసింహారావుకు ఎట్టకేలకు తగిన గౌరవం దక్కనున్నది. సొంత పార్టీకి చెందిన పీవీని కాంగ్రెస్ విస్మరించడమే కాకుండా, తమ ప్రభుత్వ హయాంలో దిల్లీలో స్మారక కట్టడానికి తిరస్కరించగా, పీవీ మరణించిన పదేళ్ల తర్వాత స్మారకం నిర్మాణం రూపంలో గౌరవం అందనుంది. దిల్లీ యమునా నది ఒడ్డున ఎక్తాస్థల్‌లో పీవీకి స్మారక కట్టడాన్ని నిర్మించాలని ఎన్డీఏ ప్రభుత్వం ఓ ప్రతిపాదన తీసుకొచ్చింది. దేశంలో ఆర్థిక సంస్కరణల వైతాళికుడిగా భావిస్తున్న పీవీ జ్ఞాపకార్థం స్మారకాన్ని నిర్మించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదన మేరకు, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఓ కేబినేట్ నోట్‌ను సిద్ధం చేసింది. తాజా ప్రతిపాదన మేరకు పీవీ స్మారకాన్ని చలువరాతితో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. పీవీ నరసింహారావు 1991–1996 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. తర్వాత ఆయనను సొంత పార్టీయే విస్మరించింది. 2004లో ఆయన మరణించిన తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం పీవీకి స్మారకం నిర్మించేందుకు తిరస్కరించింది. 2013లో యూపీఏ ప్రభుత్వం స్థలం కొరతను చూపుతూ ఏ నేతకూ ప్రత్యేక స్మారకాలు కట్టేది లేదని నిర్ణయించింది. అందరికీ కలిపి ఓ స్మారక మైదానాన్ని ఏర్పాటు చేసింది. యమునా నది సమీపంలో 22.56 ఎకరాల్లో ఏక్తాస్థల్‌ను నిర్మించింది. ఈ సముదాయంలో ప్రస్తుతం మాజీ ప్రధానమంత్రులు, ఐకే గుజ్రాల్, చంద్రశేఖర్, మాజీ రాష్ట్రపతులు జ్ఞానిజైల్ సింగ్, శంకర్‌దయాళ్ శర్మ, కేఆర్‌నారాయణన్, ఆర్‌వెంకట్రామన్‌ల స్మారకాలున్నాయి.

## స్పటికలింగంపై సూర్యకిరణాలు



**తాడేపల్లిగూడెం:** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తాడేపల్లిగూడెం చిన్న వంతెన వద్దనున్న శంకరమఠంలో మహన్యాస పూర్వక పాశుపత రుద్రాభిషేకం నిర్వహించారు. ఇదే సందర్భంలో మఠంలో ఏర్పాటు చేసిన స్పటిక లింగంపై ప్రాత: కాల సూర్య కిరణాలు నేరుగా ప్రసరించాయి. ఈ దృశ్యాన్ని చూసి అభిసేకం నిర్వహిస్తున్న రుత్విక్కులతో పాటు భక్తులు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ విషయం క్షణాల్లో ఆ ప్రాంత ప్రజలకు తెలియడంతో వందలాది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. **వేద ప్రమాణానికి ప్రతీకగా స్పటికలింగంపై పడిన సూర్యకిరణాలు అద్వైత భావనకు నిదర్శనమని పండితులు తెలిపారు.** శ్రీహరి శర్మ ఓలేటి లక్ష్మీనరశింహ కృష్ణ, శివశర్మ, ఫణిశంకర్, ప్రభాకర్, వేమూరి రామం, వేమూరి సుబ్రహ్మణ్యశాస్త్రి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీగా ఎన్నికైన బ్రాహ్మణుడు

**వార్తలు**

శ్రీయన్.రామచంద్రరావు, తండ్రి ఎన్.వి.రాఘవలక్ష్మణరావు, వీరి స్వస్థలం, నల్లబండగూడెం, నల్లగొండ జిల్లా, ప్రస్తుత నివాసము తార్నాక, హైదరాబాద్, వీరి వృత్తి ఎపి హైకోర్టు సీనియర్ న్యాయవాది, బార్‌కౌన్సిల్‌ఆఫ్ ఇండియా సభ్యుడు, ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు, బీజెపి అధికార ప్రతినిధి, తెలంగాణాలో మార్చి 15లో జరిగిన పట్టభద్రుల నియోజక వర్గము నుండి ఎంఎల్‌సిగా ఎంపికైనారు. **సేకరణ:డాక్టర్ టి.వెంకటేశ్వరరావు, దుర్గి**

## రాజమండ్రిలో సరస్వతి ఆలయానికి శంకుస్థాపన

**రాజమండ్రి:** రాజమండ్రి గోదావరి తీరాన సరస్వతి ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. గౌతమ ఘాట్ ఆధ్యాత్మిక సంస్థల సమాఖ్య జ్ఞానసరస్వతీ పీఠం కార్యవర్గం నేతృత్వంలో ఈ ఆలయాన్ని నిర్మించేందుకు ఎప్రిల్ 13వ తేదీ శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని బాసర తరహాలో నిర్మించేందుకు దాతలు కార్యాచరణ చేపట్టారు.రూ.నాలుగుకోట్ల వ్యయంతో ఈ దేవాలయాన్ని నిర్మాణం చేయనున్నారు. పుష్కరాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఆలయ నిర్మాణానికి మెగ్గ ఇసుక ర్యాంపును ఆనుకొని రెండెకరాల స్థలంలో నీటిపారుదల శాఖ వీఐపీ ఘాట్ నిర్మానం చేస్తుండగా, ఆ ఘాట్ పై నదిని తాకేలా ఆలయాన్ని నిర్మిస్తారు. ఘాట్ చుట్టూ పార్కును అభివృద్ధి చేస్తారు. పుష్కరాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ,ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ ఘాట్‌కు రానున్న దృష్ట్యా సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. రాజస్థాన్ ఆలయాల తరహాలో పూర్తిగా రాతి శిల్పాలలతో జ్ఞాన సరస్వతీ పీఠం రూపుదిద్దుకోనుంది.

## శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య వైదిక ధార్మిక సేవా సంస్థ అర్చక పురోహిత సంఘం మాచర్ల మండల కమిటి ఎన్నిక

గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గ అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో మాచర్ల మండలమునకు నూతన కమిటి ఏకగ్రీవంగా జరిగినది. అధ్యక్షులుగా బత్తెన పాటి శ్రీనివాసశర్మ, ఉపాధ్యక్షులుగా అడగొప్పుల చెన్నకేశవాచార్యులు, కర్యదర్శిగా ఇరువంటి శివరామకృష్ణ ప్రసాద్, క్రియాశీల సభ్యులుగా వేంకటేశ్వరశాస్త్రి, ఎన్.శ్రీనివాస్, కోశాధికారిగా జక్కపల్లి మురళీకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జూన్ 7వ తేదీన గొడ్రాలికొండ వద్ద సామూహిక ఉచిత ఉపనయనాలు.

శ్రీతిరుమలనాథస్వామి బ్రహోత్సవములు జూన్ 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరుగును. ఈ బ్రహోత్సవవ సందర్భముగా బ్రాహ్మణ అన్నసత్రం జూన్ 5వ తేదీ హనుమంతోత్సవము నుండి 8వ తేదీ రథోత్సవం వరకు జరుగును. ఈ సందర్భమున జూన్ 7వ తేదీ ఆదివారం బ్రాహ్మణవటువులకు ఉచిత ఉపనయనములు జరుగును. ఈ అవకాశమును వినియోగించుకొనగలరు, వివరములకు: 9447885366, 9618664740, 9966402095, 9441172088.

ఈర్ష్య, అహంభావాలను పూర్తిగా వదలి అఖండ శక్తి సామర్థ్యాలతో పనిచేయండి. మీ ఆర్శనం పట్ల మీకు పరమ నిష్ఠా గరిష్ఠత ఉన్నప్పుడే లక్ష్యసిద్ధి సాధ్యం



# వార్తలు

## టౌన్‌హాలు శతాబ్ధి వేడుకల్లో శ్రీమతి రాళ్ళపల్లికి జీవిత సాఫల్య సత్కారం.

ఎప్రిల్ 6న ప్రారంభమైన టౌన్‌హాలు శతాబ్ది వేడుకలు 9వతేదీతో ముగిసాయి. **తొలిరోజు ప్రముఖ సినీ నేపథ్యగాయకుడు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, ప్రముఖ సినీ కవి వెన్నలకంటి పాల్గొని టౌన్‌హాలుతో తమకున్న అనుబంధాన్ని వివరించారు.** చరిత్రకు చెర్రాలు నెల్లూరు టౌన్ హాలు అని అంటూ ప్రశంసించారు. తన తండ్రి పండితారాధ్యుల సాంబమూర్తి విగ్రహాన్ని టౌన్ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు ట్రస్టు కమిటీ వారు ఆలోచించాలని ఈ సందర్భంగా ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం కోరారు. ఈ సందర్భంగా **వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు జీవితసాఫల్యం పురస్కారాలను అందజేశారు. పురస్కారాలందుకున్న వారిలో ముదివర్తి కొండమాచార్యులు, పొన్నాల రామసుబ్బారెడ్డి, కనుపర్తి వెంకటరమణయ్య, డాక్టర్ ఎ.వి.సుబ్రహ్మణ్యం, ఎం.వి.రమణారెడ్డి, రాళ్ళపల్లి సుబ్బలక్ష్మి, బి,వి,నరసింహం, పసుపులేటి రామ్మూర్తి, తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, డాక్టర్ జగదీష్‌లతో పాటు పురమందిర పునర్నిర్మాత జె.యస్.రెడ్డి, ఎస్,పి,బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు.** పురమందిర చరిత్రను వివరిస్తూ రేబాల లక్ష్మీనరసారెడ్డి పాత్రలో ముదివర్తిపాలెం జడ్పి పాఠశాల విద్యార్థిని షేక్ ఇలీషా నటన అందర్ని ముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా పలువురు ఆ చిన్నారికి నగదు ప్రోత్సాహం అందించారు. శతాబ్ది వేడుకల సందర్భంగా గురుకృప కళాక్షేత్రం చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

## సత్తెనపల్లిలో ఉగాది పురస్కారములు

ఉగాది పర్వదిన సందర్భంగా సత్తెనపల్లి బ్రాహ్మణ సేవా సంఘు, సత్యధ్యాన మందిర కమిటి సంయుక్త ఆధ్వర్యంలో ఏడుగురు పురప్రముఖులకు ఉగాది పురస్కారములు అందచేయటం జరిగింది. సత్యసాయిబాబా సేవా సమితి కన్వీనరు కట్టమూరి వెంకటేశ్వర్లు, మహేశ్వరి డైయిరి ఛైర్మన్ బాసులింగారెడ్డి, ఓంశాంతి అభిమాని పడమటి వెంకటేశ్వరరావు, సావిత్రిదంపతులు ప్రముఖ కాంట్రాక్టర్ ఈదర నాగేశ్వరరావు, రాజుపాలెం జడ్‌పిడిసి మర్రి వెంకటరామిరెడ్డిలకు పురస్కారాలు అందచేయటం జరిగింది. మన్మథనామసంవత్సర పంచాంగం శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రముఖ పురోహితులు గంగిరాదం రామశర్మ (సంగం గుడిరాము) కు సంఘం ఘనంగా శాలువతో సత్కరించి నూతన వస్త్రములను అందచేశారు. ఏడుగురుకు బ్రాహ్మణులతో ఆశీర్వచనం నిర్వహించి నూతన వస్త్రములను కొర్రపాడు పురోహితులు పున్నావర్జుల నాగశ్రీనివాసశాస్త్రి అందజేశారు. ఉగాది విశిష్టతను గురించి ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత బ్రాహ్మణులందరికి ఉన్నదని అధ్యక్షులు జి.రంగారావు ఉన్నవపూర్ణ చంద్రప్రసాద్‌రావులు వేర్వేరు ప్రసంగాలలో తెలిపారు. కార్యక్రమంలో పి.గురుచరణ్‌ప్రసాద్, మామిడి రామారావు మాడేటి నాగరాజు, కుమార నాగరాజు గుండవరపు అమరనాథ్ పాల్గొన్నారు. బీదమహిళలకు నూతన వస్త్రాలు: గణపవరం గ్రామంలో నలుగురు మహిళలకు యద్దనపూడి వెంకటేశ్వరరావు ఉన్నవ రాజశేఖర్, పెద్దింటి ఫణికుమార్‌లు చీరలు, బియ్యం, రూ. 2000/- నగదు బహూకరించారు.

## అయ్యప్ప స్వామి స్వామి వారి జన్మదిన సందర్భంగా స్వామివారికి పంచా ఆరట్టు



హైదరాబాద్ ఫతేనగర్ శ్రీకనకదుర్గాదేవి, కాళికాదేవి ఆలయంలో అయ్యప్ప స్వామి జన్మదిన శుభసందర్భంగా ఈ దేవలం నుండి భక్తులు అయ్యప్పస్వామి విగ్రహంతోపాటు బయలుదేరారు. ఎప్రిల్ 1వ తేదీ బుధవారం ఉదయం శబరి ఎక్స్‌ప్రెస్‌లో దోర్భల శంకరశర్మ గురుస్వామి, దోర్భల కాశీనాథ్‌శర్మ గురుస్వామి, రమణగురుస్వామి, కోటిగురుస్వామి మరియు భక్తులు అయ్యప్పస్వామి విగ్రహము మరియు స్వామి వారికి పూజా ద్రవ్యముతో పాటు అభిషేకమునకు సంబంధించిన వస్త్ర సామాగ్రిని ఇక్కడి నుండి తీసుకొని బయలుదేరారు. ఎప్రిల్ 3వ తేదీ శుక్రవారం స్వామి వారి జన్మదిన శుభసందర్భంగా స్వామివారిని పంబలో విగ్రహాన్ని ఊరేగింపుచేసి స్వామివారికి భక్తుల మధ్యలో పంబలో నవవిధ అభిషేకములు మరియు వేద పండితుల మధ్య పూజలు జరిగినవి. దాదాపు 108 మంది భక్తులు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. డా॥ఎస్.చంద్రమౌళి గురుస్వామి అశీలచే కార్యక్రమము దిగ్విజయముగా జరిగింది. ఈ కార్యక్రమముకు గురుస్వాములు వేదపండితుల ప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. అందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామిని కోరుకున్నారు.

## మాచర్ల నియోజకవర్గ శ్రీగాయంత్రి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక

మార్చి 29వ తేదీ శ్రీగాయత్రీ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక జరిగినది. కార్యవర్గం ఈ క్రింది విధంగా ఉంది, గౌరవాధ్యక్షులుగా శీతిరాజు వెంకట రమణారావు, అధ్యక్షులుగా దండంరాజు వెంకట హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా సింగం వెంకటసుబ్బారావు, మారెపల్లి లక్ష్మీనారాయణ, మాదిరాజు బాబు శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శిగా సాగి వెంకట శివనాగరాజు, జయింట్ సెక్రటరిలుగా దేవరకొండ వెంకటరామకృష్ణమూర్తి, అడిగొప్పులు చెన్నకేశవాచార్యులు, దిడుగు రవిశేఖర్, సోమరాజు మధుసూధనరావు, కోశాధికారిగా దివాకరుని వెంకటసుబ్బారావు, ఆర్యవర్గ సభ్యులుగా దుగ్గరాజు గోపాలకృష్ణమూర్తి, యిరువంటి శివరామకృష్ణప్రసాద్, గుడిచిన ఆనందరామయ్య, యండపల్లి వెంకట సుబ్బారావు, పుల్లాభొట్ల రాధాకృష్ణమూర్తి ఎన్నికైనారు. అంతేకాకుండా కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా 20 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

## గోత్రాలు

| ఇంటిపేరు | -ఏవేదం- | ఋషి | - కులదైవం | - ఏప్రాంతం |
|---|---|---|---|---|
| నిర్కే | యజుర్వేదం | కాత్యాయని | భవాని తులజాపూర్, ఖండోబా, జజూరి | తెలియదు |
| నిశల్ | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| నివర్గి | ఋగ్వేదం | వశిష్ట | తులజాపూర్ భవాని, | నివర్గి, ఇంది, షోలాపూర్ దగ్గర, కర్ణాటక |
| ఒద్కర్ | ఋగ్వేదం | భరద్వాజ | రేణుక, మహూర్ | నందేడ్, మహారాష్ట్ర |
| పచాడే | ఋగ్వేదం | కశ్యప | భవాని తులజాపూర్, | ఉస్మానాబాద్, మహారాష్ట్ర |
| పడల్కర్ | ఋగ్వేదం | గార్గేయ | నరసింహ, నీరనరసింహపూర్, | షోలాపూర్, మహారాష్ట్ర |
| పడె | యజుర్వేదం | వత్స | రేణుక, మహూర్, శ్రీమోహినీ రాజ్, నీవాస | పాహిగావ్/ నారాయణగావ్ |
| పడె | ఋగ్వేదం | అగస్త్య | జోగేశ్వరి దోత్రే, తల్ కోపర్గావ్, తిరుపతి బాలాజీ | కోపర్గావ్ |
| పగడి | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| పగేదర్ | ఋగ్వేదం | వశిస్టస | ఖండోబా (జజూరి) | బరోడ |
| పగ్నీస్ | ఋగ్వేదం | వశిష్టస | అంబాబాయి కొల్హాపూర్, బాలాజీ తిరుపతి | ఇండోర్, దివాస్, మధ్యప్రదేశ్ |
| పైతంకర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | రేణుకమహూర్, మహారాష్ట్ర | పైతన్ |
| పైతంకర్ | యజుర్వేదం | వరుణ | రేణుకమహూర్, మహారాష్ట్ర | బుర్హన్‌పూర్ |
| పైతంకర్ జోషి | ఋగ్వేదం | విశ్వమిత్ర | రేణుకామహూర్, మహారాష్ట్ర | పైతన్ |
| పాల్కర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | రేణుకామహూర్, నందేడ్ జిల్లా, మహారాష్ట్ర | తులజాపూర్, మహారాష్ట్ర |
| ఫాల్కె | యజుర్వేదం | కశ్యప | రేణుక,మహూర్, నందేడ్ జిల్లా మహారాష్ట్ర | జల్గావ్, మహారాష్ట్ర |
| పనత్ | యజుర్వేదం | భరద్వాజ | జోగేశ్వరిల సిల్లోండ్ | పరోలా, అమల్కేర్ తాలూకా, జల్గావ్ జిల్లా, మహారాష్ట్ర |
| పాండే | ఋగ్వేదం | భరద్వాజ/జమదగ్ని, | తిరుపతి బాలాజీ, రేణుక, మహూర్, అఖోలా జిల్లా, మహారాష్ట్ర, పింగలదేవి, నెర్పింగలలి, అమరావతి జిల్లా, మహారాష్ట్ర, నరసింహలక్ష్మి, గుడి, ధర్మపురి, ఆంధ్రప్రదేశ్ | తెలియదు |
| పంచాక్షరి | యజుర్వేదం | కశ్యప | సప్తశృంగి దేవి, వాణి, నాశిక్ & ఖండోబా, జెజూరి | తెలియదు |
| పాండె | ఋగ్వేదం | తెలియదు | రేణుకా దేవి, మహూర్, మహారాష్ట్ర | ఔరంగాబాద్ |
| పాంచ్‌పోర్ | ఋగ్వేదం | విశ్వామిత్ర | పద్మావతి, మహల్సాకాంత్, పలివెనిగావ్ జిల్లా, | సతార, మహారాష్ట్ర |
| పాన్సె | ఋగ్వేదం | ముద్గల్ | భవానిమాత, తులజాపూర్, ఖండోబా జజూరి, | సొనోరి పసర్ని, పస్గవ్, వతార్ |
| పండిట్ | యజుర్వేదం | భార్గవ | సప్తశృంగి, వాణి (నాశిక్), చండికా చాముండి, మైసూర్ | తెలియదు తెలియదు |
| పాండె | ఋగ్వేదం | జమదగ్ని | రేణుకమహూర్, నాందెడ్ జిల్లా, మహారాష్ట్ర | |
| పందర్కర్ | ఋగ్వేదం | ధనంజయ | రేణుకమహూర్, దౌల్గాట్ జిల్లా, బుల్దాన | తెలియదు |
| పందర్కర్ | ఋగ్వేదం | గార్గేయ | రేణుకమహూర్, దౌల్గాట్ జిల్లా, జల్గావ్ | తెలియదు |
| పందర్కర్ | యజుర్వేదం | వత్స | అంబామాత, మల్కేద్ | త్రిమూర్తి నగర్, నాగ్‌పూర్ |

(ఇంకావుంది)

మానువుడు ఎంత గొప్పవాడైతే, అంత కఠినమైన పరీక్షలను దాటవలసి ఉంటుంది.

వార్తలు

## మస్తాన్‌బాబు పర్వతారోహణకు భగవద్గీత, భారతజెండా, రుద్రాక్షమాల



హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత రుద్రాక్షమాల. భారత త్రివర్ణ పతాకం ఈ మూడు మన మల్లి మస్తాన్‌బాబును పర్వతాలను పాదాక్రాంతం చేసుకునేలా ప్రోత్సహించాయి. ఆయన పర్వతారోహణకు వెళ్ళినప్పుడల్లా వెంట తీసుకువెళ్లే వస్తువులు అవే. అండీస్ పర్వతారోహణ క్రమంలో 6 వేల మీటర్ల ఎత్తులో ఆయన మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన పర్వతారోహణకు కారణలకు అన్వేషిస్తూ పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పర్వం పైన భారత త్రివర్ణపతాకం, భగవద్గీత, రుద్రాక్షమాల ఉండాలనే లక్ష్యం మల్లీ మస్తాన్‌బాబును ప్రపంచంలో అన్ని ప్రముఖ ధృవాలను అధిరోహించేలా చేసింది. **ఈయన పర్వత శిఖరాలపై భగవద్గీతతోపాటు తన సంతకంతో కూడిన జాతీయ పతాకాన్ని, రుద్రాక్షమాలను ఉంచేవారు. తన ఫోటో కాని, తన కుటుంబ సభ్యుల ఫోటోలు కాని ఉంచేవారు కారు.** భగవద్గీతను చాలాసార్లు అధ్యయనం చేసిన మల్లి మస్తాన్ బాబు దీనికనుగుణంగానే జీవితాన్ని కొనసాగించారు. ఆయన చావు గురించి ఎప్పుడూ భయపడలేదు. పర్వతారోహణ సమయంలో అలసిపోయినపుడు భగవద్గీత పఠనం, రుద్రాక్షమాల జపం, ఉత్తేజపరిచేవి. ఈ మూడింటి ధైర్యంతోనే ఆయన ప్రతికూల వాతావరణంలోనూ ఆండిస్ పర్వతారోహణకు వెళ్లారని తెస్తోంది. మల్లికి యోగసాధన ప్రాణాయామంలో పట్టుంది. దీంతోనే పర్వతారోహణ చేస్తున్నప్పుడల్లా ఆకలిదప్పులు ఆయన దరి చేరేవికావు ఈయన గతంలో హిమాలయాల పర్వతాల నుంచి వెలుపలకు కాకుండా 90 రోజుల పాటు ఏకధాటిగా చార్‌దామ్ యాత్రను పూర్తి చేశారు. మల్లి మస్తాన్‌బాబు కన్నతల్లి సుబ్బమ్మ అయినా తిరుపతిలో వైదుయరాలిగా ఉన్న సోదరి దొరసానమ్మ మరో తల్లితో సమానం.ఆయన సంరక్షణను ఆమే చేసేవారు. ఆమె చేతిలో ఎపుపడూ బైబుల్ ఉంటే అతని దగ్గర మాత్రం భగవద్గీత ఉంటుంది. చిలిలో 17 ఏళ్ల తరువాత వచ్చిన భీకర వర్షాలే మల్లి మస్తాన్‌బాబు మృతికి కారణమని అతని సోదరి దొరసానమ్మ తెలిపారు. చిలిదేశంలోని భారత రాయబారకార్యాలయ అధికారి ఈ మేరకు సమాచారం ఇవ్వమన్నారని తెలిపారు.

---

## ఎన్నికల్లో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం


ప్రభుత్వ విప్ చింతమనేని, ఎమ్మెల్యే బుజ్జి తదితరుల అభివాదం

**ఏలూరు: ఎన్నికల్లో బ్రాహ్మణ సంఘాలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేందుకు తేదేపా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ చైతన్యవేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ ప్రతినిధుల సమావేశం ఎప్రిల్ 19వ తేదీన ఏలూరులోని తేదేపా జిల్లా కార్యాలయంలో రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక కన్వీనరు డి.జగన్నాథబాబు అధ్యక్షతన నిర్వహించారు.** ముఖ్య అతిథిగా హాజరైన చింతమనేని మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడి ఉన్న బ్రాహ్మణులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వారు సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే బ్రాహ్మణ అభివృద్ధి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేశామని, దానికి నిధులు విడుదలకూ స్రపభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. సమష్టిగా పనిచేసి హక్కులు సాధించుకునే దిశగా అడుగులు వేయాలన్నారు. **ఏలూరు ఎమ్మెల్యే బడేటికోట రామారావు(బుజ్జి)** మాట్లాడుతూ సమాజానికి నడకలు నేర్చిన బ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా చేయూత నివ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెదేపా హయాంలో వారికి రక్షణ ఉంటుందని, రాజకీయ అవకాశాలు కూడా పార్టీ పూర్తిస్థాయిలో కల్పిస్తుందన్నారు.**ఏలూరు నగర మేయరు షేక్ నూర్‌జహాన్** మాట్లాడుతూ బ్రాహ్మణులకు తగిన తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. **రాష్ట్ర బ్రాహ్మణ సంఘం చైతన్య వేదిక కన్వీనర్ తేదేపా రాష్ట్ర కార్యదర్శి జగన్నాథబాబు, అధికార ప్రతినిధి యామిజాల నర్సింహమూర్తి** మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోందని, సామాజిక, ఆర్థిక రాజ కీయరంగాల్లో తగిన పురోగతి, ప్రోత్సాహంలేక ఇబ్బందుల పాలవుతున్నామన్నారు. బ్రాహ్మణ కార్పోరేషన్‌కు దేవాదాయ శాఖలో విలీనం చేసిన ప్రభుత్వం నిధులు కూడా పెద్ద ఎత్తున కేటాయించి ఆదుకోవాలని కోరారు. తొలుత సమావేశాన్ని చింతమనేని ప్రభాకర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో తేదేపా కార్యాలయ సమన్వయకర్త పాలి ప్రసాద్, రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక కోకన్వీనరు తోలేటి రాంబాబు, జిల్లా సమన్వయకర్తలు చల్లా సాయి, లంకా వెంకటరాజశేఖర్, కొండూరి సుబ్బారావు, శిష్టాల సుబ్బారావు, శిష్టాల లక్ష్మీకాంత్, చెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు దూళిపాల నాగేంద్రప్రసాద్, పెదపాడు నాయకుడు గుత్తా అనిల్‌కుమార్ చౌదరి, దెందులూరు ఏఎంసీ ఛైర్మన్ సురేంద్రనాథ్ చౌదరి పాల్గొన్నారు. **పలు తీర్మానాలు ఆమోదం:** తెలుగుదేశం పార్టీ నూతనంగా బ్రాహ్మణ విభాగం ఏర్పాటు చేయాలని. బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ద్వారా అర్హులైన పేద బ్రాహ్మణులకు పథకాలు వినియోగించాలని. పార్టీలో, వివిధ ప్రభుత్వ పదవుల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యం కల్పించాలని. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానం గురించి చర్చించటం. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలి. గోదావరి పుష్కరాల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యం కల్పించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం ఉండేలా చూడాలి. **సేకరణ: కొండూరి వెంకట సుబ్రహ్మణ్యం.ఉండి.**

ఈ ప్రపంచం గొప్ప వ్యాయామ శాల. ఇక్కడికి మనం రావడం, మనల్ని మనం బలవంతులు చేసుకోవడానికే



# జ్యోతిర్మార్గదర్శిని

-జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.

**1.బొడ్డుపల్లి వేంకటశేష కామేశ్వరశాస్త్రి, నరసరావుపేట**

**ప్రశ్న: 2009 నుండి పి. హెచ్‌డి చేస్తున్నాను. ఎప్పుడు పూర్తి అగును? పూర్తి అగుటకు ఏమి చేయాలి? తెలుపగలరు.**

**సమాధానం:** జాతకుడు హస్త నక్షత్రం 3వ పాదములో జన్మించారు. కన్యారాశి - కర్కాటక లగ్నం. ప్రస్థుతం శని మహాదశలో శని అంతర్దశ జరుగుచున్నది. (2013 మే నెల నుండి 2016 మే నెల వరకు) మీరు చేస్తున్న పి. హెచ్‌డి వర్క్ 2015 సెప్టెంబరు నెల నాటికి పూర్తి అగును. జాతకం లోని దోషాలు శాంతి ప్రక్రియ ద్వారా తొలగును. ముఖ్యంగా మీరు కుజ, గురు గ్రహ, శుక్ర గ్రహాలకు శాంతి హోమములు జరిపించవలెను. శ్రీమేధా దక్షిణామూర్తి హోమములు జరిపించవలెను. ఈ శ్లోకమును పఠించుట ద్వారా సర్వ శుభములు కలిగి పిహెచ్‌డి వర్క్ సత్వరమగును.

శ్లో॥ అమితం పోషణం పుణ్యముకారం తద్వైవ చ।
ఏతత్సర్వం కృతం తేన దత్త ఇత్యక్షర ద్వయమ్॥

---

**హైదరాబాద్ కూకట్‌పల్లి బ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గ ఎన్నిక**

ఎప్రిల్ 19వతేదీన నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎన్నికల లో 2015-2017కు ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షులు, డాక్టరు కుందుర్తిశేషతల్పశాయి,ఉపాధ్యక్షులు అన్న దానం సూర్య నారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి దుద్దు సుబ్రహ్మణ్యం, సహాయకార్యదిర్శ పప్పు గోపాలకృష్ణమూర్తి, కోశాధికారి పింగళి నాగేశ్వర రావు ఎన్నికయ్యారు

యజ్ఞోపవీతం ఆత్మీయులుగా మీరు మీ
బంధువులను,స్నేహితులను **"యజ్ఞోపవీతం"** చందాదారులుగా
కనీసం **ముగ్గుర్ని** అయినా చేర్పించండి !



# ధర్మసందేహాలకు సమాధానాలు

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326. సెల్: 9494872432.

**1.శివనిర్మాల్యవిషయం (జి.ఎస్.కె.మోహన్, విజయనగరం)**

అగ్రాహ్యం శివనిర్మాల్యం అని ధర్మశాస్త్రములో ఉన్నది. ఆ ధర్మశాస్త్రముల ప్రకారం శివనిర్మాల్యమును దేవతలలో ఉత్తరమున ఉన్న చండీశ్వరునికి, ఎదురుగా ఉండు నందికేశ్వరునికి ఇత్తురు. తర్వాత శివపూజారి జాతివారైన తంబళ్ల వారు ఆ నిర్మాల్యమును అనగా అన్నాది నైవేద్యములను పంచామృతాది తీర్థములనుకొని పోవుదురు. కాని మన గృహాలలో కూడా స్మార్తగృహస్థులు ప్రతిదినం పంచాయతన దేవతార్చన చేయవలెను. అందులో శివుడు కూడా ఉండును కదా, ఉన్నను ఆ శివునికి అర్పించిన అన్నాది నైవేద్యములు, పండ్లు, ఫలములు శివనిర్మాల్యము క్రిందికి రావు. ఎందుకనగా శివాలయములోవలె పంచాయతన పూజలో శివుడు ఒక్కడే ఉండదు. ఆదిత్యుడు (సూర్య), అంబికా(పార్వతి) గణనాథ, శ్రీమహావిష్ణువు అను ఇతర దేవతలు నలుగురు కూడా ఉందురు కనుక ఆ నైవేద్యాలు భుజించినచో దోషము లేదు.

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు..............................................................
పుట్టిన తేదీ.................................
పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం..................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం..............................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటిమ్రాయాలి)...........................
.......................................................................
.......................................................................

గమనిక:
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము



# శ్రీ అనతంపద్మనాభా టూర్స్ & ట్రావెల్స్ ఉత్తరభారత (కాశి,బదరి) యాత్ర

**తేదీ 1-5-2015 నుండి 27-5-2015 వరకు 5-6-2015 నుండి 31-6-2015 వరకు**

ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.

***యాత్రాస్థలములు:*** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాథ, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జీ రూ.17,700/-**

**సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.** కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. ***వ్యవస్థాపకులు:-*** డి.విజయేంద్ర చార్య, **ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, సెల్:09440702447, 9866305191**

***సూచన:*** నేపాల్(ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఎప్రిల్ 9 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జీ రూ.13,500/-


వ్యర్థ కాలయాపన పనికిరాదు. అసూయ, అహంకారం అనే భావాలను పూర్తిగా విడిచిపెట్టండి. అప్రతిహతమైన శక్తితో కార్యరంగోనికి దూకి సాహసవంతులుగా పనిచేయండి.

## వార్తలు



జ్యోతిని వెలిగించి ప్రారంభిస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి


### హైదరాబాద్‌లో ఆదిశంకరాచార్యుడు ఆదర్శపురుషుడు

వివేక్‌నగర్: సనాతన ధర్మాఇన్న కాపాడటానికి ఆదిగురువు శంకరాచార్య దేశమంతా కాలినడకన పర్యటించి తన బోధనల ద్వారా దేశంలో ధర్మర(ప్రనతిష్ట చేసిన మహనీయుడని **విశాఖ శ్రీశారదాపీఠాధిపతి శ్రీస్వరూపానంద సరస్వతి స్వామి** అన్నారు. జగద్గురువు ఆదిశంకరాచ్యా జయంతి సందర్భంగా ఆల్‌ఇండియా బ్రాహ్మణ పెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘసమాఖ్య, గ్రేటర్ హైదరాబాద్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఎప్రిల్ 23వ తేదీన సాయంత్రం త్యాగరాయ గానసభలో స్వామీజీ పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు. సంప్రదాయ పరిరక్షణకు కులమతాలకతీతంగా అందరూ కృషి చేయాలన్నారు. అన్ని కులాల సమాహారమే హిందూ మతమంటూ దేవాలయాల్లో 21 కులాల ప్రానిధ్యం ఉండేదని మన ప్రభుత్వాల నిర్వాకం వల్ల ఒక్క బ్రాహ్మణులే దేవాలయాల్లో మిగిలారన్నారు. ఆదిశంకరుల బాటలోనే పయనిస్తూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ మంత్రి పి.మాణిక్యాలరావు మాట్లాడుతూ సనాతన ధర్మానికి హాని జరిగే సమయంలో దైవం వివిధ రూపాల్లో అవతరించి సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తున్నారని ఆకోవలోనే ఆదిశంకరులు అవతారమని అన్నారు. **సభలో బీజేపి శాసన సభ్యులు డా॥ కె.లక్ష్మణ్, యన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, పత్రికా సంపాదకులు సి.ఎల్.రాజం, న్యాయవాది హెచ్.జె శ్రీనివాసరావు, ద్రోణంరాజు రవికుమార్, జి.మురళీప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 21 కులాలలకు చెందిన ప్రముఖుల్ని స్వామీజీ తదితరులు సత్కరించారు.**



### వేదం భారతదేశ జీవన నాదం

**ఒంగోలు:** మస్తిష్కాలే మహా గ్రంథాలయాలుగా మార్చుకుని వేలాది సంవత్సరాలుగా తరం నుంచి మరోతరానికి కేవలం మౌఖికంగా ప్రవహిస్తూ,ఇప్పటివరకు సజీవంగాఉన్న భారతదేశ వేద నాగరికతను చూసి ప్రపంచమే ఆశ్చర్యపోతోందని వక్తలు పేర్కొన్నారు. స్థానిక కేశవస్వామి పేట రాజ్యలక్ష్మీప్రసాద్ కళ్యాణమండపంలో జరుగుతున్న అష్టలక్ష్మీ యాగాల్లో భాగంగా జరిగిన **వేద సభ** ధార్మిక పరిమాళాలు వెదజల్లింది. అష్టలక్ష్మీపీఠ వ్యవస్థాపకులు పీతాంబరం రఘునాధాచార్యస్వామి సభాధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వేదం ప్రతిధ్వనించాలని, ఇందుకు దాతలు, ప్రభుత్వం వేద పాఠశాలల నిర్వహణకు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు. వేద పండితులు నేలభట్ల సదాశివశాస్త్రి ఆధ్వర్యంలో తెనాలికి చెందిన ఘనాపాఠీలు చతుర్వేద పఠనాలు గావించారు. నేలభట్ల మాట్లాడుతూ తాము రెండు దశాబ్దాలుగా వేద పాఠశాలను నిర్వహిస్తూ ఎందరో విద్యార్థులకు ఉచితంగా వేదవిద్యనందించి, వేదపఠనంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దడం సంతోష్షానికలిగిస్తోందన్నారు. ఇందులో భాగంగా హాజరైన వేదపండితులకు ఘన సత్కారాలు అందించారు. ప్రముఖ వేదాధ్యాయనపరులు ఘనాపాఠీ ఎం.మధుమురళీకృష్ణ, ఆయన ధర్మపత్ని శారదలకు వేదజ్యోతి పురస్కారం ఇచ్చి ఘనంగా సన్మానించారు. సామూహిక లక్ష్మీనారాయణ పూజలు, దీపోత్సవం జరిగాయి. తరువాతి రోజు ఉదయం ఆంజనేయస్వామివారికి లక్ష తమలపాకులతో విశేష అర్చన రాత్రి ఏడు గంటలకు సముద్రాల రామానుజం శిష్యబృందంచే ఆచార్య త్రయం నృత్యరూపకం ప్రదర్శన జరిగింది. అష్టలక్ష్మీ యాగాల్లో భాగంగా ఆ రోజు రాత్రి తాతా లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో జరిగిన దీపోత్సవం తేజోమయంగా విలసిల్లింది. తిమిన సంహారియైన దీప కిరణాలు, భక్తులకు దివ్య దర్శన జ్ఞాన ప్రసాదినిగా మారాయి. మహిళలు 11 ప్రమిదలు చొప్పున వెలిగించి లక్ష్మీదేవికి మంగళనీరాజం అందించారు. తిలకించేవారికి చూడముచ్చట గొలిపింది.







### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................

ఊరు:.........................................................

మీప్రశ్న:......................................................

..................................................................

..................................................................

..................................................................


పంపినవారి సంతకము.

లోపం ఉన్నదనే భావించడమే లోపాన్ని సృజిస్తున్నది. బలం, పరిపూర్ణతల గురించి భావించడమే లోపాన్ని సరిదద్దగలదు.

## సంగీత ప్రపంచానికి రారాజు.. త్యాగరాజస్వామి


అలరించిన సంకీర్తనలు

వార్తలు


కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

**కాకర్ల: మారుమూల గ్రామం నుంచి ప్రపంచానికి సంగీతాన్ని పరిచయం చేసిన వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి అని తితిదే శ్రీనివాస కల్యాణం ఇన్‌చార్జి పాండురంగయ్య అన్నారు. ఎప్రిల్ 24వ తేదీ కాకర్లలోని త్యాగరాజపీఠం మైదానంలో తితిదే ఆధ్వర్యంలో నిర్వహించిన త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.** త్యాగరాజస్వామి పేరు ప్రఖ్యాతలు దశదిశలా వ్యాపిస్తోందని విశ్రాంత **రిటైర్డ్ డీజీపీ కృష్ణారావు** అన్నారు. **త్యాగరాజ పీఠం ట్రస్టీ గన్నావెంకటస్వామి** మాట్లాడుతూ తితిదే జయంతి ఉత్సవం నిర్వహించడం అదృష్టమన్నారు. అనంతరం **వేదపండితులు శ్రీనివాస కల్యాణం నిర్వహించారు.** మధ్యాహ్నం వేద పండితులు త్యాగరాజస్వామి, సీతారాముల పంచ విగ్రహాలకు విశిష్ట పూజలు చేశారు. సంగీత విద్వాంసులు, గాయకులు సంకీర్తనలు ఆలపించారు. తితిదే ఓ ఎస్డీ రామచంద్రారెడ్డి, సీఈవో విజయకుమార్, శ్రీనివాస కల్యాణ మడప మేనేజ్‌మెంట్ ఇన్ చార్జి వెంకటేష్, శ్రీనివాస సంగీత కళాశాల బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



<u>శ్రీత్యాగరాజస్వామి పీఠం ఏర్పాటు:</u> **<u>ఛైర్మన్‌గా పి.వి.ఆర్.కె.ప్రసాద్</u>** (తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ కార్యనిర్వాహణాధికారి),సెల్:9440 896366, <u>వైస్‌ఛైర్మన్‌గా యం.వి.కృష్ణారావు</u>,(ఐ.పి.యస్ రిటైర్డ్),సెల్: 7893674448, సభ్యునిగా **జటప్రోలు సౌమిత్రి**,సెల్:984906 6868,**మేనేజింగ్ ట్రస్టీగా గన్నా వెంకటస్వామి**,సెల్: 949131 6632. ఈ పీఠం ప్రకాశంజిల్లా కాకర్లలో త్యాగరాజస్వామి పూర్వీకుల గ్రామంలో 4ఎకరాల60సెంట్ల భూమిని 2015 మార్చి 12వతేదీన తిరుమల తిరుపతి దేవస్థానానికి పీఠంవారు రిజిస్ట్రేషన్‌చేశారు. అందువలన ఈ ఏడాది నుండి త్యాగరాజస్వామి జయంతి,ఆరాధన ఉత్సవాలు ఇక్కడ జరుగనున్నాయి.ఈ గ్రామంలోని స్థలంలో రూ.2కోట్లరూపాయలతో ఐదువేలమంది పట్టే ఏ.సి.వేదికను,కళాకారులకు అవసరమైన రూములు,త్యాగరాజ విగ్రహంను ఏర్పాటు చేయను న్నారు.

## రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘానికి నూతన కార్యవర్గం

**హైదరాబాద్: ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ అనుబంధ సంఘమైన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశామని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య తెలిపారు.** ఉపాధ్యక్షులుగా భువనేశ్వరి ప్రసాద్, భోగాపురం వాయునందన శర్మ, బి.ఎన్.విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శులుగా టి.వి.శ్రీరామమూర్తి, అశోక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఈమని సూర్యనారాయణ, కోశాధికారిగా కామకోటి ప్రసాదరావు, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కామరాజుగడ్డ కుసుమకుమారి తదితరులు ఎన్నికయ్యారని ఆనంద్ సూర్య తెలిపారు.

## సమాఖ్య ఆధ్వర్యంలో సబ్రాహ్మణుల ఆధీనంలోని కళ్యాణమండపాన్ని దేవాదాయశాఖ స్వాధీనం చేసుకున్నందుకు నిరసనగా విజయవాడలో ధర్నా




**విజయవాడ: శ్రీభువనేశ్వరీపీఠ ఆధీనంలోని శ్రీసీతారామకళ్యాణమండపాన్ని దేవాదాయ** ధర్మాదాయశాఖ వారు స్వాధీనం చేసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య విజయవాడలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు జె.శ్రీకాంత్,ప్రధానకార్యదర్శి కె.సతీష్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శంకరాచార్య జయంతి వేడుకలు


వెంకటరమణను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

**ఏఎస్ఆర్‌నగర్:** ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకొని ఏఎస్ఆర్ కేంద్రం భవనంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శంకరాచార్యుల పాదుకలకు పూజలను ఎప్రిల్ 23వ తేదీ నిర్వహించారు. శృంగేరి నుంచి ప్రత్యేకంగా తీసుకుని వచ్చిన పాదుకలను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి కోదండ రామగాంధీరాజు హైమావతి దంపతులు వేద పండితుల వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి, రాధాకృష్ణ, వేగేశ్న రామరాజు తదితరులు పర్యవేక్షించారు. మావుళ్లమ్మ దేవస్థానం ఘనాపాటి యావని రామచంద్రసోమయాజులు మాట్లాడారు. రాగద్వేషాలకు అతీతంగా జీవించడమే జీవితానికి సార్థకత అని చాటి చెప్పడానికి జగత్తు అంతా శంకరాచార్యులు పర్యటించారన్నారు. ఎ.ఎ.ఎస్.ఆర్ సేవా సమితి అధ్యక్షుడు, గాదిరాజు సుబ్బరాజు, కార్యదర్శి కలిదిండి గోపాలకృష్ణంరాజు, డాక్టర్ అల్లూరి రామకృష్ణంరాజు, ఎస్ఎస్ఎస్‌రాజు, మంతెన రామలింగరాజు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీలో హవల్దార్ పోస్టులు:

**విద్యా,ఉద్యోగ సమాచారం**

ఇండియన్ ఆర్మీకి చెందిన ఆర్మీ ఎడ్యుకేషనల్ కార్ప్స్ సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో హవల్దార్ ఎడ్యుకేషన్ పోస్టుల భర్తీకి అర్మత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 334
**ఖాళీల వివరాలు:** 1.సైన్స్ విభాగం – 200,**2.**ఆర్ట్స్ విభాగం – 134
**విద్యార్హత:** సైన్స్, ఆర్ట్స్ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి,**దరఖాస్తు చివరి తేదీ:** 15.05.2015
**పూర్తివివరాలకు చూడవలసిన వెబ్‌సైట్:** www.indian.army.in

## ఎన్ఎండిసిలో అసిస్టెంట్ ట్రైనీ పోస్టులు:

నేషనల్ మినరల్ డెవలవప్‌మెంట్ కార్పోరేషన్ (ఎన్ఎండిసి) లిమిఎడ్‌లో మెయిన్ టెనెన్స్ అసిస్టెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 138.**ఖాళీల వివరాలు:** మెయిన్‌టెనెన్స్ అసిస్టెంట్ (మెకానికల్) ట్రైనీ – 114, మెయిన్‌టెనెన్స్ అసిస్టెంట్ (ఎలక్ట్రికల్) ట్రైనీ – 24,**వయోపరిమితి:** 12.05.2015 తేదీ నాటికి అభ్యర్థి గరిష్ట వయస్సు 30 సంవత్సరాలు దాటకూడదు.
**విద్యార్హత:** వెల్డర్/ఫిట్టర్/మిషినిస్ట్/టర్నర్/షీట్ మెకింగ్/మోటర్ మెకానిక్/డీజిల్ మెకానిక్ విభాగాల్లో ఐటిఐ పూర్తి చేసి ఉండాలి.
**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్ష ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది.
**దరకాస్తు రుసుము:** ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు మినహా ఇతరులు రూ॥50 దరఖాస్తు రుసుము చెల్లించాలి.
**దరఖాస్తు విధానం:** అభ్యర్థి వివరాలతో కూడి దరఖాస్తు ఫారాన్ని సంబంధిత చిరునామాకు పోస్ట్ ద్వారా పంపించాలి.
**దరఖాస్తు చివరి తేదీ:** 12.05.2015,**పూర్తి వివరాలకు:** www.nmdc.co.in

## కాశీగోమ్టీ సంయుత్ గ్రామీణ బ్యాంక్ రిక్రూట్‌మెంట్

కాశీ గోమ్టీ సంయుత్ గ్రామీణ బ్యాంక్‌లో ఆఫీసర్ స్కేల్ – 1,2,3 ఆఫీస్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 228
ఆఫీసర్ స్కేల్ 1, 2, 3 – 35, ఆఫీస్ అసిస్టెంట్ – 193, **విద్యార్హత:** సి.ఎ, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండి, ఐబిపీఎస్ – ఆర్ఆర్‌బి సిడబ్ల్యుఇ – 3 పరీక్షలో అర్హత సాధించి ఉండాలి.**దరఖాస్తు రుసుము:** ఎస్సీ, ఎస్టీ పిడబ్ల్యుడి – రూ.20/-, ఇతర అభ్యర్థులకు – రూ.100/-, **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చివరి తేదీ: 6.5.2015,
**పూర్తి వివరాలకు చూడవలసి వెబ్‌సైట్:** www.kgsgbank.co.in

## చెన్నైపెట్రోలియం కార్పోరేషన్ జూనియర్ ఇంజనీరింగ్ పోస్టులు:


చెన్నైలోని, చెన్నై పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్‌లో జూనియర్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి అర్హత ల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం ఖాళీలు: 104, **ఖాళీల వివరాలు:** మెకానికల్ – 26, కెమికల్ – 59, ఎలక్ట్రికల్ – 11, ఎన్‌స్ట్రుమెంటేషన్ – 2, ఆటోమొబైల్ – 6, విభాగాలు: మాన్యుఫాక్చరింగ్, మెయింటెన్స్/ పవర్ అండ్ యుటిలిటీస్,
**వయోపరిమితి:** గరిష్టంగా 28 సంవత్సరాలు, మించకూడదు.
**విద్యార్హత:** సంబంధిత విభాగాల్లో డిగ్రీ/ డిప్లమోతో పాటు అనుభవం కలిగి ఉండాలి
**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుంది.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.
**దరఖాస్తు చివరి తేదీ:** 11.05.2015,**పూర్తి వివరాలకు చూడవలసిన వెబ్‌సైట్:** www.cpcl.co.in

## ఏపి వైద్యవిధాన పరిషత్‌లో వివిధ పోస్టులు:

డైరక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు పోస్టుల భర్తీకి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుంది.
**మొత్తం ఖాళీలు:** 589ఖాళీల వివరాలు: 1.అసిస్టెంట్ ప్రొఫెసర్లు – 327,2.సివిల్ అసిస్టెంట్ సర్జన్లు (స్పెషలిస్టులు) – 242
**విదార్హత:** అసిస్టెంట్ ప్రొఫెసర్లు: సంబంధిత విభాగాల్లో ఎండి/ ఎంఎస్ డీఎం ఎంసిహెచ్/డీఎన్‌బీ పూర్తి చేసి ఉండాలి. లేదా ఎంబీబీఎస్, ఎం.ఎస్‌సితో పాటు పీహెచ్‌డీ చేసి ఉండాలి.
**సివిల్ అసిస్టెంట్ సర్జన్లు:** సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లమో ఉత్తీర్ణులై ఉండాలి.
**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.
**దరఖాస్తు చివరి తేదీ:** 29.04.2015,**పరీక్ష తేదీ:** 10.5.2015,**పూర్తి వివరాలకు చూడవలసి వెబ్‌సైట్:** www.dme.ap.r.ic.in.

# గౌతమ మహర్షి కథ

వివిధ పురాణాలలలోని కథ.




## చిన్నారుల పేజి



ఒకసారి సృష్టికర్త అయిన చతుర్ముఖుడు సరస్వతీ దేవిని మెప్పించటానికి అహల్యను సృష్టించాడు. **"న హల్యతి ఇతి అహల్య" అంటే ఎందులోను అణుకొలు లేనిది సాటిలేనిది అని అర్థము.** బ్రహ్మదేవుడు ఆ అపూర్వ గుణవతి సౌందర్యవతికి వరుడెవ్వడని యోచించి తీవ్ర బ్రహ్మచర్య నిష్ఠ నిగ్రహం ఉన్న సంయమీంద్రుడే ఆమె భర్తగలడని నిశ్చయించినాడు. గౌతమ మహర్షి అట్టి ధీరుడని కనుగొని అతనిని పరీక్షించుటకై **"నాయనా! ఈ అతిలోక సుందర నా పుత్రిక అహల్య. ఈమెను నీ ఆశ్రమములో వదలి వెళుతున్నాను. జాగ్రత్తగా చూసుకో. మళ్ళీ వచ్చి ఆమెను తీసుకువెళతాను"** ఆ పరమేష్టికి ప్రీతి చేయుట కంటే అధికమేమన్నది అని తలచి గౌతముడు బ్రహ్మదేవుని ఆజ్ఞను శిరసావహించాడు. ఎంతో కాలము గడిచిపోయింది. అయినా ఎన్నడూ సంయమీంద్రుడైన ఆ గౌతముడు అహల్యను చూసి చలించలేదు. పరమశివభక్తుడైన ఆ గౌతముడు పంకజాసనుని పరీక్షలో నెగ్గాడు. గౌతముని నిగ్రహాన్ని మెచ్చుకొని అహల్యను అతనికి అర్ధాంగిగా అనుగ్రహించాడు బ్రహ్మదేవుడు.

మహర్షులు తపస్సుకై అనేక ప్రాంతాలు సంచరిస్తూ కొన్ని చోట్ల నివసించి తమ తపశ్శక్తి ద్వారా ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం పునీతం చేసి మరొక ప్రాంతానికి వెళుతుంటారు. అలా ఒకసారి గౌతమ అహల్య దంపతులు త్ర్యంబకేశ్వరుని సన్నిధి వద్దనున్న బ్రహ్మగిరిపై ఆశ్రమం నిర్మించుకొని అక్కడ ఉండసాగినారు.

గౌతముడు వ్యవసాయ భూజల శాస్త్రాలలో నిపుణుడు. భారతీయుల వేదవిజ్ఞానం భౌతికమైన విజ్ఞానమే కాక దానికి ఆధారమైన ఆధ్యాత్మిక దైనిక విజ్ఞానాన్ని కూడా అందిస్తుంది. గౌతముడు భౌతిక విజ్ఞానముతో సాధించలేని పనులను దైవిక శక్తి ద్వారా సాధించి ఎన్నో ప్రాంతాలను సస్యశ్యామలం చేశాడు. ప్రకృతిని క్షోభించకుండా వివిధ రకాలుగా కాలువలు జలశయాలు నిర్మించి ఎందరినో ఆదుకున్నాడు. ఇలా ఉండగా ఒకసారి ఆయన ఉన్న ప్రాంతంలో క్షామము వచ్చింది. యోగీశ్వరులు తప్ప మిగిలినవారంతా ప్రాణాలు కాపాడుకోవటానికి తలా ఒకవైపు వెళ్ళిపోయారు. దయాళువైన గౌతముడు ప్రజల పశుపక్ష్యాదుల బాధలు చూడలేకపోయాడు. అనివార్యమైన ప్రారబ్ధాన్ని కూడా మార్చగలిగే శక్తి తపస్సుకున్నదని తెలిసిన గౌతముడు ఆరు నెలలు వరుణదేవునికై తీవ్రతపస్సు చేసినాడు. గౌతముడి పరోపకారబుద్ధికి మెచ్చి వచ్చిన వరుణుడిని గౌతముడు వర్షాని ప్రసాదించమని కోరినాడు. అప్పుడు ఆ వరుణుడు **"ఓ మునీంద్ర! కాలధర్మమును అతిక్రమించి వర్షించలేని కదా! మహాకాలుడైన ఆ పరమేశ్వరుని ఆజ్ఞానుబద్ధులము మేము. జీవుల పాపపుణ్యాలను అనుసంధానము చేసి ఆ మహేశ్వరుడు మా ద్వారా ప్రకృతిని శాసిస్తాడు. ఇప్పు డు కొంతకాలము క్షోఆమము తప్పదు"** అని అన్నాడు, ప్రాణాలను రక్షించాలని దృఢ సంకల్పంతో ఉన్న గౌతముడు అక్షయజలం కోరాడు. వరుణుడు అక్షయ జలాన్ని అనుగ్రహించాడు. ఇలా తన తపశ్శక్తి ద్వారా గౌతముడు ప్రాణికోటికి ప్రాణదానం చేశాడు,

అహల్య గౌతమ దంపతులు నిరంతర అతిథిసేవా పరాయణులు, గౌతముడు తన వ్యవసాయ శాస్త్ర విజ్ఞానముతో శిష్యుల సహాయముతో వరి కాయగూరలు మొదలైన పటలు పండించేవారు. పరమసాధ్వి పతివ్రత అయిన అహల్య ఆ పంటల నుండి వచ్చిన వాటిని వండి అతిథులకు, ఆర్తులకు పెట్టేది. అపర అన్నపూర్ణ వలె విరాజిల్లేది ఆ అహల్య.

ఇలా ఉండగా గౌతమ అహల్యల అద్వితీయ అతిథిసేవ వారి ధర్మ నిరతి చూసి ఈర్ష చెందారు కొందరు మునులు! ఆహా! ఈర్ష్య అతి దారుణమైనది. అది మహామేధావులైన మునులను సైతం విడువదు. **"ఈ జలం తాము తెచ్చిందేననే అహంకారంతో విర్రవీగుతున్నారు అహల్యాగౌతములు"** అంటూ కువ్యాఖ్యానాలు చేసినారు. ఈర్ష్య, మత్సరముగా మారి చివరికి వాళ్ళు గౌతముని అక్కడ నుండి వెళ్ళగొట్టాలని నిశ్చయించుకున్నారు. అన్నం పెట్టిన గౌతమునికి కృతజ్ఞత చూపక పోవటమేకాక అతనికి కీడు చేయాలని అనుకున్నారు. మత్సరముతో బాధపడుతున్నవాడు ఎంత పాపకార్యము చేయటానికైనా వెనుకాడడు కదా!

గౌతముడు తపస్సును లోకహితార్థము ఉపయోగించితే ఈ మునులు మత్సరముతో అతనికి హానిచేయటానికి ఉపయోగించారు. పవిత్రమైన మంత్రములను లౌకిక స్వార్థ ప్రయోజనాలకై వాడకూడదని తెలసికూడా ఆ మునులు గౌతమునికి కీడు చేయాలనే ఉద్దేశ్యముతో మహాగణపతిని మంత్రబద్ధముగా ఉపాసనచేశారు. ప్రత్యక్షమైన విఘ్నేశ్వరునితో తమ కోరిక చెప్పారు. ఆ వినాయకుడు ఆశ్చర్యపడి **"ఔరా! ఏమి చిత్రము! ప్రాణదాతకి ప్రత్యుపకారం చేయకపోగా అతనికి అపకారం చేస్తున్నారే! ఇట్టి కృతఘ్నులు పాపానికి నిష్కృతి ఉండదు"** అని తలచి, **"నాయనలారా! అపకారికి ఉపకారము చేయమని మన శాస్త్రాలు ఘోషిస్తుంటే మీరు కనీసము కృతజ్ఞతా ధర్మాన్ని కూడా పాటించుట లేదెందులకు? ఈ ప్రయత్నం మానడి. కృతఘ్నతకు మించిన పాపం లేదు"** అని హితవు చెప్పాడు. **"స్వామీ! నీవు నిజంగా మంత్రబద్ధుడవే అయితే మా కోరిక తీర్చు"** అని సమాధానం చెప్పారు ఆ మునులు, **"ఎవరి కర్మకు వారే బాధ్యులు. అటునే అగుగాక"** అని అంతర్ధానమయ్యాడు మహాగణపతి.

గణేశుడు ఒక మాయధేనువును సృష్టించినాడు. అది గౌతముడి పొలాన్ని పాడుచేయసాగినది. పవిత్రమైన గోమాతను ఎన్నడు అదిలించరాదని తెలసిన గౌతముడు ఆ మాయాధేనువును పక్కకి పంపాలని గడ్డి పరకలు తీసుకుని గోవుపై వేశాడు. దానికే అది మృతిచెందినది. గౌతముడు దు:ఖిస్తూ **"పరమేశ్వరా! నేనేమి అపరాధము చేసినాను? గడ్డిపరకలు తగిలి గోవు మృతి చెందుటేమి? నన్ను ఈ ఘోరమై గోహత్యాపాతకము నుండిరక్షించు స్వామి!"** అని ఆక్రోశించాడు. ఇలా బాధపడుతున్న గౌతముని చూసి ఆ మునులు **"గోహత్య వంటి మహాపాతకము చేసిన మీరు పవిత్రమైన ఈ ఆశ్రమములో ఉండకూడదు. తక్షణం వెళ్ళిపోండి"** అని తూలనాడి రాళ్ళు విసిరి వెళ్ళగొట్టారు.

మహాపాపము చేశానే అనే దు:ఖంతో గౌతముడు అహల్య ఆ ప్రాంతం విడిచి వెళ్ళిపోయారు. సకల ధర్మసూక్ష్మాలు తెలిసిన ఆ గౌతమ మహర్షి ప్రాయశ్చి విధానము తెలిసికూడా పండితమండలిచే ఆమోదముద్ర వేయించుకోవాలనే ఉద్దేశ్యముతో క్రోశదూరం వెళ్ళినా తిరిగి వచ్చి తనకు అపకారం చేసిన మునులకు నమస్కరించి **"అయ్యా! నా పాపానికి ప్రాయశ్చిత్తం ఉపదేశించండి"** అని ప్రార్థించాడు! **"గౌతమా! చేసిన తప్పు చెప్పుకుంటూ పృథ్వికి ముమ్మార్లు ప్రదక్షిణము చేసి ఇక్కడ వసవ్రతము చేయాలి. లేదా ఈ బ్రహ్మగిరికి నూటొక్కమార్లు ప్రదక్షిణములు చేసి కోటి పార్థివలింగారాధన చేసి గంగాస్నానము చేయాలి"** అని ప్రాయశ్చిత్త మార్గాన్ని బోధించారు. గౌతమ మహర్షి అటులనే చేశాడు. అప్పుడు పరమశివుడు సంతోషించి

**"నాయనా! గౌతమా! నీవు ధన్యుడవు. ఆజన్మ శుద్ధుడవైన నీకు పాపము లేదు. ఇదంతా ఆ మునుల కుతంత్రము. ఈ కృతఘ్నులకు ప్రాయశ్చిత్తము లేదు. వీరు భ్రష్టులై వేదమార్గాన్ని వదిలి నాకు దూరమవుతారు. వీరి వంశములోని వారంతా పతితులవుతారు. వత్సా! ఏదైనా వరం కోరుకో. ప్రసాదిస్తాను"** అని అన్నాడు. కరుణామయుడైన గౌతముడు **"స్వామీ! ఈ మునివరులు నాకు ఉపకారమే చేసినారు. వీరివల్లనే కదా నేడు నాకు నీ దర్శన మహద్భాగ్యము కలిగినదీ!"** అని అన్నాడు. పరమశివుడు గౌతముని క్షమాగుణము చూసి సంతోషించాడు. **"స్వామీ! లోకకల్యాణార్థము గంగను ప్రసాదించు"** అని కోరాడు గౌతముడు. పరమశివుని సంకల్ప మాత్రాన ప్రత్యక్షమైన గంగాభవానిని స్తుతించి గౌతముడు **"భాగీరథివై ఉత్తర భారతమును అనుగ్రహించినట్టే గోదావరివై దక్షిణ భారతాన్ని ఆంధ్రభూమిని పునీతం చేయి తల్లీ!"** అని ప్రార్థించాడు. గంగాదేవి కోరికపై స్వామి త్ర్యంబకేశ్వర జ్యోతిర్లింగ రూపుడై గోదావరి నది జన్మస్థానములో అవతరించాడు. గౌతమ మహర్షి పేరున ఆ నదీ గౌతమీనదిగా ప్రసిద్ధికెక్కింది.

**మనిషిలో దైవత్వం దాగివుంది. అతడు దాన్ని వెలికితీసి, తన ప్రవర్తనలో వ్యక్తపరచడం సాధ్యమే. అదే మానవజీవిత లక్ష్యం.**



# మే నెల రాశిఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



కుటుంబంలో ప్రతీపనీ స్వయంగా చేయవలసి వస్తుంది. దీని ద్వారా ఒత్తిడి, చికాకు ఉంటాయి. ఏదో తెలియని నిర్లిప్తత ఉంటుంది. అయితే మొత్తం మీద పనులు సానుకూలం చేయుటతో తెలివి ప్రదర్శిస్తారు. మితభాషణ, ఓర్పు అవసరం. ఉద్యోగ విధినిర్వహణ శ్రమయుక్తమే. వ్యాపారంలో పెట్టుబడులకు యిబ్బంది. ఖర్చులు అదుపు చేయలేరు. ఋణము యిచ్చిన వారు ఒత్తిడి చేస్తారు. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగా తగ్గుతుంది. అయితే తెలివిగా డబ్బుల విషయం నడుపుతారు. ఆరోగ్యం విషయంలో అజీర్ణ విషయంగా సమస్యలు వస్తాయి. విద్యార్థులకు కాలము అనుకూలం కాదు.

**వృషభం:**




భార్య పిల్లలు ఒక్కొసారి సహకారంగాను, కొన్నిసార్లు ప్రతికూలంగాను సంచరిస్తారు. మతిమరుపు పెరుగుతుంది. రోజూ వారి కార్యములు అస్తవ్యస్తంగా చేస్తుంటారు. ఎక్కడికైనా ప్రయాణం చేయాలి అనే కోరిక బాగా ఉంటుంది. ప్రయత్న కార్యములు కొన్నిసార్లు లాభదాయకంగానూ ఉంటాయి. మంచి, మంచి ఆలోచనలు చేస్తారు. అమలులో చికాకులు తప్పవు. ఉద్యోగ విధి నిర్వహణ శ్రమయుక్తము. ఆర్థిక విషయములయందు బహు జాగ్రత్త అవసరం ఆదాయం, వ్యయం, ఋణం ఒక పద్ధతిగా సాగవు. ఆరోగ్యం విషయంలో నరాలు యిబ్బంది. జ్వరబాధలు ఎక్కువ అవుతాయి. విద్యార్థులకు కాలం అనుకూలమే.

**మిధునం:**



స్థానచలన ప్రయత్నాలు 15 వరకు అనుకూలము. ఉద్యోగంలో వృద్ధి లక్షణాలు గోచరిస్తున్నాయి. కుటుంబ విషయాల యందు చాలా సౌఖ్యంగా ఉంటారు. షేర్ వ్యాపారులకు కాలము అనుకూలము. రోజువారీ కార్యక్రమములు 15వ తేదీ తరువాత సరిగా సాగవు. ప్రతి పనిలోను శ్రమ అధికము కాని కార్యం జయమగును. దేశాంతర వాసము చేయాలనే కోరిక పెరుగుతుంది. బంధుద్వేషము అధికము అవుతుంది. ఆర్థిక విషయముల యందు వ్యయలాభము, ఖర్చులు నియంత్రణ, ఋణములు సమర్థంగా నడపుట జరుగును. ఆరోగ్య విషయంలో నేత్ర బాధలు ఉన్నవారు యిబ్బందిపడతారు. విద్యార్థులకు కాలము అనుకూలము.

**కర్కాటకం:**



బహు జాగ్రత్తగా వుంటే లాభాలు అధికంగా పొంద గలిగిన కాలము. ఎవరినీ నమ్మకూడని కాలము. పనిముట్లు, వాహనములు వాడకంలో చికాకులు రాగలవు. మీకు అంతటా లాభాలు వస్తున్నా చౌర్యం మీ వెంట తప్పక ఉంటుంది. కోర్టు వ్యవహారములు సెటిల్‌మెంట్ ధోరణిలో లాభం యిస్తాయి. శుభకార్యపుణ్యకార్య విషయాల మీద చర్చలు సాగుతాయి. వుద్యోగ విషయంలో అనుకూలము, వ్యాపారులకు శుభఫలితాలు అందుతాయి. ఆర్థిక విషయములయందు ఆదాయం కంటే ఖర్చులు అధికము. ఋణ ప్రతిబంధకములు ఏమీ ఉండవు. ఆరోగ్య విషయంలో శ్రద్ధగా ఉండి రక్షణ పొందుతారు. విద్యార్థులకు కాలము అనుకూలము.

**సింహం :**



షేర్ వ్యాపారులు బాగా లబ్ది పొందే కాలము. 15వ తేదీ వరకు చిన్న చిన్న కలహములు, వచ్చినా! అన్నీ తెలివిగా సరిచేస్తారు. కొన్ని సందర్భాలలో అపవాదులు వస్తాయి. తెలివిగా సరిచేస్తారు. భోజనం అసౌకర్యం ఈ నెల అధికము. ఉద్యోగ విషయంగా లాభం ఉంటుంది. వ్యాపారం సానుకూలం అవుతుంది. అంతటా విజయమే వరిస్తుంది. కీర్తి బాగా పరీక్ష పెడుతుంది. ఉద్యోగ రీత్యా తిరుగుడు అధికంగా ఉంటుంది. ఆర్థిక విషయములయందు ఆదాయము, వ్యయము, ఋణ విషయము ఈ నెల సంతృప్తిగా ఉంటాయి. అంతేకాక ఆరోగ్య విషయంలో బహు జాగ్రత్తగా ఉండి రక్షణాత్మక ధోరణితో ముందుకు వెడతారు. విద్యార్థులకు కాలము అనుకూలం


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



మిశ్రమ ఫలితాలతో కాలం నడుచును. ముఖ్యంగా ఎవరినీ నమ్మి ఏ పనీ చేయరాదు. తెలియక చేసిన పనులు కొన్ని మిమ్మల్ని యిబ్బంది పెడతాయి. షేర్ ఫైనాన్స్ వ్యాపారులు బహు జాగ్రత్తగా ఉండాలి. కొంత సోమరితనం కూడా పెరుగుతుంది. క్రమబద్ధంగా ఏ పనీ చేయరు. మీ యొక్క ఉద్యోగ విషయంలో వ్యాపార విషయంలో మరియు కుటుంబ విషయంలో ఎవరి ప్రమేయం, సహకారం వద్దు. కలహం వస్తుంది. ఆర్థిక విషయముల యందు ఆదాయం బాగున్నా ఖర్చులు అధికమే. మానసికంగా ఒత్తిడి ఉండును. ఆరోగ్య విషయంలో పెద్ద స్థాయి యిబ్బందులు వుండవు. విద్యార్థులకు కాలము అనుకూలంగా లేదు.

**తుల :**



రవి కుజుల యొక్క సంచారం సరిగా లేకపోవడం దృష్ట్యా అన్ని విషయాలలోను బహు జాగ్రత్తలు తీసుకోవాలి. శుక్ర, గురు సంచారం బాగా ఉన్న కారణంగా కుటుంబ విషయాల యందు మంచి ఫలితాలు అందును. అయితే మీ వాగ్ధోరణిని నియంత్రించుకోవాలి. బంధువుల రాకపోకలు అధికం అవుతాయి. తరువాత దేశాంతర వాసం చేయవలెననే కోరిక పెరుగుతుంది.కులాభారమునకు సంబంధించిన కార్యములు ఎక్కువగా చేస్తారు. ఆర్థిక విషయాలయందు ఖర్చులు పెద్దస్థాయిలో వచ్చినా ఆదాయం మాత్రం అనుకూలంగా వుంటుంది. ఋణానుకులం లేదు. ఆరోగ్య విషయాలలో బహు జాగ్రత్తలు పడాలి.రవి,కుజ గ్రహములకు శాంతి అవసరము. విద్యార్థులకు అనుకూలము.

**వృశ్చికం:**



ఒక విచిత్రమయిన కాలము. ప్రతిపనీ అకాలంలో పూర్తి అవుతుంది. ధైర్యయుక్తమయిన బుద్ధిని అన్నివిషయాలలో ప్రదర్శిస్తారు. అన్నవస్త్రాలు సకాలంలో అందని స్థితి ఏర్పడుతుంది. భార్యాపుత్రుల ద్వారా కుటుంబ విషయాలయందు కలహములు తప్పవు. మీ యింటి యజమాని లేదా షాపు యజమానితో కలహాలు రాగలవు. బహుజాగ్రత్తగా ఉండండి. తెలివి ఓర్పు చాలా అవసరం. ఆర్థిక విషయాలయందు 15వ తేదీ తరువాత ఒత్తిడి అధికం అవుతుంది. ఋణావమానంకు దూరంకండి. ఆరోగ్య విషయాలలో గర్భసంబంధమయిన ఆరోగ్య సమస్యలు వున్నవారు జాగ్రత్తపడాలి. విద్యార్థులకు గురుశుక్ర బలం బాగుంది.

**ధనుస్సు :**



కొన్ని సందర్భాలలో భయం ఉన్నా ఎక్కవగా తెలివిగా ప్రవర్తించి అన్ని పరిస్థితులల్లో సానుకూలం చేసుకుంటారు. 15వ తేదీ నుండి రవికుజుల పూర్తి అనుకూలం వలన చాలా మొండి ధైర్యం పెరుగుతుంది. వస్త్ర ధాన్య లాభం చేకూరుతుంది. ప్రమోషన్‌లకు ఉన్న అడ్డంకులు ఈ నెల గట్టిగా ప్రయత్నిస్తే తొలగిపోతాయి. విద్యా విజ్ఞాన వినోద కార్యక్రమాల మీద దృష్టి సారించండి. ఋణముల అవసరానికి తగినవి కూడా అందవు. ఆర్థిక విషయాలయందు ఆదాయం వ్యయం రెండూ మిమ్మల్ని యిబ్బంది పెడతాయి. చికాకు తప్పదు. ఆరోగ్య విసయంలో పెద్దగా చెప్పుకోదగిన యిబ్బందులు ఉం డవుజ విద్యార్థులకు కాలము అనుకూలమే.

**మకరం :**



ప్రతిపనీ సమయపాలనతో కూడి ఉండదు. కుటుంబ విషయాలలో చికాకులు వుంటాయి. భార్యాపుత్ర కలహమునిత్యము ఉంటుంది. ప్రయాణ సమస్యలు రాగలవు. మీ యొక్క ఉద్యోగ విషయంలో ప్రతి పనీ స్వయంగా చేసుకోవడం అవసరం వ్యాపార విషయాలలో కాలం అనుకూలం కాదనే చెప్పాలి. బహుఓరుక్పి నేర్పు ప్రదర్శించి కాలక్షేపం చేయవలసిన కాలము. ఎవరినీ నమ్మవద్దు ఆర్థిక విషయాలయందు ఆదాయం బహు తక్కువగాను ఖర్చు ఎక్కువగాను ఉంటుంది. ఆరోగ్య విషయంలో కూడా జాగ్రత్తగా ఉండవలసిన కాలమే విద్యార్థులకు శ్రమ ఎక్కవ ఫలితం తక్కువ.

**కుంభం :**



చాలా వరకు మంచి కాలము అనే చెప్పాలి. 15వ తేదీ నుండి ఒత్తిడి పెరుగుతుంది. వర్కర్స్ బాగా సహకరిస్తారు. అయువలన ఉద్యోగ వ్యాపార కుటుంబ విషయాల యందు చాలా మంచి ఫలితాలు వస్తుంటాయి.అకాలంలో అయిన దృష్టాన్న భోజన ప్రాప్తి. కుటుంబంలోని పెద్దలకు ఆరోగ్యం చేకూరుతుంది అనే వార్త వింటారు. అయితే బంధు కలహం వారి నుండి చికాకులు తప్పవు. 15వ తేదీ నుండి కార్యనష్టం తప్పదు. ఆర్తిక విషయములయందు మీ యొక్క ఆదాయం తగ్గినా ఖర్చులు నియంత్రించడంతో సక్సెస్ అవుతారు. ఆరోగ్య విషయంలో అంతా అనుకూలమే అని చెప్పాలి. విద్యార్థులకు సాధారణస్థాయి ఫలితాలు ఉంటాయి.

**మీనం :**



గురుశుక్ర బలం బాగుంది కదా! అంతా శుభప్రదంగా నడుపుతారు. మీకు తెలివి ధైర్యం రెండూ అనుకూలముగానే సాగుతాయి. కుటుంబ విషయాలయందు చాలా మంచి ఫలితాలు ఉంటాయి. ఉద్యోగ వ్యాపార విషయముల యందు మంచి ఫలితాలు అందుకుంటారు. అందరూ మీకు సహకరిస్తారు. అలాగే మీరు అందరికీ సహకారం చేసి మంచి ఫలితాలు అందుకుంటారు. గౌరవ మర్యాదలు బాగుంటాయి. ఆర్థిక విషయములయందు మీ యొక్క ఆదాయం, వ్యయం, ఋణం అంతా మీ ఆధీనంలో నడుచును. ఆరోగ్య విషయములలో యిబ్బందులు రావు. విద్యార్థులకు మంచి ఫలితాలు అందుతాయి.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు:

**1.**ఆ.ని., ఆత్రేయస, పులిపాక అజయ్‌బాబు, పుతే:27-12-1978, సమయం: 11.00, సందిపాడి నక్షత్రం:అనూరాధ, ఎత్తు:6.0, విద్య:ఎంబిఎ, ఉద్యోగం: ఎన్ఎస్ఎల్ హెచ్ఆర్, కావి:డిగ్రీపైన, కేవలం బ్రాహ్మణులు-ఆరువేల నియోగులు, **కాంటాక్టు:**పులిపాక వెంకటరావు, టి-1, విశ్వతేజ అపార్ట్‌మెంట్స్, అరండల్‌పేట, 9/2, గుంటూర్, సెల్: 8790962835.

**2.** వై.తె., ఆత్రేయస, రాయప్రోలు వేంకట రాఘవ సత్యకుమార్, పుతే:7-12-1983, సమయం:ఉదయం 3.10 నిముషములు, నక్షత్రం:జ్యేష్ఠ ప్రథమ చరణం, ఎత్తు:5.9, రంగు:తెలుపు, విద్య:యం.సి.ఎ, ఉద్యోగం సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టెక్ మహేంద్ర, హైదరాబాద్, కావి:అదేశాఖ, జాతంక కావాలి, బిటెక్/ఎంసిఎ, చవి ఉండాలి, లేదా కె.ఎస్.భాస్కర్, సెల్:9393862528, **కాంటాక్టు:**తండ్రి:ఆర్&.వి.రాజారావు, డోర్‌నెం.26-39-7/9, అన్నమాఆర్య వీధి, ఎటి అగ్రహారం, 4వ వీధి, గుంటూర్, ఫోన్:0863-2240153, సెల్:9393862528, 9491673461. (3-1)

## వధువులు

**1.**ఆ.ని., శ్రీవత్సస, ఎం.వైష్ణవి, పుతే: 19-11-1994, సమయం:రాత్రి 7.50, నక్షత్రం:రోహిణి, విద్య:బి,టెక్ 4వ సంవత్సరాం, టెక్ మహేంద్రకు సెలక్ట్ అయ్యారు, **కాంటాక్టు:**ఎం.వి.నాగేంద్రరావు, బ్రాంచ్‌మేనేజర్, ఎస్‌బిఐ, వేంపల్లి, కడప జిల్లా.




**2.**మధ్వాస్, విశ్వామిత్ర, కరణం హరి ప్రియ, పుతే:13-10-1991, సమయం: రాత్రి 08.05, నక్షత్రం:మూల 1వ పాదం, ఎత్తు:5.6, విద్య:బి.ఎస్సీ, బి.ఇడి., కావి:గవర్నమెంట్ ఉద్యోగి, సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్**కాంటాక్టు:** జెఖ.బాబుకృష్ణప్రసాద్, హౌస్‌నెం.5-571, హనుమాన్ నగర్, ఆధోని, కర్నూలు జిల్లా, సెల్:98851 13876, 9966599425.

**3.**ప్ర.శా.ని (డైవర్సీ) కాశ్యపస, అనంతవరం ఉమాదేవి, పుతే:5-7-1982, నక్షత్రం:పూర్వాసాఢ, ఎత్తు:5.3, రంగు:తెలుపు, విద్య: ఎంసిఎ, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్, బెంగుళూరు, కావి:శాఖాబేధం లేదు, ఆంధ్రావారికి ప్రాధాన్యత, మంచి కుటుంబము, మంచి ఆదాయము కలిగి ఉండాలి, ద్వితీయ ఇవాహం అయినా ఫరవాలేదు, **కాంటాక్టు:**ఎ.అన్నపూర్ణ, 11-26-2, రామిరెడ్డి పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, నరసరావుపేట, సెల్:9642963814, 9989960869.



**4.**వై.వె., హరితస తాడేపల్లి హిమబింధు, పుతే:17-1-1995, సమయం:ఉదయం 7.30, విజయవాడ, నక్షత్రం:పుష్యమి 1వ పాదం, ఎత్తు:5.2, విద్య:బి.ఎస్సీ, కంప్యూటర్‌సైన్స్, కావి:ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగం, (జీతం కనీసం 25వేలు పైన ఉండాలి) **కాంటాక్టు:**టి.అశోక్‌కుమార్, ఈనాడు రిపోర్టర్, అవనిగడ్డ-521121, కృష్ణాజిల్లా, సెల్:9199972130, 8008574679.



### వేద పాఠశాల నోటిఫికేషన్స్

**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, విజయవాడ**

**ప్రవేశ ప్రకటన**

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ వారి స్మార్త, వేద పాఠశాల, పొరంకి నందు బోధింపబడు ఈ క్రింది కోర్సులలో ప్రవేశం కొరకు వైదిక సంప్రదాయ పద్ధతి ప్రకారం ఉపనయనమైన, నిర్దిష్ట వయస్సు, విద్యార్హతలు గల బాలుర నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి. క్రింది నమూనాలో పూర్తిచేసిన ధరఖాస్తులను, పుట్టిన తేది, విద్యార్హతలు రుజువు చేసే ధృవ పత్రం నకళ్లను, స్వంత చిరునామా గల పోస్టు కార్డును జతపరచి కార్యనిర్వహణాధికారి, (వేద, స్మార్త పాఠశాల విభాగం), శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ అను చిరునామాకు తేది. 5-05-2015 లోపుగా చేరునట్లు పంపవలెను. సంప్రదాయ పద్ధతిలో శిక్షణ ఇవ్వబడి ఈ కోర్సుల అధ్యయన కాలంలో భోజన, వసతి మొదలగు సౌకర్యములు ఉచితముగా కల్పించబడతాయి. ఒకొక్క వేద విద్యార్థికి మూడు లక్షల రూపాయల డిపాజిట్టు చేసి వారు తమ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన పిదప పారితోషికముగా వారి కోసం వేసిన డిపాజిట్టు మరియు దానికి బ్యాంకు నుండి లభించు వడ్డీ రెంటిని కలిపి మొత్తమును విద్యార్థికి చెల్లించబడుతుంది. అభ్యర్థులు వ్రాత/మౌఖిక పరీక్షలకు హాజరు అయి చేరు వారికి సాధారణ రవాణా ఛార్జీలు దేవస్థానం వారు చెల్లించెదరు. ప్రవేశం విషయంలో యాజమాన్యం వారిదే అంతిమ నిర్ణయము.

| సీ.నెం. | విభాగముల వివరములు | కాలపరిమితి | అర్హత |
|---|---|---|---|
| 1. | ఋగ్వేదము - శాకల శాఖ<br>కృష్ణయజుర్వేదము - తైత్తిరీయ శాఖ | 12సం.లు | ది.1-7-2003<br>ది.30-6-2005 మధ్య జన్మించి ఉండాలి.<br>5వ తరగతి విద్యార్హతలు కలిగి ఉండాలి. |
| 2. | కృష్ణయజుర్వేద (ఆపస్తంబ) స్మార్తము | 8 సం.లు | ది.01-07-2001.<br>ది.30-06-2003 మధ్య జన్మించి ఉండాలి.<br>7వ తరగతి విద్యార్హతలు కలిగి ఉండాలి. |

**దరఖాస్తు నమూనా**

(1) అభ్యర్థిపేరు (2) పుట్టిన తేది (3) తండ్రి పేరు (4) తండ్రి వృత్తి (5) పూర్తి చిరునామా (6) సంప్రదాయాను సారము ఉపనయనము జరిగినదా (7) వివరములు (ఎ) కులము, (బి) గోత్రము, (సి) ఋషి ప్రవరలు, (డి) సూత్రము (8) విద్యార్హతలు (9) చేరదలచిన విభాగము (వివరములతో) (10) సంప్రదాయ విద్యల పూర్వ పరిచయము (11) కేటాయించిన ఏ ఇతర విభాగము లోనైనా చేరుటకు అంగీకరించెదరా (12) అభ్యర్థి సంతకము (13) తండ్రి/సంరక్షకుని సంతకము

**సం/- సిహెచ్. నరసింగరావు**

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

**తిరుమల తిరుపతి దేవస్థానములు**

**శ్రీ వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరి, తిరుమల.**

**ప్రవేశ ప్రకటన**

శ్రీ వేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరి, తిరుమలయందు బోధింపబడు ఈ క్రింది కోర్సులలో ప్రవేశం కొరకు వైదిక సంప్రదాయ పద్ధతి ప్రకారం ఉపనయనమైన, నిర్దిష్ట వయస్సు, విద్యార్హతలుగల బాలురనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. క్రింది నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తులను, పుట్టిన తేది,విద్యార్హతలు రుజువు చేసే ధ్రువ పత్రం నకళ్ళను, స్వంత చిరునామాగల పోస్టు కార్డును జత పరచి ప్రిన్సిపాల్, యస్.వి. వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరి, తిరుమల-517 504, చిత్తూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ అను చిరునామాకు 31-05-2015 లోపుగా చేరునట్లు పంపవలెను. సంప్రదాయ పద్ధతిలో శిక్షణ ఇవ్వబడి ఈ కోర్సుల అధ్యయన కాలంలో భోజనం, వసతి మొదలగు సౌకర్యములు ఉచితముగా కల్పించబడుతాయి. ఒక్కొక్క వేద విద్యార్థికి మూడు లక్షల రూపాయలు మరియు ఒక్కొక్క ప్రబంధ/ఆగమ/స్మార్త విద్యార్థికి ఒక లక్ష రూపాయలు చొప్పున బ్యాంకులో డిపాజిట్టు చేసి వారు తమ కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన పిదప పారితోషికముగా వారికోసం వేసిన డిపాజిట్టు మరియు దానికి బ్యాంకునుండి లభించు వడ్డీ రెంటిని కలిపి మొత్తమును విద్యార్థికి చెల్లించబడుతుంది. అభ్యర్థులు స్వంత ఖర్చులతో వ్రాత/మౌఖిక పరీక్షలకు హాజరు కావలెను. సిఫార్సుతో కూడిన దరఖాస్తులు తిరస్కరించబడును. ప్రవేశం విషయంలో యాజమాన్యంవారిదే అంతిమ నిర్ణయము.

| క్ర.సం | విభాగముల వివరములు | కాలపరిమితి | అర్హత |
|---|---|---|---|
| 1. | ఋగ్వేదము - శాకల శాఖ<br>శుక్లయజుర్వేదము - కాణ్వశాఖ<br>కృష్ణయజుర్వేదము - తైత్తిరీయ శాఖ<br>సామవేదము - కౌథుమ శాఖ<br>సామవేదము - జైమినీయ శాఖ | 12సం॥ | 01-07-2003 - 30-06-2005 మధ్య జన్మించి ఉండాలి, 5వ తరగతి విద్యార్హతలు కలిగి ఉండాలి. |
| 2. | కృష్ణయజుర్వేదము - మైత్రాయణీయ శాఖ<br>అథర్వ వేదము - శౌనక శాఖ | 07సం॥ | |
| 3. | దివ్య ప్రబంధము, వైఖానస ఆగమము,<br>పాంచరాత్రాగమము, చాత్తాద శ్రీవైష్ణవాగమము,<br>శైవాగమము, తంత్రసారాగమము,<br>ఋగ్వేద(ఆశ్వలాయన) స్మార్తము,<br>శుక్లయజుర్వేద(పారస్కర) స్మార్తము,<br>కృష్ణయజుర్వేద(ఆపస్తంబ) స్మార్తము,<br>వైఖానస స్మార్తము. | 08సం॥ | 01-07-2001 - 30-6-2003 మధ్య జన్మించి ఉండాలి. 7వతరగతి విద్యార్హతలు కలిగి ఉండాలి. |

**దరఖాస్తు నమూనా**

1.అభ్యర్థి పేరు, 2.పుట్టిన తేది,
3.తండ్రి పేరు, 4.తండ్రి వృత్తి,
5.పూర్తి చిరునామా,
6.సంప్రదాయానుసారము ఉపనయనము జరిగినదా,
7.(వివరములు) (ఎ) కులము, (బి) గోత్రము, (సి) ఋషిప్రవరలు, (డి) సూత్రము,
8.విద్యార్హతలు,
9.చేరదలచిన విభాగము (వివరములతో),
10.సంప్రదాయవిద్యల పూర్వ పరిచయము,
11.కేటాయించిన ఏ ఇతర విభాగములోనైనా చేరుటకు అంగీకరించెదరా
12.అభ్యర్థి సంతకము
13తండ్రి / సంరక్షకుని సంతకము

కార్యనిర్వహణాధికారి
Principal
SV Veda Vijnanapeetham
Dharmagiri, Tirumala


## మే 31వ తేదీన పరిచయ వేదిక

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి న్యూబాలాజీనగర్ కాలనీలో గల కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య భవనములో, కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో, మే 31వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక జరగనుంది. వివరాలకు బి.ఆర్.కె.శివప్రసాద్, అధ్యక్షులు, సెల్:9866552247, సి.వి.రావు, ప్రధాన కార్యదర్శి, సెల్:9989229271 లను సంప్రదించవచ్చు.

**యజ్ఞోపవీతం వివాహబంధం-3**
**విడుదలయ్యింది.**
**500**మంది వధువులు + **300**మంది వరుల జాబిత తెలుగులో అన్ని తెగలవారికి ఉపయోగపడేరీతిలో,చిరునామా,సెల్‌ల తోసహా కలదు.వెల.రూ.200/- పంపిన కొరియర్‌లో పంపగలం.
వివరాలకు: **9966250595**,సంప్రదించండి!

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

మనం మార్పు చెందితే ఈ ప్రపంచం కూడా మార్పు చెందుతుంది. మనం పరిశుద్ధులమైతే ఈ లోకం పరిశుద్ధమౌతుంది.



## బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం - హైదరాబాద్

శ్రీ ఎ. సుదర్శనరావు, బి-17, యఫ్: 2, కేంద్రీయవిహార్, మియాపూర్, హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192, సెల్: 9963203924.



### వధువులు:

**1.**ప్ర.ని., హరితస, మద్దూరి హరిప్రియ, పుతే:23-1-1991, నక్షత్రం: భరణి, ఎత్తు:5.1, రంగు:ఎరుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం:క్రిశంటు, బెంగళూర్, జీతం:నెలకు 25వేలు, **కాంటాక్టు:** తండ్రి యంబి.వి. శ్రీనివాసరావు, బెంగళూరు, సెల్:9866902910, 9866902910.

**2.**ఆ.ని.,పరాశర,వల్లూరి లక్ష్మీభార్గవి, పుతే:16-1-1990, సమయం: ఉదయం 12.48, కాకినాడ, నక్షత్రం:ఉత్తర 2వ పాదం, ఎత్తు: 5.4. విద్య:భి.ఫార్మసి, **కాంటాక్టు:**తండ్రి:రామమోహన్, కాకినాడ, సెల్: 8790 726672, 9063358322.

**3.**ప్ర.శా.ని., కౌశికస, ఉల్లగంటి నాగఐశ్వర్య, పుతే:1-9-1990, సమయం:ఉదయం 3.15, అర్ధంకి, నక్షత్రం:పూర్వాషాఢ 4వ పాదం, ఎత్తు: 5.5, విద్య:బి.టెక్, ఐటి, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్, జీతం:నెలకు 30వేలు, **కావి:**సాఫ్ట్‌వేర్, శాఖ/ఉపశాఖలు, **కాంటాక్టు:**తండ్రి నాగేశ్వరరావు, హైదరాబాద్, సెల్:9966621489, 9010157330.

**4.**వై.వె., భారద్వాజస **(విడో)**, కె.వాణి, పుతే:13-6-1971, సమయం: రాత్రి 12.30, విద్య:బి.ఎ., హానర్స్, ఎకనామిక్స్, నక్షత్రం:శ్రవణం, **కావి:**స్థిమితమైన/ శాఖబేధం లేదు, **కాంటాక్టు:**తండ్రి కరుణాకరం రామ్మూర్తి, పుట్టపర్తి, సెల్:9441578292, 8978198305.

**5.**వై.వె..స్మంగి, భరద్వాజస, తంగెళ్ళ శ్రీవిద్య, పుతే:24-8-1989, నక్షత్రం:రోహిణి 2వ పాదం, విద్య:బి.టెక్, ఇసిఇ, ఎత్తు:5.6, రంగు: ఎరుపు, **కావి:**అదేశాఖ, సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి సూరిబాబు, పెదపల, కరీంనగర్, ఫోన్:08728-228866, సెల్:9704318198.

**6.**స్మార్త, ములికినాడు, హరితస, పి.నాగప్రియాంక, పుతే:12-9-1988, నక్షత్రం:ఉత్తర 3వ పాదం, ఎత్తు:5.5, విద్య:ఎం.టెక్, హైదరాబాద్, ఉద్యోగం, **కాంటాక్టు:**తండ్రి:రామనాధశాస్త్రి, అనంతపురం, సెల్:7032731920.

### వరులు:

**1.**వైదిక, ఆత్రేయ, పత్రిగోపీకృష్ణ, పుతే:15-4-1981, నక్షత్రం:పుబ్బ 1వ పాదం, విద్య:బి.యస్.సి (యం.పి.సి), ఉద్యోగం:పోస్టల్ ఏజంటు, **కావి:**గృహిణి, శాఖబేధం లేదు, **కాంటాక్టు:**తండ్రి:సుధాకరశర్మ, వనపర్తి, సెల్:9059876717.

**2.**ఆ.ని., భారద్వాజస, ఖండవల్లి సందీప్, పుతే:23-5-1986, సమయం:ఉదయం 10.00, నక్షత్రం:విశాఖ 2వ పాదం, ఎత్తు:5.7, కాకినాడ, విద్య:యం.యస్, యు.యస్.ఎ, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:సంవత్సరానికి 36లక్షలు, **కావి:**అదేశాఖ, బి.టెక్ పైన, సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**తండ్రి పార్థసారధి, హైదరాబాద్, ఫోన్:040-24041472, సెల్:9985432106.

**3.**ఆ.ని., కౌడిన్యస, చిల్లర ఫణికుమార్, పుతే:15-2-1979, నక్షత్రం: ఉత్తర 3వ పాదం, ఎత్తు:5.6, విద్య:బి.కాం.,ఎం.బి.ఎ, ఉద్యో తం:>+:dÓj ЋYm¿ìÅ£{ ỳŽJ Ôá:HÎ Å£25yÛT, **కావి:**డిగ్రి/ ఇంటర్, గృహిణి, **కాంటాక్టు:**040-27971207, సెల్:9391 0 86372.

**4.**ఆ.ని., శాంఖ్యాయానస, అడివి పవన్‌కుమార్, తండ్రి: కీ.శే॥శివసుబ్రహ్మణ్యం, పుతే:24-2-1979, సమయం: మధ్యాహ్నం 12.20, బొంబాయి, నక్షత్రం:ఉత్తరాషాఢ 4వపాదం, ఎత్తు:6.2, విద్య:యంసిఎ, ఉద్యోగం:టీమ్ లీడర్, రియిటెక్నాలజీ, జీతం:నెలకు 1 లక్ష హైదరాబాద్, **కావి:**అదేశాఖ, బిటెక్ డిగ్రీ, **కాంటాక్టు:**తల్లి సావిత్రి, హైదరాబాద్, సెల్:8793 546001.

**5.**వై.వె., కౌడిన్యస, శిష్టా శ్రీమన్నారాయణ మూర్తి, పుతే:9-1-1969, నక్షత్రం:ఉత్తరాభాద్ర 4వ పాదం, ఎత్తు:5.6, విద్య: యంఎ, ఎకనామిక్స్, ఉద్యోగం:హైదరాబాద్‌లో క్యాటరింగ్, మంచి ఆదాయం, **కావి:**గృహిణి, **కాంటాక్టు:** సెల్: 991241 6524, 9849920726.

**6.**వై.వె., కౌడిన్యస, వెంకటశేషాచలం, పుతే:15-6-1986, ఎత్తు:5.5, విద్య:ఇంటర్, ఉద్యోగం:పౌరోహిత్యం , సొంత వ్యాపారం, తెనాలి, **కావి:**గృహిణి, **కాంటాక్టు:** సెల్: 991241 6524, 9849920726.

**7.**ఆ.ని, భారద్వాజస, వుండవల్లి నవీన్ కుమార్, తండ్రి శేష ప్రసాద్, పుతే:20-6-1985, సాయంత్రం 9.30, గుంటూర్, ఎత్తు:5.9, నక్షత్రం:పునర్వసు 4వ పాదం. రంగు:ఎరుపు, విద్య: బి.టెక్, మెకానికల్, ఉద్యోగం:విప్రోలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హైదరాబాద్, టీమ్‌లీడర్, జీతం:సంవత్సరానికి 8.5లక్షలు, **కావి:**23 నుండి 27 సంవత్సరాల లోపు ఉండాలి, ఎత్తు 5.3 నుండి 5.6 ఉండాలి, అదేశాఖ, డిగ్రీ నుండి పీజీ, **కాంటాక్టు:** ఉండవల్లి, తాడేపల్లి మండలం, ఫోన్:08645-272312, సెల్:9849364203..

**8.**వై.వె., భారద్వాజస, వద్ది లక్ష్మీనారాయణ, పుతే:9-2-1982, ఎత్తు:5.6, నక్షత్రం:మఖ, విద్య:ఎం.ఎస్.సి, కంప్యూటర్స్, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, టిసియస్, హైదరాబాద్, మంచి అందం, **కావి:**అదేశాఖ, పి.జి నుండి డిగ్రీ, ఎత్తు 5.2 నుండి, **కాంటాక్టు:**ఈ.పద్మ, సెల్:9676401212, 964210 2122, హైదరాబాద్.

**9.**వై.తె., కౌండిన్యస, రాయూరి వెంకటరమణ, పుతే:13-3-1981, మృగశిర 2వ పాదం,సమయం:మధ్యాహ్నం 1.00, హైదరాబాద్, ఎత్తు:5.9, రంగు:చామనఛాయ, విద్య: డిప్లమో,

**మిగతా 37వ పేజీలో . . .**

**సుఖం, దు:ఖమనే కిరీటాన్ని ధరించి మానవుని వద్దకు వస్తుంది. సుఖానికి స్వాగం చెప్పేవాడు దు:ఖనాకి కూడా స్వాగతం చెప్పి తీరవవలసిందే!**

37వ పేజీ తరువాయి . . .

కంప్యూటర్ ఇంజనీరింగ్, ఉద్యోగం:సత్యం అడ్మినిస్ట్రేషన్, వడోదర (బరోడ), **కావి:**తగిన సంబంధం, శాఖలు/ఉపశాఖలు, **కాంటాక్టు:**తండ్రి లక్ష్మీనారాయణ, బరోడ, గుజరాత్, ఫోన్: 0265-2531087, సెల్:09724 023562, 09662 488492.

**10.**ప్ర.శా.ని., కాశ్యపస, ఘట్రాజు శేఖర్, తండ్రి: భాపూజీ, పుతే:3-7-1985, సమయం:ఉదయం 9.00, నక్షత్రం: పూర్వాషాఢ 4వ పాదం, ఎత్తు:5.8, మంచి అందం, విద్య: బి,టెక్, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం:5లక్షలు, మూడు సొంత ఇళ్ళు, **కావి:**శాఖ/ఉపశాఖలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం, ఎత్తు 5.3 నుండి, మంచి అందం, **కాంటాక్టు:**అప్పారు, హైదరాబాద్, సెల్:9989977633.

**11.**ఆ.ని., శౌనకస, తురగా సుధాకర అనంతరామ సుబ్రహ్మణేశ్వరరావు, తండ్రి: నారాయణమూర్తి, పుతే:28-2-1968, నక్షత్రం:శతభిషం, ఎత్తు:5.4, విద్య:బి.ఎ., బిఇడి, ఉద్యోగం:ఎంపి స్కూల్ సెకండరీ గ్రేడ్ టీచర్, నెలకు జీతం 30వేలు, మంచి ఆస్తిపాస్తులు, **కావి:**అదేశాఖ/ఉపశాఖలు, గృహిణి, **కాంటాక్టు:**తండ్రి టి.యల్.నారాయణమూర్తి, దుగ్గిరాల, గుంటూర్ జిల్లా, సెల్:9502889221.

**12.**ప్ర.శా.ని., కౌడిన్యస, తెనాలి కృష్ణ నిశాన్ పుతే:27-8-1986, ఉదయం 6.51, కాకినాడ, నక్షత్రం:కృత్తిక, ఎత్తు:5.10, విద్య:బి.టెక్, సియస్,యఫ్.యం.యస్. ఉద్యోగం:యుయస్.ఎ, లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కావి:శాఖ/ఉపశాఖలు, తగిన సంబంధం, మంచి అందం ఉండాలి, **కాంటాక్టు:**తండ్రి టి.జి.భాస్కర్, యం.ఇ, హైదరాబాద్, ఫోన్:040-27100425, సెల్:9704322252.

## మే 2.3 తేదీలలో హరిద్వార్‌లో ఏ.ఐ.బి.యఫ్ సమావేశం

**విజయవాడ: ఏ.ఐ.బి.యఫ్ కార్యవర్గసమావేశం మేనెల 2వతేదీ మరియు 3వతేదీన ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో ఏ.ఐ.బి.యఫ్ అధ్యక్షులు పండిట్ భన్‌వర్‌లాల్‌శర్మ (రాజస్థాన్ శాసనసభ్యులు) అధ్యతన సమావేశం జరుగగలదని ఏ.ఐ.బి.యఫ్ చీఫ్ అడ్వయిజర్ కోట శంకరశర్మ తెలిపారు.**


**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.**1050/**-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రిక లోను ప్రచురించి,3నెలలు పత్రిక పంపబడును. సెల్:**9966250595**


**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:.......................................................................................

పుట్టిన తేది:........................ నెల:.............................సంవత్సరం:................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:..................................

చదువు:.......................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:............................................................................

..................................................................................................................................

పూర్తి చిరునామా::-.....................................................................................................

..................................................................................................................................

ఫోన్:...........................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:.........................

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# మీ గృహ కార్యక్రమాలలో " యజ్ఞోపవీతం " పత్రికను భాగస్వామ్యం చేయండి !



మీ గృహములో జరిగే కార్యక్రమాల్లో " యజ్ఞోపవీతం " పత్రికను ఉచితముగా మీ ఆత్మీయులకు, బంధు మిత్రులకు అందజేయండి. "యజ్ఞోపవీతం" పత్రిక విడిప్రతి రూ. 15/- కాగా, మీకు ఈ సందర్భంగా అందించే పత్రికలకు కేవలం రూ. 13/- లకే అందజేయబడుతుంది. అయితే కనీసం 20 కాపీలు రూ. 260/- యం.ఓ. లేదా డి.డి.ని పంపాలి. మీకు పంపించే ప్రతి పుస్తకంపై మీ గృహకార్యక్రమం సందర్భం పేర్కొనబడి, మీ పేరుతో మీరు ఉచితంగా అందజేస్తున్నట్లు ప్రింట్ చేసి స్టిక్కరింగ్ చేసి అందంగా వాటిని అతికించి మీకు కొరియర్‌లో అందజేయబడతాయి.

ప్రపంచంలో బహుశా ఏ పత్రికా ఇలాంటి అద్భుత అవకాశం కల్పించలేదని భావిస్తున్నాము. ఈ అద్భుత అవకాశాన్ని మా పాఠకులు వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాము.

గృహప్రవేశం, శ్రీ సత్యనారాయణవ్రతం, నిశ్చితార్థం, వివాహం, శ్రీమంతం, నామకరణం, విదేశాగమనం, నూతన వ్యాపార ప్రారంభం, కొత్తగా ఉద్యోగంలో చేరేవారు, ప్రమోషన్ పొందినవారు, బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇలా శుభ కార్యక్రమాలకు...., హనుమత్ జయంతి, వరలక్ష్మీ వ్రతం, నూతన ఆంగ్ల సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, తొలి ఏకాదశి, శ్రీరామనవమి, గురుపౌర్ణమి, దత్తజయంతి వంటి పండుగల సందర్భంగాను వినియోగించుకోగలరు. అంతేకాదు మీ పుట్టిన రోజు, షష్టిపూర్తి వంటి కార్యక్రమాల్లో "యజ్ఞోపవీతం" ని భాగస్వామ్యం చేసుకోండి. ఇది మన పత్రిక అని గర్వంగా చెప్పుకునేలా అహర్నిశలు కృషి చేస్తున్నాం. మీరంతా సహకారం అందిస్తారు కదూ !


మరింత సమాచారం కొరకు : ఏ సందర్భ, ఎన్ని కాపీలు, ఏ తేదీనాటికి పంపాలో, స్టిక్కరింగ్ చేయాల్సిన మ్యాటర్ మీ సెల్/ఫోన్ నెంబరుతో సహా మాకు తెలపండి. సెల్ : 99662 50595, ఫ్యాక్స్ : 08596-222325 కు తెలుపగలరు.

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన ఊరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Despatch Date : every Month 4th
May 2015 YAGNOPAVEETAM



బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి !




సర్వేజనా సుఖినోభవన్తు !!



# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య

Regd. No. 209/1984

Affiliated to All India Brahmin Federaion, Reg. No. 193/1984



President Pt. BANWARI LAL SHARMA GARU



DR. PRADEEP JEOTHI

Secretary General



KOTA SANKARA SHARMA GARU

Chief Advisor





T.V.K.S. శర్మ



J. శ్రీకాంత్



K. సతీష్ శర్మ



M. శ్రీనివాస రావు



T. నారాయణ శర్మ





Editor : ORUGANTI MALLIK